మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 10.07.2026 | సంపుటి : 01 | సంచిక : 185 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 10.07.2026 | Volume : 01 | Issue : 185 | Pages : 12 | Cost : 2/- |





## 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్
# ఆర్థిక వ్యవస్థ





- దేశ ఆర్థిక వ్యవస్థలో 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు
- తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలింపు
- హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి తప్పించే చర్యలు
- ఇండియాస్ నెక్ట్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,జూలై 09:** 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగు తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. షాబాద్ మండలం సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియాస్ నెక్ట్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే.. స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. ఏటా 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలి. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు. గతంలోనూ రంగారెడ్డి జిల్లా ప్రజల త్యాగాల వల్లే ఓఆర్ఆర్, పరిశ్రమలు వచ్చాయన్నారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందుంటుంది. అయినప్పటికీ హైదరాబాద్‌ను కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది. 1.34 కోట్ల మంది ఓఆర్ఆర్ లోపల నివసిస్తున్నారు. ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలని నిర్ణయించాం. పెరి అర్బన్ రీజియన్‌లో ప్రత్యేక మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లు ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాజకీయంగా ఎన్ని ఆరోపణలు వచ్చినా తమ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని సీఎం అన్నారు. ఎన్నికల సమయంలో మిగతా2లో...

## వ్యవసాయ రంగానికి
# పెద్దపీట

- రెండున్నరేళ్లలోనే 35వేల కోట్లు రైతులకు అందచేత
- బిఆర్ఎస్ పాలనలో క్రాప్ డ్యామేజ్‌కు కెసిఆర్ ఒక్క పైసా ఇవ్వలేదు
- ఖమ్మం పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం,జూలై 09 :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మిగతా2లో...

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలిదశ పనులకు గ్రీన్ సిగ్నల్

### రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు



**హైదరాబాద్,జూలై 09 :** మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలి దశ పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జోన్-1ఏ, జోన్-1బీ ప్రాధాన్య కారిడార్లలో మూసీ అభివృద్ధి పనులు

మిగతా2లో...

## హరీష్ రావుపై కెసిఆర్‌కు
# నమ్మకం లేదు

● అందుకే మంత్రి పదవికి దూరం పెట్టారు ● ఎల్‌నినోపై కార్యాచరణ చేపడతున్నాం ● సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,జూలై 09 :** ఇరిగేషన్‌లో హరీశ్‌రావు నిష్ణాతుడైతే వాళ్ల మామ కేసీఆర్ ఆయనను మంత్రి పదవి నుంచి మొదట్లో ఎందుకు తొలగించారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేకనే మంత్రి పదవి నుంచి తీసేశారని విమర్శించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్‌రావుకి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్

మిగతా2లో...

## బిఆర్ఎస్ ఖాతాలోని 1400 కోట్లు పంచాలి

- అమరులు కుటుంబాలకు పంచి నిజాయితీ చాటాలి
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత డిమాండ్



**భద్రాద్రికొత్తగూడెం,జూలై 09 :** బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ.1,400 కోట్లు అమరుల కుటుంబాలకు పంచాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆ డబ్బు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చింది కాదా?అని ప్రశ్నించారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా మిగతా2లో...

## కాంగ్రెస్ పార్టీ పని ఇక అయిపోయినట్టేనని రేవంత్ రెడ్డి సొంత సర్వేలోనే తేలింది : కేటీఆర్



**హైదరాబాద్,జూలై 09 :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పని ఇక అయిపోయినట్లే అని.. ఇదే అంశం రేవంత్ రెడ్డి చేయించుకున్న సొంత సర్వేలోనూ తేలిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తన పరిపాలనపైన, తన నాయకత్వంపైన, సగం పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఒక విస్తృత సర్వేను చేయించుకున్నారని, అందులోనూ ప్రజా వ్యతిరేకత చాలా స్పష్టంగా వ్యక్తమైందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో జరిగిన ఈ సమావేశానికి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, ఎస్ఐఆర్ కమిటీ నేతలు హాజరయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఎస్ఐఆర్‌పై ప్రజల నుంచి వస్తున్న అభ్యంతరాలు, అలాగే పార్టీ పరంగా చేయాల్సిన సూచనలపై ఈ సందర్భంగా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## స్పీకర్, మండలి ఛైర్మన్‌తో
# సిఎస్ భేటీ



2లో

## బిఆర్ఎస్ రాజ్యసభ నేతగా వద్దిరాజు

### సురేశ్ రెడ్డి పదవీకాలం ముగియడంతో కెసిఆర్ నిర్ణయం



**హైదరాబాద్,జూలై 09:** రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఫ్లోర్ లీడర్‌గా నియమితులయ్యారు. రాజ్యసభ సభ్యుడు గా, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కేఆర్ సురేష్ రెడ్డి పదవీకాలం ముగియడంతో

మిగతా2లో...

## బండి భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్

- దర్యాప్తుకు సహకరించాలని హైకోర్టు ఆదేశం

2లో

ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్‌గా
# కాంగ్రెస్ పంచాయితీ

కొండా వర్సెస్, కడియం అన్నట్లుగా పరిస్థితులు

మంత్రి పనితీరుపై కాంగ్రెస్ నేతలల్లో అసంతృప్తి

2లో

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ




## 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధికి అందరూ సహకరించాలని ప్రతిపక్షాలను కోరారు. అధికారం కోల్పోయిన బాధ ఉన్నా అభివృద్ధిని అడ్డుకోవద్దని, తమ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్న సీఎం.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నామని చెప్పారు. అందుకే ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న సుమారు 2,100 చ.కి.మీ. ప్రాంతాన్ని ఏరియాగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు. అలాగే రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్ ప్రాంతాలుగా విభజించి సమతుల అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో 2034 నాటికి రాష్ట్రాన్ని1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించాలంటే మెరుగైన మౌలిక సదుపాయాలు అవసరమని సీఎం అభిప్రాయ పడ్డారు. యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీతారాంపూర్‌లో సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్న సీఎం.. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు ఉపాధి కోసం వ్యాపార సముదాయాలు నిర్మించి అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా రైతులు చేసిన త్యాగాల వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని సీఎం కొనియాడారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు 100 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సీతారాంపూర్‌లో నిర్మిస్తున్న ఆలయ ప్రారంభోత్సవానికి త్వరలో మరోసారి వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో తెలంగాణను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## వ్యవసాయ రంగానికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజీకి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమిది ఎకరాల చొప్పున పూర్తిస్థాయిలో అందరికీ రూ.8759 కోట్లు ఇచ్చామని వెల్లడించారు. రైతు ఆశీర్వాద సభలో మరో రూ.1900 కోట్లు రైతు భరోసాకు తొమ్మిది ఎకరాల నుంచి యాభై ఎకరాల వరకు విడుదల చేయనున్నామని తెలిపారు. అన్నదాతలు రైతు ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మెగా రైతు మేళాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకరతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించడమే ఈ మెగా రైతు మేళా ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. మెగా రైతు మేళా ప్రాంగణంలోనే శుక్రవారం మధ్యాహ్నం రైతు ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ అభివృద్ధి చర్యలపై సీఎం రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ, కడెం వంటి ప్రాజెక్టుల ఇప్పటికీ బలంగా ఉన్నాయని, బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టుల పరిస్థితి రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాకు గత ప్రభుత్వాలు తగిన నీటి వనరులు అందించలేదని, ఆ విషయాన్ని చరిత్రలో సహా నిరూపిస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రజలను మాటలతో మోసం చేసే పార్టీ అని, 2023 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పార్టీ నేతలు జిల్లాల పర్యటనలు చేస్తూ విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతోందని, రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ కాలంలో దిగుబడి వచ్చే పంటలు, ఆరుతడి పంటలు, పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు, రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఆ నీరు ఇవాళ లేదా రేపటిలోగా వైరా రిజర్వాయర్‌కు చేరుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలోని మొక్కజొన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరడంతో రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. ప్రకృతి, కేంద్ర ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో లేకపోయినా రైతుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కేంద్రం నుంచి అవసరమైన ఎరువులు సాధించామని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు టెక్నాలజీ వినియోగిస్తూ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అలాగే వర్షాల సమాచారాన్ని కూడా సాంకేతికత ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని వెల్లడించారు.

## హరీష్ రావుపై కెసిఆర్‌కు నమ్మకం లేదు

(మొదటి పేజీ తరువాయి)

చిట్‌చాట్ చేశారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో వచ్చే వేసవి వరకు రిపేర్లు పూర్తి అవుతాయని తెలిపారు. బ్యారేజీల మరమ్మతులు చేయడానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తనకు మంత్రి పదవి ఇవ్వాలని అంటున్నారని.. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చెప్పినట్లుగా హరీశ్‌రావు తమ పార్టీలో చేరుతారా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై సరైన సమయంలో సవివరంగా తాము సమాధానం చెబుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లాల వారీగా కార్యాచరణకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రతి పరిస్థితినీ ప్రభుత్వం పర్యవేక్షిస్తోందన్నారు. గ్రామసభల ద్వారా ఎల్‌నినోపై చైతన్యం కల్పిస్తామన్నారు. శాస్త్రవేత్తల సూచనలతో పంటల ఎంపిక చేసుకోవాలని, ప్రతి రైతుకు సాంకేతిక సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రిజర్వాయర్ల నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి తెలిపారు. సాగునీటి వినియోగం శాస్త్రీయంగా నిర్వహిస్తామన్నారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో నిరంతరం సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వదంతులను నమ్మొద్దని.. అధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వర్చువల్‌గా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.

## ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్‌గా
# కాంగ్రెస్ పంచాయితీ

**కొండా వర్సెస్, కడియం అన్నట్లుగా పరిస్థితులు**

**మంత్రి పనితీరుపై కాంగ్రెస్ నేతలల్లో అసంతృప్తి**



**వరంగల్,జూలై 09 :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య కొనసాగుతున్న విభేదాలు జిల్లాలో అలజడి సృష్టిస్తున్నాయి. ఇప్పుడు కొండా వర్సెస్ కడియం లాగా పరిస్థితి మారింది. కొండా తీరుపైనా స్థానికంగా వ్యతిరేకత వస్తోంది. దేవాలయాలను గాలికి వదిలేశారని, అన్యాక్రాంత భూములపై చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్‌లోనే విమర్శలు ఉన్నాయి. ఇకపోతే తాజా వివాదంటీపీసీసీ దృష్టికి చేరాయి. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను బుధవారం కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖకు సంబంధించిన అంశాలపై తనకు సమాచారం ఇవ్వకుండా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏకపక్షంగా సమీక్షా సమావేశం నిర్వహించారని, ఇది ప్రభుత్వ ప్రోటోకాల్‌కు విరుద్ధమని కొండా సురేఖ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె టీపీసీసీ అధ్యక్షుడిని కోరారు. ఇదే విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆమె వివరించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా స్పందించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిణామాలు, గ్రూపు రాజకీయాలపై పార్టీ ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటోందని చెప్పారు. కొండా సురేఖ, కడియం శ్రీహరి ఇద్దరితో త్వరలోనే మాట్లాడి వివాదాన్ని సామరస్యంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదని, అలాంటి చర్యలను పార్టీ ఏమాత్రం సహించబోదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని ఆయన తెలిపారు.

## బిఆర్ఎస్ రాజ్యసభ నేతగా వద్దిరాజు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్రను ఫ్లోర్ లీడర్‌గా నియామకం పట్ల తెలంగాణ మున్నూరు కాపు సంఘం నాయకులు పార్టీ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వద్దిరాజు నియామకం బీసీల, తెలంగాణ హక్కుల సాధనలో కీలకంగా మారుతారని సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ అన్నారు. వద్దిరాజు రవిచంద్ర సేవలను గుర్తించి కీలకమైన బాధ్యలు అప్పగించిన కేసీఆర్‌కు మున్నూరు కాపు సమాజం కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన రాజ్యాంగపరమైన హక్కుల సాధనలో వద్దిరాజు కృషి మరింత పెరగడానికి అవకాశం దక్కిందని పేర్కొన్నారు.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలిదశ పనులకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.20 కి.మీ., ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11.80 కి.మీ. మేర అభివృద్ధి పనులు కొనసాగనున్నాయి. మొత్తం 21 కి.మీ. ప్రాధాన్య స్ట్రెచ్‌లో రివర్‌ఫ్రంట్ పనులు జరుగనున్నాయి. భూసేకరణ వ్యయం మినహా రూ.7,345.12 కోట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

ఇందులో ఏడీబీ నుంచి రూ.4,500 కోట్ల రుణాన్ని తీసుకోనుండగా..మిగతా .2,845.12 కోట్లు ఊఓఆం లేదా ÷ఉఎఎఅ నుంచి రుణం తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ పనులను ఈపీసీ విధానంలో నిర్వహించనున్నారు. ప్రాజెక్టు పర్యవేక్షణకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్‌స్టలెన్సీ నియామకానికి సర్కార్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని ఎమ్ఆర్‌డీసీఎల్(ఓఖీఆఅఒ)కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## కాంగ్రెస్ పార్టీ పని ఇక అయిపోయినట్టేనని రేవంత్ రెడ్డి సొంత సర్వేలోనే తేలింది : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ మాట్లాడుతూ.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే భారత రాష్ట్ర సమితి సుమారు 78 సీట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆ సర్వేలో తేలిందన్నారు. దీంతో పాటు రెండు మీడియా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఇంటెలిజెన్స్ విభాగాలు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలోనూ ఇదే అంశం వ్యక్తమైందన్నారు. మరోసారి ప్రజలు కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నామని స్పష్టంగా తమ అభిప్రాయం చెప్పిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. అయితే తన సొంత సర్వేతో పాటు పలు సర్వేల్లో వ్యక్తమైన ప్రజా వ్యతిరేకతను చూసి తట్టుకోలేకనే ముఖ్యమంత్రి గత వారం రోజులుగా అడ్డగోలుగా మాట్లాడుతున్నా రన్నారు. దీంతోపాటు తన పరిపాలన వైఫల్యాలను ముఖ్యంగా కప్పిపుచ్చుకునేందుకు అనేక అటెన్షన్ డైవర్షన్ పనులు చేస్తున్నారని, అందులో భాగంగానే కాళేశ్వరం నుంచి మొదలుకొని రైతుబంధు వరకు అన్నింటిపైన అడ్డగోలుగా అబద్ధాల ప్రచారం చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ పుంజుకునే అవకాశమే లేదు..

కాంగ్రెస్ పార్టీ పతనం దాదాపు ఖాయమైపోయిందని, సగం పరిపాలనా కాలం ముగిసిన తర్వాత ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఇచ్చిన గ్యారంటీల అమలు, గ్యారంటీలు, డిక్లరేషన్లు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైనందు వల్లనే తెలంగాణలోని సబ్బండ వర్గాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై నమ్మకం కోల్పోయారన్నారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా స్పష్టంగా ప్రజలు బీఆర్ఎస్ కావాలని కోరుకుంటున్నారని, బీజేపీ లాంటి ఇతర పార్టీలకు ఏమాత్రం అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా లేరన్నారు.కాంగ్రెస్ పార్టీ జారుడు బండపైన నిలబడిందని, ఇక పుంజుకునే అవకాశమే లేదన్నారు. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా, ఎన్ని రకాల అబద్ధాలు చెప్పినా, ప్రజలను మోసం చేయాలని చూసినా కాంగ్రెస్ పార్టీ మళ్లీ ముందు ప్రజామోదం పొందడం అత్యంత కష్టమన్నారు.

## స్పీకర్, మండలి చైర్మన్‌తో సిఎస్ భేటీ

**హైదరాబాద్,జూలై 09 :** తెలంగాణ నూతన సీఎస్ సంజయ్ జాజు గురువారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను వారివారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మండలి చైర్మన్‌కు, అసెంబ్లీ స్పీకర్‌కు సీఎస్ పుష్పగుచ్ఛం అందజేసి ,శాలువాతో సత్కరించారు. అనంతరం వారు సీఎస్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సెక్రెటరీ డాక్టర్ నరసింహా చార్యులు , వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఖాతాలోని 1400 కోట్లు పంచాలి

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగూడెంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మా పార్టీతో భయం లేదంటూనే ఈసీకి వెయ్యికి పైగా ఫిర్యాదులు ఇచ్చారు. బీఆర్ఎస్ పేరు నాకు రాకుండా కుట్రలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి నీతినియమాలు అంటూ ఏమీ లేవా? తల్లి, చెల్లి అనే సభ్యత మరిచి పార్టీ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. నా కంఠంలో ప్రాణముండగా మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లను. నా పోరాటాలు ప్రజల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్, భాజపా చేతులు కలిపాయని ఆరోపించారు. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు క్విడ్ ప్రోకో కింద కేటీఆర్ అక్రమ పర్మిషన్లు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో హరీశ్‌రావు అనకొండ. బీఆర్ఎస్ పార్టీ ఇంకా ఆయన్నే ముందు పెడుతోంది. ఆ పార్టీ ఈ జన్మలో బాగుపడదు.. అధికారంలోకి రాదు. పెద్దాయనకు మరకలు అంటించిన ఆయనకు 3 నెలలు మంత్రి పదవి కావాలంట. కేటీఆర్ ఐటీశాఖ రూ.188 కోట్లతో ఓ ఇంగ్లిష్ పత్రిక కొన్నారు. ఫీనిక్స్ సంస్థకు రూ.80వేల కోట్ల విలువైన భూములు కట్టబెట్టారు. ఆ సంస్థ రూ.33 లక్షల టన్నుల కలప కొట్టేస్తోందని కవిత ఆరోపించారు.

## బండి భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్

**- దర్యాప్తుకు సహకరించాలని హైకోర్టు ఆదేశం**



**హైదరాబాద్, జూలై 09 :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కు ఊరట లభించింది. పోక్సో కేసులో అతడికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. దర్యాప్తునకు సహకరించాలని బండి భగీరథ్‌ను ఆదేశించింది. హైదరాబాద్‌లోని పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో అతడిపై పోక్సో కేసు నమోదైంది. మే 16న పోలీసులు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు వాయిదా వేసింది. పిటిషనర్ తరపు న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ భగీరథ్ విద్యార్థి అని, 45 రోజులకుపైగా జైలులో ఉండటంతో జీవితంలో చాలా కోల్పోయాడన్నారు. పరస్పర అంగీకారంతో జరిగిన దానిపై కేసులు నమోదు చేయడం చెల్లదని.. ఇదే విషయాన్ని హైకోర్టు, సుప్రీంకోర్టులు పలు తీర్పుల్లో వెల్లడించాయన్నారు. బెయిల్ మంజూరు చేస్తే కోర్టు విధించిన షరతులకు కట్టుబడి ఉంటారని పేర్కొన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే వాంగ్మూలాల సేకరణ మొదలైందన్నారు. దర్యాప్తు దాదాపు పూర్తికావచ్చిందని, గడువులోగా అభియోగ పత్రాన్ని దాఖలు చేస్తామన్నారు. ఈ దశలో బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేస్తారన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి జస్టిస్ కె.సుజన భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# పెనుమూరులో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి: ఢిల్లీబాబు



**గంగాదర నెల్లూరు నియోజక ప్రతినిధి జూలై 9 ( మన ప్రజావాణి)** పెనుమూరు మండలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో ఢిల్లీ బాబు తెలిపారు. మండలంలోని బహిరంగ ప్రాంతాల్లో, ప్రభుత్వ కార్యా లయాల వద్ద చెత్తను పడవేయడం, ప్రయాణికులు, స్థానికులకు ఇబ్బంది కలిగేలా పడవేయకుండా గ్రీన్ అంబాసిడర్లకు ప్రజలు సహకరించాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లు కూడా సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేస్తే సహించబోమన్నారు

## చేగుంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డిని పరామర్శించిన కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి సతీమణి కోమండ్ల మంజుల ఇటీవల మృతి చెందగా, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠ రెడ్డి. తిరుపతిరెడ్డి ఇబ్రహీంపూర్‌లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంజుల గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నారాయణరెడ్డిని కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ మనోధైర్యాన్ని అందించారు. మంజుల మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ,ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. వీరి వెంట కల్వకుంట సర్పంచ్ అందె. కొండల్ రెడ్డి,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్,బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మోతే గ్రామ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ.బక్కి వెంకటయ్య



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం.** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య గారు మోతే గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని చైర్మన్ వెంకటయ్య గారిని ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని ప్రైమరీ స్కూలును సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన విద్య మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా లేదా అని ప్రత్యక్షంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య గారితో పాటు అక్బరు పేట-భూంపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మండల కుమార్,భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి,మోతే మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్,రాచమల్లు రమేష్,బాలు,ఇతరులు పాల్గొన్నారు.

# డా ఏ ఎస్ రావు నగర్ లో కృష్ణ డైరీ పార్లర్ ప్రారంభం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 9 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డలో నూతనంగా ఏర్పాటు చేసిన కృష్ణ డైరీ పార్లర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లర్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, వ్యాపార రంగంలో అడుగుపెడుతున్న యువతకు ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. అత్యున్నత నాణ్యతతో ప్రజలకు పాలు, పాల ఉత్పత్తులను అందిస్తూ వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. స్థానికంగా కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం వల్ల ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ పటేల్, కృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అభినందనలు.





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక చేనేత సహకార సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అంకం మధు గారు మరియు సంఘ సభ్యులను దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు, బక్కి వెంకటయ్య గారితో కలిసి తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం, సంఘ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. చేనేత రంగానికి దుబ్బాక నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు ఉందని, కార్మికుల సమస్యల పరిష్కారానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. 13 సంవత్సరాల తర్వాత జరిగిన చేనేత సహకార సంఘం ఎన్నికల్లో సభ్యులందరూ పరస్పర అవగాహనతో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అంకం మధు గారు, సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘ అభివృద్ధి మరియు చేనేత కార్మికుల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలతో డిప్యూటీ ఈవో బాధ్యతల స్వీకారం...!

- ఆలయ ఉద్యోగుల సంఘం ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు.
- దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులతో తిరిగి వేములవాడకు బదిలీ.





**సిరిసిల్ల జిల్లా //వేములవాడ// జులై - 9 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో గతంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఏఈఓ)గా విధులు నిర్వహించిన ప్రతాప్ నవీన్, అనంతరం బదిలీపై శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, యాదగిరిగుట్టకు వెళ్లి అక్కడ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డీఈఓ)గా పదోన్నతి పొంది కొంతకాలం సేవలందించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు తిరిగి తమ మాతృ సంస్థ అయిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి బదిలీ కాగా,ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు గురువారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టే ముందు ప్రతాప్ నవీన్ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకు లు,వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదం, స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. అనంతరం డిప్యూటీ ఈవో కార్యాలయ చాంబర్‌లో ఆలయ ఉద్యోగుల సంఘం తరఫున ప్రతాప్ నవీన్ కి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘ నాయకులు, ఆలయ అధికారులు, ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి:

- మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 9:** వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గురువారం 16, 17వ వార్డులను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్లు ఆయనకు శాలువాతో సన్మానం చేశారు. అనంతరం వార్డుల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో పెద్దపల్లి పట్టణంలోని 36 వార్డులకు చెందిన 440 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. 16, 17వ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకోవడం సంతోషకరమని పేర్కొంటూ, మిగిలిన లబ్ధిదారులు కూడా నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
అదేవిధంగా 16, 17వ వార్డుల్లో సీసీ రోడ్లు, మురుగుకాలువల నిర్మాణ పనులు అధిక భాగం పూర్తయ్యాయని, ఇంకా మిగిలిన అభివృద్ధి పనుల కోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా రూ. 1.85 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించామని తెలిపారు. త్వరలోనే ఆయా పనులు ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నాంసాని శ్రీనివాస్, తోట ఫణీందర్ భూపతి, మాజీ కౌన్సిలర్ రాజాం మహంత్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, వార్డు అధికారులు సురేష్, సాయిచరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, జవాన్ అనిల్, ఎలక్ట్రికల్ ఇన్‌చార్జి గోడిశాల శ్రీనివాస్, ఎలక్ట్రిషియన్ శ్రీకాంత్, వాటర్ సప్లై సిబ్బంది రాజు, మేప్మా ఆర్‌పీలు రమ, మహేశ్వరి, శ్రీలత, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అవసరాలకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి:

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 09** ఇందిరమ్మ గృహాల అర్హుల జాబితాను గెజిటెడ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి ఎంపీడీవోల సమన్వయంతో పారదర్శకంగా గృహాల ధృవీకరణ పూర్తి చేయాలి గ్రామాల సమగ్రాభివృద్ధికి గ్రామాల అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి, చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మంజూరైన నిధులతో పూర్తయిన పనులను ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ తమ పరిధిలోని సహజ వనరులు, స్థానిక ఆదాయ వనరులను గుర్తించి ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీలు ఆర్థికంగా బలోపేతమైతేనే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన నిర్వహించాలని, ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలని తెలిపారు. తడి, పొడి, ప్లాస్టిక్ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీఓ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల కాలానికి ప్రతి గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని, అది కేవలం పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఇందిరమ్మ కమిటీ ప్రతిపాదించిన గృహాల అర్హుల జాబితాను గెజిటెడ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు) ఈ ప్రక్రియను సమన్వయం చేస్తూ తమ పరిధిలోని గెజిటెడ్ అధికారులకు ధృవీకరణ బాధ్యతలు కేటాయించాలని సూచించారు. గృహాల అర్హత నిర్ధారణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 50శాతం ఫిట్మెంట్‌తో వెంటనే పీఆర్సీ ప్రకటించాలి

- ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్
- జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్




**బెజ్జంకి, జూలై 9(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల శాఖ అధ్యక్షుడు ఎడబోయిన మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రేకులపల్లి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఆర్టియూ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల ముందు ఆరు నెలల్లోపే పీఆర్సీ ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ రెండున్నర సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని ఆయన విమర్శించారు. వెంటనే 50 శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ ప్రకటించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని,ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులన్నింటినీ నెలరోజుల్లో క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల జెడ్పీ జీపీఎఫ్, సరెండర్ లీవ్ బిల్లులు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, 30 ఏళ్లకు పైగా సేవలందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన రిటైర్మెంట్ ప్రయోజనాలు కూడా సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ రద్దు చేసి 2003 తర్వాత నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, హెల్త్ కార్డులు సహా ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. లేకపోతే పీఆర్టి యూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎడబోయిన మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రేకులపల్లి నర్సింహారెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్‌రావు, శ్రీమతి మాలతి, జిల్లా కార్యదర్శి శ్రీమతి కవిత, సీనియర్ నాయకులు రంజాన్ అలీ, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలి

- ఇంటర్ జిల్లా విద్యాధికారిణి కల్పన





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 9, ప్రజావాణి:** మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారిణి కల్పన అన్నారు. గురువారం మంథనిలోని బాలికల, బాలుర కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో కళాశాలలో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పనులను చేపడుతున్నామన్నారు. గత సంవత్సరంలో చేపట్టిన అడ్మిషన్ల కన్నా ఎక్కువగా అడ్మిషన్లు అయ్యేలా చూడాలన్నారు. అధ్యాపకులు విద్యార్థుల సంఖ్యను పెంచేలా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ఉంటేనే కళాశాలలు నిలబడతాయని, విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల నోట్ బుక్కను తనిఖీ చేశారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు బాలోజీ, ఉషా అధ్యాపకులు ఉన్నారు.

# ఎంఎస్ అగర్వాల్ ఫౌండరీస్ కంపెనీ మాకొద్దు... మా ప్రాణాలే మాకు ముద్దు

- ఆదివారం రోజున ఎంఎస్ అగర్వాల్ కంపెనీ ఎత్తివేయాలని ప్రజల పక్షాన నిరాహార దీక్ష కార్యక్రమం చేపడుతాం
- రంగయ్య పల్లి చెట్ల గౌరారం గ్రామాల ప్రజలకు శాపంగా మారిన ఎంఎస్ అగర్వాల్ కంపెనీ
- ఎంఎస్ అగర్వాల్ కంపెనీని వెంటనే తొలగించాలి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రంగయ్య పల్లి గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్నప్పుడు ప్రజలందరూ ముక్తకంఠంతో ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ మాకు వద్దు మా పిల్లల మరియు మా ప్రాణాలే మాకు ముద్దు అని నినాదించారు.ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ నుండి వెలువడే కాలుష్యంతో తమ ప్రాణాలకు జరిగే నష్టాన్ని మరియు తమ ఆరోగ్యాలు క్షమిస్తున్నాయని వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు.దాదాపు 20 సంవత్సరాల నుండి ఎంఎస్ అగర్వాల్ కంపెనీ నుండి వెలువడే కాలుష్యం ద్వారా, బూడిద ద్వారా వందలాది మంది చనిపోయారని,వేలాదిమంది అనారోగ్యం పాలయ్యారని, ప్రజల ఆరోగ్యాలకు క్షీణిస్తున్నాయని చర్మవ్యాధులు ఊపిరితిత్తులు కిడ్నీలు గుండె జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు.కలుషితమైన భూగర్భ జలాల ద్వారా బోర్ల నీళ్లు తాగే పరిస్థితి లేకుండా పోయిందని పంటలు పండించుకునే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు.ఎంఎస్ అగర్వాల్ కంపెనీ ప్రజలకు శాపంగా మారిందని ప్రజల ప్రాణాలతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు, రాత్రింబవళు కంపెనీ నడపడం వలన పెద్ద పెద్ద శబ్దాలతో విద్యార్థులు చదువుకోలేని పరిస్థితి నిద్ర పోలేని పరిస్థితి కలుషితమైన ఆహారం తిని రోగాల బారిన పడిన దుస్థితి ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ తెచ్చి పెట్టిందన్నారు. కంపెనీలో ప్రతినెల ఇద్దరి నుండి ముగ్గురు వరకు చనిపోతా ఉన్నా గుట్టుచప్పుడు కాకుండా కంపెనీ యాజమాన్యం వివిధ డిపార్ట్మెంట్ వారితో కుమ్మక్కై ప్రజల జీవితాలతో చెలగావట మాడుతుందని మండిపడ్డారు. కంపెనీలో బీహార్ యూపీ కి చెందినవారు పనిచేస్తున్నారని స్థానికంగా ఉన్న ప్రజలను రోగాల పాలు చేస్తున్నారని అన్నారు.పోలీస్ డిపార్ట్మెంట్ వారు కంపెనీ యాజమాన్యం ఒక్కటై కంపెనీ నెత్తివేయాలని ప్రశ్నించిన రెండు గ్రామాల ప్రజలపై అక్రమంగా కేసులు పెట్టి భయానకమైన వాతావరణాన్ని ఈ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సృష్టించిందని మండిపడ్డారు.పోలీసుల అండతో కంపెనీ యాజమాన్యం రెచ్చిపోయి మితిమీరి ప్రజల జీవితాలతో, రోగాల బారిన పడి ప్రజలు చనిపోయిన మానవత్వం లేకుండా వ్యవహరిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు, మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ గారి ముందు ప్రైవేటు వ్యక్తులచే దొంగ ఎన్జీవో కార్డులను సృష్టించి తప్పుడు ప్రజా అభిప్రాయ సేకరణ చేయించడం జరిగిందని దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ గారు విచారణ జరిపించి ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీని రద్దుచేసి కంపెనీ యాజమాన్యంపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.అక్రమ కేసులతో అక్రమ అరెస్టులతో పోలీసు వారి అండదండలతో కంపెనీ యాజమాన్యం హద్దులు దాటి మితిమీరి పోతున్నారని అన్నారు.ఇకపై ఎవరికి భయపడే ప్రసక్తి లేదని చెట్ల గౌరారం రంగయ్య పల్లి గ్రామాల ప్రజల తరఫున ప్రజా పోరాటం చేస్తామని ఎంఎస్ అగర్వాల్ కంపెనీని తీసివేసే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ప్రజల క్షేమం ప్రజల ఆరోగ్యం పిల్లల భవిష్యత్తును కోరుకుంటుందని అన్నారు.ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ నడిస్తే అగర్వాల్ కుటుంబమే బ్రతుకుతుందని, అగర్వాల్ కుటుంబం సంతోషంగా ఉంది కానీ రెండు గ్రామాల ప్రజల కుటుంబాలు ఆగమైపోతున్నాయని, ప్రజల ఆరోగ్యానికి క్షీణిస్తూ మృత్యువాత పడుతున్నారని కుటుంబాలు రోడ్ల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ వెంటనే ఎత్తివేయాలని అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని కలెక్టర్ గారు కూడా సానుకూలంగా స్పందించారని రెండు గ్రామాల నడిబొడ్డున ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.కంపెనీ వెంటనే ఎత్తివేయాలని ఆదివారం రోజున ప్రజల పక్షాన నిరాహార దీక్ష చేస్తామని వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# నేడు విద్యాసంస్థల బంద్

- వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 9, ప్రజావాణి:** రాష్ట్రంలో కేజీ నుంచి పీజీ వరకు విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు SFI, AISF, PDSU, DSO ఆధ్వర్యంలో అన్ని విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి.

విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాల కల్పన, అధ్యాపకుల ఖాళీల భర్తీ, విద్యార్థుల సమస్యల పరిష్కారం తదితర డిమాండ్లతో ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. విద్యార్థులు, విద్యాసంస్థలు బంద్‌కు సహకరించాలని వారు కోరారు.

# ఆలయంపై బురదజల్లొద్దు.. రాజకీయాలకు కాళేశ్వరాన్ని వాడొద్దు

- ఆలయ చైర్మన్ మోహన్ శర్మ





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 9, ప్రజావాణి:** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మోహన్ శర్మ, ధర్మకర్తల మండలి ఖండించింది. సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా దేవస్థానం తరఫున ఎలాంటి చీరల కిట్లు లేదా కవర్లు పంపిణీ చేయలేదని స్పష్టం చేసింది. ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన కవర్లను ఆలయానికి ముడిపెట్టడం దురుద్దేశపూర్వక చర్య అని పేర్కొంది.కాళేశ్వరం ఆలయం రాజకీయాలకు అతీతంగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్యక్షేత్రమని, నిరాధార ఆరోపణలతో ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీయొద్దని విజ్ఞప్తి చేసింది. కాశీ నుంచి వేదపండితులను ఆహ్వానించడం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కల్పించేందుకేనని, స్థానిక పండితులను ఎక్కడా అవమానించలేదని స్పష్టం చేసింది. ప్రభుత్వ కార్యక్రమాలపై సందేహాలు ఉంటే ప్రభుత్వాన్నే ప్రశ్నించాలని, ఆలయాన్ని రాజకీయాల్లోకి లాగడం మానుకోవాలని ఆలయ చైర్మన్ మోహన్ శర్మ, ధర్మకర్తల మండలి సూచించింది.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...!

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో గురువారం నిర్వహించిన మెగా రైతు మేళాకు రైతులు విశేషంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మంత్రివర్గం రైతుల అవసరాలు, వ్యవసాయ రంగ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు.విత్తనం వేసినప్పటి నుంచి పంట కొనుగోలు వరకు ప్రతి దశలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంపై ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని, తమ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా చేతల్లో చూపించే ప్రభుత్వమని అన్నారు.దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన నాగార్జున సాగర్, శ్రీరాం సాగర్, కడెం వంటి సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయని, గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగిపోవడం ఆ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి కుటుంబానికి వ్యవసాయంతో అనుబంధం ఉందని, అందుకే ఇక్కడ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు.ప్రభుత్వానికి అనేక సమస్యలు ఉన్నప్పటికీ ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేశామని తెలిపారు. వ్యవసాయ ఆధునికీకరణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, ఖమ్మం నుంచి ఆదిలాబాద్ వరకు ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును విస్తరిస్తున్నామని తెలిపారు.రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి సహా తెలంగాణ మంత్రివర్గం మొత్తం హాజరవుతుందని అన్నారు.ప్రస్తుతం రైతులకు అందుతున్న ప్రతి నీటి చుక్క కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే వస్తోందని తెలిపారు. రైతులను మాయమాటలతో మోసం చేసే పార్టీలకు ప్రజలు అవకాశం ఇవ్వబోరని అన్నారు.రైతు సంక్షేమానికి పునాదులు వేసిన ప్రభుత్వాలను రైతులే కాపాడుకుంటారని, ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న అబద్ధాలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. చింతకాని మండలంలో మూడు లక్షల మంది రైతులతో భారీ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను రైతులకు అందించాలనే లక్ష్యంతో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. రైతుల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని, శాస్త్రవేత్తలు చెప్పే అంశాలను రైతులు శ్రద్ధగా విని గ్రామాలకు తీసుకెళ్లాలని కోరారు.ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంతో పాటు ఫిషరీస్, హార్టికల్చర్ తదితర అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జూన్ 30న నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభ వర్షాల కారణంగా జూలై 10వ తేదీకి వాయిదా పడిందన్నారు. తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు సభను చింతకాని మండలంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవడం లేదని, ఈ ఏడాది నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఎలా వ్యవసాయం చేయాలనే అంశాలపై వ్యవసాయ శాఖ శాస్త్రీయ సూచనలు అందిస్తోందన్నారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వైరా ప్రాజెక్టుకు గోదావరి జలాలు అందించాలని చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని వినియోగించుకుంటూ రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకు తరలిస్తున్నామని, దీంతో వర్షాలతో సంబంధం లేకుండా దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు.తక్కువ కాలంలో, తక్కువ నీటితో పండే పంటలను రైతులు సాగు చేయాలని సూచించారు.దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్నను కొనుగోలు చేయలేదని, రైతులు నష్టపోకుండా ఉండేందుకు డిప్యూటీ సీఎం రూ.5 వేల కోట్లు కేటాయించి మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేశారని తెలిపారు. మొక్కజొన్నతో పాటు జొన్న, సోయా తదితర పంటలను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. మొక్కజొన్న విక్రయించిన రైతుల ఖాతాల్లో మద్దతు ధర చెల్లింపులు రేపటిలోగా జమ చేస్తామని స్పష్టం చేశారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభ చారిత్రక ఘట్టమని, రైతులకు అవసరమైన ప్రతి సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు లక్షలాది మంది రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఉద్యమాలు, పోరాటాలు, వ్యవసాయ రంగంలో ఖమ్మం జిల్లాకు ఘన చరిత్ర ఉందని, జిల్లాలో అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందన్నారు. సంప్రదాయ పంటలతోపాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు.సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల ద్వారా వచ్చే వేతనం కంటే ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం, ప్రకృతి సహకరించక పోయినా రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు అవసరమైన యూరియాను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమకూరుస్తున్నామని, యూరియా యాప్ ద్వారా అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. యూరియా యాప్ వల్ల దుర్వినియోగానికి అవకాశం లేకుండా పోయిందన్నారు.రైతులకు వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి విత్తనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రపంచంలో ఉన్న అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మెగా రైతు మేళా, రైతు ఆశీర్వాద సభ నిర్వహణకు అద్భుతమైన ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం, అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు. వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను రైతులకు వివరించేందుకు ఈ మెగా రైతు మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదర్శ రైతులు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలను ఇతర రైతులకు పరిచయం చేయడం కూడా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.పంట మార్పిడి విధానం అమలు చేయడం, ఎరువుల వినియోగాన్ని తగ్గించడం, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మెగా రైతు మేళా కోసం మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు హార్టికల్చర్, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మెగా రైతు మేళాకు 5 వేల మంది రైతులు వస్తారని అంచనా వేయగా దాదాపు 11 వేల మంది రైతులు హాజరయ్యారని తెలిపారు. రైతుల కోసం ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సాంకేతిక పరికరాలను ప్రదర్శనకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాతా--శిశు ఆసుపత్రి ఫార్మసీలో నిర్లక్ష్యం

- ఫార్మసిస్టుకు మెమో




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జులై 9, ప్రజావాణి:** మంథని మాతా--శిశు ఆసుపత్రి ఫార్మసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ఫార్మసీలో గడువు ముగిసిన లేదా నాణ్యత లేని మందుల పంపిణీ, అర్హతలేని వ్యక్తులతో నిర్వహణ, విధి నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులపై ఆసుపత్రి యంత్రాంగం దృష్టి సారించినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో సంబంధిత ఫార్మసిస్టును సూపరింటెండెంట్ కార్యాలయానికి పిలిపించి మెమో జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మెమోకు సంబంధించి వివరణ సమర్పించాలని ఆదేశించినట్లు తెలిసింది.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావు ఉండకూడదని, ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. కాగా, మెమో జారీ విషయంపై ఆసుపత్రి అధికారుల నుంచి అధికారిక ధృవీకరణ రావాల్సి ఉంది.

# తాడిచర్ల కోల్ బ్లాక్-2 కేటాయింపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జులై, 9 ప్రజావాణి:** ఇటీవల తాడిచర్ల కోల్ బ్లాక్–2ను సింగరేణి కాలరీస్ కంపెనీకి కేటాయించిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఈరోజు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం సింగరేణి సంస్థ బలోపేతానికి, స్థానిక ఉపాధి అవకాశాల పెరుగుదలకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం కోసం కృషి చేసిన కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# జోగిపేటలో సబ్ రిజిస్ట్రార్ భవన నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు



**మన సమగ్ర ప్రజావాణి జులై 09 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతోనే ఈ నిధులు మంజూరు అయ్యాయి. జోగిపేటలో చాలా సంవత్సరాలుగా ప్రైవేట్ భవనంలో, ఎలాంటి సౌకర్యాలు లేకుండా, ప్రజలు చాలా కాలంగా ఇబ్బందులు పడుతున్నారు. నూతన భవనం అన్ని వసతులతో నిర్మాణం జరుగుతుంది. అందోలు నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధిలో మరో మైలురాయిగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం నిర్మాణం నిలుస్తుంది. ప్రజలకు ఆధునిక వసతులతో కూడిన రిజిస్ట్రేషన్ సేవలు అందించేందుకు ప్రభుత్వం మరో కీలక అడుగు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన రిజిస్ట్రేషన్ సేవలందించాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనం. జోగిపేటలో సబ్ రిజిస్ట్రార్ భవన నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేయించినందుకు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ కు మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) కృతజ్ఞతలు తెలియజేశారు. అందోల్ జోగిపేట కు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పెళ్లి వేడుకలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు





**వీర్నపల్లి జూలై 09 ప్రజావాణి:** మండలంలోని బాబాయిచెరువు తండా గ్రామనికి చెందిన భూక్య మంజుల కూతురు శిరీష పెళ్లి వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వదించిన వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ బాబాయిచెరువు తండా గ్రామాశాఖ అధ్యక్షులు భూక్య సంతోష్,ఏ ఎం సి డైరెక్టర్ భూక్య మదన్ నాయక్, మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వదువరులను ఆశీర్వదించారు.

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
శుక్రవారం, జూలై 10, 2026


# రాక్ బాల్ భారత జట్టు క్రీడా కారుడు గోపాల్ ను అభినందించిన మల్లా రెడ్డి

● మేడ్చెల్ ఎమ్ ఎల్ ఏ చామకూర మల్లా రెడ్డి




**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 9 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** రాక్ బాల్ భారత జట్టు క్రీడాకారుడిని అభినందించిన మాజీ మంత్రి మేడ్చెల్ ఎమ్ ఎల్ ఏ చామకూర మల్లారెడ్డి, నేపాల్ రాజధాని ఖాట్మండులో జూన్ 27నుండి జూలై 3 వరకు సాగిన ప్రతిష్టాత్మక దక్షిణాసియా మొదటి రాక్‌బాల్ టోర్నమెంట్ లో భారత జట్టు ఘనవిజయం సాధించింది.జులై 1వ తేదీన నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో భారత్ జట్టు నేపాల్ పై ఘన విజయం సాధించింది.ఈ సందర్భంగా జాతీయ జట్టు సభ్యుడైన మేడ్చల్ జిల్లా పూడూరు గ్రామానికి చెందిన ఇటబోయిన గోపాల్ యాదవ్,తెలంగాణ టీమ్ కోచ్ చిట్కుల లక్ష్మణ్ లతో కలసి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ని ఈ రోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా గోపాల్ యాదవ్ ను ఎమ్మెల్యే మల్లారెడ్డి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షులు దయానంద్ యాదవ్,మాజీ సర్పంచ్ బాబు యాదవ్, మాజీ ఎంపీటీసీ రఘు, మాజీ వార్డు సభ్యులు కొల్ల వెంకటేష్, శేఖర్ రెడ్డి, యువకులు అనిల్ యాదవ్, పరమేశ్, లక్ష్మణ్,సాయిబాబు తదితరులు ఉన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం...

● ఇందిరమ్మ ఇంటి ప్రారంభించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్




**మేడిపల్లి జూలై 09( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో ఎల్లమ్మ -సత్తయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్,బోడు ప్పల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావడం ఎంతో ఆనందదాయకమైన విషయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు గౌరవప్రదమైన నివాసాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు ఉరాటి మహేష్,ప్రధాన కార్యదర్శి రహీమ్,ఇంది రమ్మ కమిటీ సభ్యులు రాహుల్,నాయకులు యం సురేష్,ఉప్పరి అనిల్, అంబేద్కర్ నగర్ ఫేస్ 3 కాలనీ ప్రధాన కార్యదర్శి సత్యం చారి,దేవల భాస్కర్,కె శివ,సాయి చంద్,మెడబోయాన నర్సింహ్మ,నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడేపల్లి ప్రెస్ క్లబ్‌కు నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

● అధ్యక్షుడిగా లక్కూరి నాగరాజ ఎన్నిక




**మన ప్రజావాణి చౌడేపల్లి జూలై 09**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండల ప్రెస్ క్లబ్‌కు నూతన కార్యవర్గాన్ని స్థానిక అంబేద్కర్ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా లక్కూరి నాగరాజ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్, ఉపాధ్యక్షుడిగా టీ. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా వి. లీలా కుమార్ నాగ్, సహాయ కార్యదర్శులుగా అశోక్, సుధీర్, జయకుమార్, గోవిందయ్య, కార్యవర్గ సభ్యుడిగా కూరపర్తి శ్రీనివాసులు, కోశాధికారిగా ఆర్. లక్ష్మీకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, విలేకరుల సంక్షేమం, సంఘం అభివృద్ధి, ఐక్యత కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని పాత్రికేయులందరి సహకారంతో ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ ఎన్నికల కార్యక్రమంలో చౌడేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# దుబ్బాక అభివృద్ధి లక్ష్యం-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

● దుబ్బాకలో కోర్టు నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి




**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాకలో కోర్టు నిర్మాణం కోసం అనువైన స్థలం ఎంపికలో భాగంగా దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు, స్థానిక నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా దుబ్బాక నుంచి దుంపలపల్లి వెళ్లే రహదారి మార్గంలో ఉన్న దుబ్బాక సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలోని స్థలాన్ని ఎమ్మెల్యే గారు పరిశీలించారు.కోర్టు నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు, స్థల అనుకూలత, ఇతర అంశాలపై స్థానిక నాయకులు, సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే గారు చర్చించారు.దుబ్బాక ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కోర్టు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు..

# ఇందిరమ్మ ఇండ్ల వద్ద కరెంటు స్తంభాల ఏర్పాటు

● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో కల్వచర్లలో పనులు వేగవంతం.




**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జులై 09**రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు పలు వార్డుల్లో నూతన కరెంటు స్తంభాల ఏర్పాటు పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే విద్యుత్ అధికారుల సహకారంతో విద్యుత్ సరఫరా అందేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని గంట వెంకటరమణ రెడ్డి తెలిపారు.విద్యుత్, తాగునీరు,రహదారులు వంటి ప్రాథమిక సౌకర్యాలను ప్రతి లబ్ధిదారునికి అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గ్రామ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తూ,కల్వచర్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక చొరవ తీసుకుని ఆదేశాలు జారీ చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి,అలాగే పనులను సమర్థవంతంగా అమలు చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులకు గ్రామ ప్రజల తరఫున మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఇందుకు గ్రామ ప్రజల తరఫున మరోసారి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# సమస్యల వలయంలో సంక్షేమ హాస్టళ్లు ?

■ వార్డెన్లు కొరత తో పాటు పర్యవేక్షణ లేక విద్యార్థులకు ఇక్కట్లు ..
■ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందడం లేదు?..
■ 50 కంటే తక్కువగా ఉన్న విద్యార్థులు ఉన్న 8 హాస్టళ్లు ఎత్తివేతకు రంగము సిద్ధము..




**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వ వసతిగృహాలు సమస్యల్లో ఉన్నాయి.జిల్లాలో 50 మంది విద్యార్థుల కంటే తక్కువ ఉన్న బిసి హాస్టళ్లు 8వరకు ఎత్తివేతకు సర్కారు రంగము సిద్ధము చేసింది.. దీంతో పాటు జిల్లాలోని హాస్టళ్ళ లో సిబ్బంది కొరత వేధిస్తోంది. దీంతో వసతితోపాటు విద్యాబోధనపై ఆ ప్రభావం పడుతోంది. అలాగే తగినంత కుక్‌లు లేకపోవడం, వంట శాల ప్రాంగణాల్లో పారిశుధ్యం లోపించడం తదితర కారణాలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువవుతోంది. జిల్లాలో బీసీ సంక్షేమ హాస్టళ్లు 63 ఉన్నాయి. వీటిలో 126 మంది కుక్‌లు అవసరం కాగా.. కేవలం 22 మంది మాత్రమే పనిచేస్తున్నారు. దశాబ్దాలుగా 104 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కమాటీలు 63 మందికిగాను కేవలం 35 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 28 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 63 హాస్టళ్లకు అసలు వాచ్‌మెన్లే లేరు. దీంతో రక్షణ కొరవడుతోంది. ఇలా హాస్టళ్లలో నాలుగో తరగతి పోస్టులు దశాబ్దాలుగా ఖాళీగా ఉంటున్నాయి. ప్రస్తుతం 168 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. చాలాచోట్ల కుక్‌లు లేకపోవడంతో దిగువస్థాయి సిబ్బందే కుక్‌లుగా అవతారమెత్తుతున్నారు. దీంతో ఆహారం తయారీలో నాణ్యత లోపిస్తోంది. కొన్ని సందర్భాఆల్లో ఆహారం కలుషితమై విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు.

సమస్యల్లో గిరిజన సంక్షేమ హాస్టళ్లు ..

జిల్లాలో గిరిజన సంక్షేమ పాఠశాలలు సీతంపేట ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్నాయి. 47 ఆశ్రమ పాఠశాలలు, 12 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 102 మంది కుక్‌లు, కమాటీలు గత పదేళ్లుగా పనిచేస్తున్నారు. అప్పట్లో సిబ్బంది నియామకం చేపట్టకపోవడంతో వార్డెన్లు సొంత డబ్బులతో పాటు హాస్టల్ నిర్వహణలో వచ్చే వి కొద్దిమొత్తం జీతానికి వీరిని నియమించుకున్నారు. ఒక్కొక్కరికీ నెలకు రూ.5 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిసింది...

# నూతన ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలిసిన తాజ్పూర్ సర్పంచ్...

● శుభాకాంక్షలు తెలిపి గ్రామానికి స్వాగతం పలికిన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 09** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎంపీడీఓగా నూతనంగా పదవీ బాధ్యత లు చేపట్టిన ఎంపీడీఓ విజయలక్ష్మి గురువారం రోజు తాజ్ పూర్ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గ్రామ పంచాయతీ తీర్మానాలు , సిబ్బందికి సంబందించిన వివరాలు , గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసు కోవడం జరిగింది. ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఇటీవల చేపట్టిన పున రుద్ధరణ పనులు , మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పాఠశాలలో వంటగదిని వంటలను రుచి , సుచిని పరిశీలించారు. తదుపరి పల్లెప్రకృతి వనం నర్సరీ ని సందర్శించి పలు సూచనల , సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త , డాక్టరేట్ అవార్డు గ్రహీత ర్యాకల శ్రీనివాస్ , పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు , ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ , వార్డు సభ్యులు మహ్మద్ గాలిబీ యాకుబ్ , బొమ్మా రపు రామక్రిష్ణ , లక్ష్మి బాలరాజు , వరిగంటి మానస నాగరాజు , షైక్ అహ్మద్ , యఫ్ఏ రామ స్వామి , విఓ అనురాధ , గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నడం జరిగింది.

# ఉపాధి కోల్పోయిన కార్యకర్తకు అండగా నిలిచిన పద్మా దేవేందర్‌రెడ్డి..

■ మున్సిపల్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కార్యకర్త హబీబ్ ఆటోను దుండగులు దగ్ధం చేసిన ఘటన..
■ జీవనోపాధి కోల్పోయిన కార్యకర్తకు ఆటో కొనుగోలు చేసిన పద్మా దేవేందర్‌రెడ్డి..
■ హబీబ్‌కు మళ్లీ ఉపాధి.. ఆటో వాహన పత్రాలు అందజేసిన మాజీ మంత్రి తన్నీరు. హరీశ్‌రావు




**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** మెదక్ మున్సిపల్ ఎన్నికల వేళ దుండగుల దాడిలో ఆటో కోల్పోయి జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న బీఆర్ఎస్ కార్యకర్త హబీబ్‌కు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి అండగా నిలిచారు. బాధితుడి పరిస్థితిని గుర్తించి స్వయంగా ఆటోను కొనుగోలు చేసి, ఇన్సూరెన్స్‌తో పాటు అన్ని అవసరమైన వాహన పత్రాలను పూర్తి చేయించారు. దీంతో హబీబ్‌కు తిరిగి జీవనోపాధి లభించింది.ఈ నేపథ్యంలో గురు వారం మాజీ మంత్రి హరీశ్‌రావు నివాసంలో జరిగిన కార్యక్రమం లో హరీశ్‌రావు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ తదితరులు హబీబ్‌కు ఆటో వాహన పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ..పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలవడం తమ బాధ్యత అని అన్నారు. ఎన్నికల సమయంలో ఆటో దగ్ధమై జీవనోపాధి కోల్పోయిన హబీబ్‌కు మళ్లీ ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో పద్మా దేవేందర్‌రెడ్డి ఆటోను కొనుగోలు చేసి అందించారని తెలిపారు.తనకు ఆటోను అందించి జీవనోపాధిని పునరుద్ధరించిన పద్మా దేవేందర్‌రెడ్డి, హరీశ్‌రావుతో పాటు పార్టీ నాయకత్వానికి హబీబ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ గడ్డమీద కృష్ణగౌడ్, యువ నాయకుడు జీవన్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్‌కుమార్, జుబేర్ అహ్మద్, దీపక్ కుమార్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, నాయకులు సాయి, కసాపురం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డి ఏ పి బ్యాగును హల్చల్ లేపుతున్న డీలర్ షిప్ ఫర్టిలైజర్ షాపులు




**రేగొండ మండల రిపోర్టర్ జులై 09 (ప్రజావాణి) ప్రతినిధి :**–జయశంకర్ భూపాలపల్లి రేగొండ మండలం లో ఫర్టిలైజర్ షాప్ లో డిఎపి బస్తా ఎమ్మార్పీ 13 50 ఉండగా ఫర్టిలైజర్ షాపులు ఉన్నవారు డీలర్లు 17 50 అమ్ముతున్న డీలర్లు ఇదేంటి అని రైతులు అడుగగా 1350 బస్తా 1750కి ఏంది రేటు లేదు కదా అని అంటూ రైతులు అడుగుతే నీ ఇష్టం తీసుకుంటే తీసుకో లేకపోతే లేదు ఫర్టిలైజర్ షాపుల వారు బెదిరిస్తూ అంటున్న క్రమంలో ఒక రైతు ఆగ్రహం చేస్తూ 1350డిఏపి 17 50 కి అమ్ముతున్నారు ఏంటి రైతు ఉండాలా పోవాలా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ ప్రభుత్వం రైతును ఇంత చిన్నచూపు చిన్న చూపు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

ఇకనైనా ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడాలని కోరుతున్నామని అంటున్నా రైతులు ఇలా చేయకపోతే రైతుల సత్తా ఏంటి చూపించే రోజు వస్తుంది అని అంటున్న ప్రజలు.

# దుబ్బాక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసి రోడ్లు, మున్సిపల్ అభివృద్ధి, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.దుబ్బాకకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి దుబ్బాక పట్టణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ పాఠశాల ద్వారా విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు.ప్రస్తుతం వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఇరిగేషన్ కాలువలు, తాగునీటి వనరులు, ఇతర అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు తెలిపారు.రైతులకు అవసరమైన యూరియా,డీఏపీ వంటి ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని,



ఎక్కడైనా ఎరువుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.అలాగే దుబ్బాకలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి గ్రామాలు, పట్టణంలో పరిశుభ్రత మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని



తెలిపారు.దుబ్బాక కేసీఆర్ స్కూల్‌లో డిగ్రీ కళాశాల తరలింపునకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు.దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పేర్కొన్నారు..

# త్వరలో మహిళా సంఘాలకు ఫెర్టిలైజర్ లైసెన్సులు...?

● మహిళా సంఘాల ద్వారా ఎరువుల పంపిణీకి రంగం సిద్ధం..?



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 09** తెలంగాణ రాష్ట్రంలో ఎరువులను ఊరూరా సులభంగా రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవు తుంది. ఈ మేరకు మహిళా స్వయం సహాయక సంఘాలకు పంపిణీ బాధ్యతలను అప్పగిం చాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం యోచిస్తుంది.మహిళా సంఘాలకు అతి త్వరలో ఫెర్టిలైజర్ లైసెన్సులను అంద జేయనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమం అమలు కోసం ప్రణాళికలను రచిస్తూంది. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో చురుగ్గా పనిచేసే మహిళా సంఘాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వీరికి ఫెర్టిలైజర్ లైసెన్సులు అందించనుంది. రాష్ట్రంలో దాదాపు 4.67 లక్షల మహిళా సంఘాలు ఉన్నాయి. వీరిలో కొంత మందిని ఎంపిక చేసి లైసెన్స్ అందించాలని అనుకుంటుంది ప్రభుత్వం.అలాగే వీరికి యూరియా యాప్ వినియోగంపై ట్రైనింగ్ కూడా ఇవ్వ నున్నారు. మహిళా సంఘాల కోసం 8,126 సొంత భవనాలను నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ కేంద్రాల్లోనే ఎరువులు నిల్వ చేసుకునేలా ఏర్పాట్లు చేయనున్నారు. దీని వల్ల రైతులు తమ గ్రామంలోనే ఎరువులు కొనుగోలు చేయ వచ్చు. ఇందుకోసం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చేయాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయనుంది.

# మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డా. కె. ఆనంద్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 9 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి. నెం.293, హెచ్ఎమ్ ఎఫ్‌డబ్ల్యూ శాఖ ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు, మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డా. సి. ఉమా గౌరి ని పరిపాలనా కారణాల దృష్ట్యా తక్షణ ప్రభావంతో రిలీవ్ చేసి, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ సంచాలకులు, హైదరాబాద్ కార్యాలయంలో రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించారు. అదే ఉత్తర్వుల ప్రకారం, ప్రస్తుతం నిలోఫర్ ఆసుపత్రి, హైదరాబాద్‌లో సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ గా విధులు నిర్వహిస్తున్న డా. కె. ఆనంద్ ని మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా (డీఎంహెచ్ఓ) ఇన్‌చార్జిగా తక్షణ ప్రభావంతో నియమించారు.ఈ మేరకు డా. కె. ఆనంద్ నేడు మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ మను చౌదరి, ని, అదనపు కలెక్టర్ (యూఎల్‌బీ) ఫైజాన్ అహ్మద్, ని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య, ఆరోగ్య సేవలను అందించేందుకు



ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా కృషి చేస్తానని డా. కె. ఆనంద్ తెలిపారు. జిల్లాలో అమలులో ఉన్న ప్రజారోగ్య కార్యక్రమాలు, జాతీయ ఆరోగ్య పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాల అమలును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. డా. కె. ఆనంద్ కి మెడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పరిపాలనా ప్రజారోగ్య



అనుభవం ఉంది. ఆయన గతంలో మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య,ఆరోగ్య అధికారిగా, మెడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్‌గా, అలాగే జిల్లా మాతా శిశు సంక్షేమ కార్యక్రమ నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా అధికారిగా విజయవంతంగా విధులు నిర్వహించారు. జిల్లాలోని ఆరోగ్య వ్యవస్థ, ప్రజారోగ్య కార్యక్రమాలు మాతా-శిశు సంక్షేమ సేవల అమలుపై ఆయనకు విస్తృత అవగాహన అనుభవం ఉంది.

# కౌకూరు లో విద్యార్థుల తో అల్పాహారం చేసిన కలెక్టర్

● మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి









**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై 9 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** విద్యార్థులతో కలిసి ఉదయం అల్పాహారం చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం అల్వాల్ మండలంలోని కౌకూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులతో కలిసి కలెక్టర్ అల్పాహారం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు తమ దినచర్యలో భాగంగా న్యూస్ పేపర్ చదవాలని, అదొక అలవాటుగా చేసుకోవాలని బోధించారు. విద్యార్థులు స్టేజ్ ఫియర్ లేకుండా మీకొచ్చిన భాషలోనే స్టేజ్ పై మాట్లాడాలని తద్వారా మీలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. పాఠశాలలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, సౌకర్యాలు సరిగా ఉన్నాయా అని హెడ్ మాస్టర్ మురళీ కృష్ణ మూర్తిని కలెక్టర్ అడుగగా, అదనపు తరగతి గదులు అవసరమని కలెక్టర్ కు తెలిపారు. అవసరమైన మౌళిక వసతులైన టాయిలెట్లు, తరగతి గదులు వంటి వాటి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని సైన్స్ ల్యాబ్, లైబ్రరీ తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు కోరిన స్పోర్ట్స్ సమాగ్రిని అందిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రేణుకా దేవి, అల్వాల్ ఎంఆర్ఓ రాములు, హెడ్ మాస్టర్, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 వేల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన...!

● మిగిలి ఉన్న 2 వేల నోట్లను బ్యాంకుల్లో మార్చుకోండి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 09** దేశంలో అత్యధిక విలువ కలిగిన రూ. 2,000 నోట్ల చలామణికి సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఒక అత్యంత కీలకమైన అధికారిక ప్రకటన విడుదల చేసింది. మార్కెట్లో చలామణిలో ఉన్న మొత్తం రూ. 2,000 నోట్లలో దాదాపు 98.47 శాతం నోట్లు విజయ వంతంగా బ్యాంకింగ్ వ్యవస్థలోకి వెనక్కి వచ్చినట్లు దేశ కేంద్ర బ్యాంకు స్పష్టం చేసింది.దాదాపు మూడేళ్ల క్రితం కరెన్సీ నిర్వహణ పరిపాలనా వ్యూహంలో భాగంగా ఈ పింక్ కలర్ పెద్ద నోట్లను ఉపసంహరించు కుంటున్నట్లు ప్రకటించిన ఆర్బీఐ , తాజాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సర గణాంకా లను దేశ ప్రజల ముందుకు ఉంచింది. క్లీన్ నోట్ పాలసీలో భాగంగా 2023 మే 19వ తేదీన రూ.2,000 నోట్లను చెలామణి నుంచి ఉపసంహా రిస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించిన ఆరంభ సమయంలో మార్కెట్లో మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2,000 నోట్లు



చలామణిలో ఉన్నాయి.అయితే కాల క్రమేణా బ్యాంకులు మరియు నిర్దేశిత కేంద్రాల ద్వారా ఈ నోట్ల డిపాజిట్లు నిరంతరాయంగా కొన సాగడంతో , తాజా గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ నాటికి మార్కెట్లో ఇంకా తిరిగి రాకుండా మిగిలి ఉన్న నోట్ల విలువ కేవలం రూ.5,451 కోట్లకు పడి పోయిందని ఆర్బీఐ వెల్లడించింది.రూ. 2000 నోట్లు మార్కెట్ చలామణి నుండి ఉపసంహరిం చుకున్నప్పటికీ అవి ఇప్పటికీ చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి స్పష్టమైన హామీ ఇచ్చింది. ఒకవేళ ఎవరి వద్దనైనా ఇంకా రూ. 2000 నోట్లు మిగిలి ఉంటే వాటిని మార్చుకునేందుకు మరో అవకాశాన్ని కల్పిస్తుంది.తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకునేందుకు ప్రత్యేక సదు పాయాన్ని కల్పిస్తున్నట్లు తెలిపింది. వీలై నంత త్వరగా రూ" 2000 రూపాయల నోట్లను మార్చుకోవాలని ఇట్టి అవకాశాన్ని రాష్ట్ర , జిల్లా , మండల , పట్టణ , గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్బిఐ బ్యాంక్ సూచించింది.

# ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ ఆకస్మిక తనిఖీలు



**ఆర్మూర్ టౌన్, జూలై 09 (మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి నికేతన్ పాఠశాల (అంకాపూర్), భార్గవి హై స్కూల్ (అంకాపూర్), బ్లూ బర్డ్స్ స్కూల్, ఆలనూర్ స్కూల్, సుఫ్ఫా స్కూల్, అల్ హుదా స్కూల్, ప్రజ్ఞ స్కూల్‌లను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా ఉపాధ్యాయుల అర్హతలు, పాఠశాలల్లో కల్పిస్తున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులను పరిశీలించిన అధికారులు, అర్హత లేని ఉపాధ్యాయులను వెంటనే విధుల నుంచి తొలగించి, వారి స్థానంలో అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశించారు. అలాగే, నియమించిన ఉపాధ్యాయుల వివరాలను విద్యాశాఖ కార్యాలయానికి సమర్పించాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. అదేవిధంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రిని పాఠశాలల ద్వారానే విక్రయించడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. విద్యార్థులందరికీ స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనలు, విద్యాశాఖ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, లేనిపక్షంలో సంబంధిత పాఠశాల యాజమాన్యాలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# వాలా గ్రో ఎరువుకు ల్యాబ్ క్లీన్ చిట్

● ప్రమాణాలకు అనుగుణంగా ఉందని అమరావతి నివేదిక -- కందూరు రమేష్ కార్నర్‌కు ఊరట

**మన ప్రజావాణి కందూరు జూలై 09** మండలంలోని కందూరులో వాలా గ్రో కంపెనీ తయారు చేసిన 0-37-37-0.02 డ్రిప్ ఎరువు నాణ్యతపై రైతులు వ్యక్తం చేసిన అనుమానాలకు తెరపడింది. అమరావతి ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రయోగశాల నిర్వహించిన పరీక్షల్లో ఈ ఎరువు నాణ్యతా ప్రమాణాలకు పూర్తిగా అనుగుణంగా ఉందని తేలడంతో, కందూరులోని రమేష్ కార్నర్ ఎరువుల దుకాణానికి క్లీన్ చిట్ లభించింది.కొద్ది రోజుల క్రితం పలువురు రైతులు ఎరువు నాణ్యతపై సందేహాలు వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఎరువు నకిలీదని ఆరోపిస్తూ వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు వెంటనే స్పందించారు. సోమల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో కందూరులోని రమేష్ కార్నర్, సోమలలోని వినాయక ట్రేడర్స్ దుకాణాల నుంచి సంబంధిత బ్యాచ్‌కు చెందిన ఎరువు నమూనాలను సేకరించి అమరావతి ప్రయోగశాలకు పరీక్షల నిమిత్తం పంపించారు.తాజాగా అందిన



ల్యాబ్ నివేదికలో ఎరువులో ఉండాల్సిన భాస్వరం, పొటాష్, బోరాన్ తదితర పోషకాలు నిర్దేశిత ప్రమాణాల మేరకు ఉన్నట్లు స్పష్టమైంది. పరీక్షించిన బ్యాచ్‌ను 'స్టాండర్డ్ బ్యాచ్'గా గుర్తించిన ప్రయోగశాల,ఎరువు నాణ్యతలో ఎలాంటి లోపాలు లేవని ధృవీకరించింది.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ, రైతుల సందేహాలను నివృత్తి చేయడానికే పారదర్శకంగా శాంపిళ్లను సేకరించి ప్రభుత్వ గుర్తింపు పొందిన ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. పరీక్షల ఫలితాల ప్రకారం ఎరువు నకిలీ కాదని, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందని స్పష్టమైనట్లు వెల్లడించారు. ఎరువుల విషయంలో రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించి శాస్త్రీయ పరీక్షల ద్వారా నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు.ల్యాబ్ నివేదిక వెలువడడంతో రైతుల్లో నెలకొన్న అనుమానాలకు తెరపడ గా, కందూరులోని రమేష్ కార్నర్ యజమానికి కూడా గణనీయ మైన ఊరట లభించింది. గతంలో ఎదురైన వివాదానికి అధికారి కంగా ముగింపు పలుకుతూ, నాణ్యత విషయంలో నిజాయితీతో వ్యవహరించినందువల్లే వాస్తవం బయటపడిందని స్థానికులు అభి ప్రాయపడుతున్నారు.అధికారులు కూడా ల్యాబ్ నివేదిక ఆధారంగా రైతులకు వాస్తవ పరిస్థితిని తెలియజేయాలని సూచించారు.

# మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నుల పంపిణీ

● కమలానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సేవా కార్యక్రమం

**మేడిపల్లి జూలై 09( మన ప్రజావాణి )** బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లిలోని కమలానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ మేడిపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ రాజోజు నరసింహా చారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ 320ఎఫ్,రీజియన్--6,జోనల్ చైర్‌పర్సన్ లయన్ వేముల నాదం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని,సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదగాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ సమాజ సేవకు ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన లయన్ మేకల మల్లేశం,లయన్ లావణ్య,లయన్ సోమేశ్వర్,లయన్ సావిత్రి,లయన్ దుర్గ,లయన్ పల్లె బాలరాజు,కోశాధికారి లయన్ మహేందర్ రావు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు,ఉపాధ్యా యులు,కాలనీవాసులు,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వాసవి నగర్ కాలనీ శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం కడప పూజా ఘనంగా




**మేడిపల్లి జూలై 09 ( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని వాసవి నగర్ లో శ్రీ కన్యకా పరమేశ్వరి శివాలయ స్థలం దాత పొద్దుటూరి శోభా రాణి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్మించే ఆలయ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా నేడు ద్వార బంధం కడప పూజ కార్యక్రమం వేద పండితుల సారద్యంలో శోభా రాణి వెంకటేష్ గుప్తా కుటుంబ సభ్యులు.వాసవి క్లబ్,వైశ్య కుటుంబ సభ్యులు,రా చెరువు పరిసర కాలనీల వాసులు భక్తి శ్రద్ధ లతో ఎంతో వైభవంగా కడప పూజ నిర్వహించారు.ఈ పూజకు హాజరు అయిన ప్రతీ ఒక్కరు ఆలయ నిర్మాణ ప్రధాతకి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తూ వారికి అన్ని విధాలుగా భగవంతు ని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాణ సభ్యులు ఇందులో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ఆలయ నిర్మాణంలో సహకారం అందిస్తున్న వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేస్తూ దాతలు ఇంకా ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నెపల్లి--కనికి గ్రామాల రహదారికి మరమ్మతులు



**ప్రజావాణి, జులై 09,** కౌటాల: మండలంలోని కన్నెపల్లి--కనికి గ్రామాలను అనుసంధానించే మట్టి రహదారిపై ఏర్పడిన గుంతలను మురుం పోసి మరమ్మతు పనులు చేపట్టారు. సర్పంచ్ మోర్లె పార్వతి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ పనులు నిర్వహించారు. వర్షాకాలంలో గ్రామ ప్రజలు, రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా రాకపోకలు సాగించేలా దెబ్బతిన్న రహదారిని మరమ్మతు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోర్లె సమత--రాజు, వార్డు సభ్యులు తిరుమలేష్, జయరాం, యువ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోతంగల్లో ఉచిత కంటి, జనరల్ వైద్య శిబిరం



**కోటగిరి/ప్రజావాణి:-** పోతంగల్ మండల కేంద్రంలోనీ గ్రామ పంచాయతీ ఆవరణంలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్య హనుమండ్లు అధ్యక్షతన ఉచిత కంటి,జనరల్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో గ్రామ ప్రజలు కంటి,జనరల్ చెకప్లను నిర్వహించుకున్నారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి వైద్య నిపుణులు 138 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఇందులో 21 మందికి కంటి కార్నియా సమస్య ఉన్నట్లు నిర్ధారించి లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ రిఫరెన్స్ చేశారు.అలాగే జనరల్ వైద్యులు,పిల్లల డాక్టర్, ఫిజీషియన్ డాక్టర్ 168 మందికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు.గ్రామంలో ఉచిత కంటి,జనరల్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరున గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్యా హనుమండ్లు కృతజ్ఞత లు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గులాం నభి,కంటి వైద్యులు డా.అజయ్,జనరల్,ఫిజీషియన్,ఎండి డా.విక్రమ్,ఎంబీబీ ఎస్ డా.కృష్ణ,చిల్డ్రన్ ఏండి డా.ప్రవీణ్,క్యాంప్ ఇన్చార్జిలు టి.హనుమంత రావు,లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి అధ్యక్షులు నార్ల శ్రీనివాస్,గ్రామ పెద్దలు,గ్రామ కార్యదర్శి ప్రతాప్,గ్రామ వార్డు సభ్యులు,క్యాంప్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో 200 మంది మహిళలకు చీరలు, దుప్పట్ల పంపిణీ




**శేరిలింగంపల్లి, జూలై 9 (ప్రజావాణి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ కాలనీలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో గౌరవ పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని 200 మంది మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, శ్రీ చాముండేశ్వరీ అనుగ్రహ పీఠాధిపతి శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని పలు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సేవ చేయాలని, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. నేటి సమాజంలో ధార్మిక, సేవా కార్యక్రమాలకు అనేక సంస్థలు సహకరిస్తున్నాయని, శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి ఎన్నో సంవత్సరాలుగా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. యువత కూడా వారి స్ఫూర్తితో సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి సీవీ రామన్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహేంద్రవాడ వెంకటేశ్వర్ అధ్యక్షత వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో మంచి విలువలను పెంపొందించి, యువతను చెడు మార్గాలకు దూరంగా ఉంచుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయినేని చంద్రకాంత్ రావు, రాజ్యశ్రీ, పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, పోతుల రాజేందర్, చెర్ల సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి నర్సింహులు, తాటి కిరణ్, వనం ఆంజనేయులు, మాదాసు అనంతరాములు, సత్యనారాయణ, శ్రీకాంత్, లక్ష్మీ, అరుణ, సులోచన, మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చింతకానిలో భారీ రైతు ఆశీర్వాద సభ....!

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- 3 లక్షల మంది రైతులు హాజరవుతారని అంచనా...?



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** నేడు ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం గ్రామం మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.గురువారం చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో డిప్యూటీ సీఎం, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి రైతు భరోసా ఆశీర్వాద సభపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వానాకాలం పంట సీజన్‌కు సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా పెట్టుబడి సహాయాన్ని అందించిన నేపథ్యంలో జూలై 10న రైతు ఆశీర్వాద సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర మంత్రివర్గసభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 3 లక్షల మంది రైతులు ఈ సభకు హాజరవుతారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ప్రతి రైతు ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. రైతులే రాష్ట్రానికి వెన్నెముక అని, రైతులకు ప్రతి అడుగులో అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని చెప్పారు.గత ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద పదేళ్లలో మొత్తం రూ.72 వేల కోట్లు మాత్రమే అందించిందని, తమ ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే రైతు భరోసా క్రింద రూ.35,830 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఒక లక్ష 67 వేల 877 కోట్లను వెచ్చించిందన్నారు. రైతు రుణమాఫీ, ధాన్యానికి బోనస్, పంటల బీమా, పంట నష్టపరిహారం, ఉచిత విద్యుత్, విద్యుత్ సబ్సిడీ, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పలు రైతు సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ నిధులను వినియోగించినట్లు వివరించారు. కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని అందిస్తున్నామని వెల్లడించారు.ఖమ్మం జిల్లా అంటేనే వ్యవసాయానికి ప్రతీక అని, నాగార్జునసాగర్ వంటి ప్రధాన సాగునీటి ప్రాజెక్టులతో ఈ ప్రాంతం వ్యవసాయాభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. రైతుల సంక్షేమంపై ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, భవిష్యత్తులో రైతులకు మరింత మేలు చేసే కార్యక్రమాలను అమలు చేస్తామని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు.ముఖ్యమంత్రి పాల్గొనే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయడంలో మీడియా ప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని, కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా న్యాయవాదిపై దాడి..

- నిందితులు ఇంకా బయటే
- న్యాయం కోసం న్యాయవాది పోరాటం
- హైకోర్టు ఆదేశాలు ఉన్నా కదలని పోలీసులు ?





**మేడిపల్లి జూలై 09(మన ప్రజావాణి)**మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళా న్యాయవాదిపై జరిగిన దాడి ఘటనలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,న్యాయస్థానాలు జారీ చేసిన ఉత్తర్వులను సైతం అమలు చేయడం లేదని బాధిత న్యాయవాది మల్లుల శిరీష తీవ్ర ఆరోప ణలు చేశారు.పోలీసుల సమక్షంలోనే తనపై దాడి జరిగినప్పటికీ నిందితులపై ఇప్పటి వరకు కఠిన చర్యలు తీసుకోకపోవడంతో వారు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బాధితురాలి కథనం ప్రకారం స్థానిక రౌడీలతో పాటు అలేటి మోహన్ రెడ్డి,వెంకటేష్ నారోజీ, ప్రవీణ్ నారోజీ,ప్రవీణ్ భార్య,తల్లి,మేఘనాథ్ తదితరులు తనపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.ఈ వ్యక్తులపై సీనియర్ సివిల్ జడ్జి తనకు అనుకూలంగా మధ్యంతర నిషేధాజ్ఞ (ఇంటరిమ్ ఇంజంక్షన్) జారీ చేసిన ప్పటికీ,పోలీసులుదానినిపట్టించుకోలేదని పేర్కొన్నారు.దాడి సమయంలో తన క్లయింట్లకు సంబంధించిన కీలకమైన కేసుఫైళ్లు,పత్రాలు ఇతరముఖ్యమైనమెటీరియల్‌ను నిందితులు బలవంతంగా తీసుకెళ్లారని ఆమెఆరోపించారు. ప్రస్తుతం ఆమెటీరియల్ నిందితు లవద్దే ఉన్నప్పటికీ,వాటిని స్వాధీనంచేసుకునేందుకు పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టలేదనితెలిపారు.ఈ వ్యవహారంపై హైకోర్టుకూడా నిందితుల వద్ద ఉన్న మెటీరియల్‌ను తిరిగి స్వాధీనం చేసుకొని బాధితురాలికి రక్షణ కల్పించాలని సూచించినప్పటికీ స్థానిక పోలీసులు ఆ ఉత్తర్వులను సమర్థవంతంగా అమలు చేయడం లేదని ఆరోపించారు.అంతేకాక దొంగతనం అక్రమ ప్రవేశానికి సంబంధించిన తీవ్ర ఆరోపణలున్న ఘటనను పోలీసులు కేవలంసాధారణ క్రిమినల్ ఫిర్యాదుగా నమోదు చేసి కంటితుడుపు చర్యలకే పరిమితమ య్యారని విమర్శించారు.ఈ కేసులో దర్యాప్తు పక్షపాతంగా సాగుతోందని ప్రభావశీల వ్యక్తులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయనేఅనుమానాలు వ్యక్తమవుతు న్నాయని పేర్కొన్నారు.ఒక మహిళా న్యాయవాదిపైనే కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ న్యాయం జరగకపోతే సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని బాధితురాలుప్రశ్నించారు.న్యాయస్థానాల ఆదేశాలను వెంటనే అమలు చేసి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తనకు తన కుటుంబానికి భద్రత కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని ఉన్నతాధికారులనుకోరారు .కొందరు సహచర న్యాయ వాదులు ఆమెకు మద్దతుగా నిలిచారు.

# ఖబడ్దార్ బీఆర్ఎస్ నాయకులారా...

- రేకొండ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోండి
- రేకొండలో కాంగ్రెస్ పార్టీ ప్రెస్‌మీట్‌లో నేతల ఫైర్



**చిగురుమామిడి/రేకొండ, జూలై 9:**చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ బ్రిడ్జి అంశంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. రేకొండ గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందె సురేష్ మాట్లాడారు.హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీకి ప్రజల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి రేకొండ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేసిన నాయకులు, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చి డ్రామాలు ఆడటం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుంటే, బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రేకొండ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి నిబద్ధత ఉందని, బ్రిడ్జి నిర్మాణంతో పాటు అన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్ మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారిపై బీఆర్ఎస్ నాయకులు ఆధారాలు లేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. రాజకీయ లబ్ధి కోసం మంత్రి ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగాఖండిస్తోందన్నారు. “ఖబడ్దార్ బీఆర్ఎస్ నాయకులారా... మంత్రి పొన్నం ప్రభాకర్ గారిపై నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. ప్రతి అబద్ధానికి ప్రజల ముందే వాస్తవాలతో సమాధానం ఇస్తాం. విమర్శలకు ముందు మీ పదేళ్ల పాలనలో చేసిన వైఫల్యాలకు సమాధానం చెప్పండి” అని హెచ్చరించారు.చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందె సురేష్ మాట్లాడుతూ, రేకొండ బ్రిడ్జి పేరుతో బీఆర్ఎస్ నాయకులు చవకబారు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. “పదేళ్లు అధికారంలో ఉండి రేకొండ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయని మీరు ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటు. ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు కాలం చెల్లింది. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోంది. రేకొండ బ్రిడ్జి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోంది. అసత్య ప్రచారాలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ గట్టిగా తిప్పికొడుతుంది” అన్నారు.రేకొండ ప్రజల అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశంలోసర్పంచులు మార్క రాజ్ కుమార్, కొంకట మౌనిక, అలువల శంకర్, డిసిసి జిల్లా కార్యదర్శిలు బదుకోలు దేవేందర్ రెడ్డి ,సాంబారీ బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు గాదపాక సునీల్, మురహర రెడ్డి, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, పూదరి వేణు, ఎలగందుల లక్ష్మణ్, దోమ శ్రీనివాస్ రెడ్డి, జున్నూరు ఐలయ్య, కాంతాళ మైపాల్ రెడ్డి, గడ్డం అనిల్, దొడ్ల రమణారెడ్డి, పరుపాటి జయపాల్ రెడ్డి, వర్ణ కొండాల్ రెడ్డి, పరుపాటి వెంకటరెడ్డి, కొలిపాక వేణు, మామిడి చంద్రయ్య, కొలిపాక కుమారస్వామి, జినుకల అజయ్, రాగుల సంపత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పర్యటన సందర్భంగా ప్రతిష్ట భద్రత ఏర్పాట్లు...

- యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 09** కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ పర్యటనకు వచ్చిన నేపథ్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లను నిర్వహించిన యాదాద్రి భువనగిరి పోలీసులు. బీబీనగర్‌లోని ఎయిమ్స్‌ను కేంద్ర ఆరోగ్య ద కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా గురు వారం రోజు సందర్శించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి , రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్ చంద్రరావు , నాయకులు , ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

ఈ పర్యటన సందర్భంగా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో సమన్వయం చేస్తూ అన్ని ప్రభుత్వ శాఖల సహకారం తో బందోబస్తు ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేశారు. కీలక ప్రాంతాల్లో పోలీసు బలగాలను మోహరించి , ప్రవేశ నియంత్రణ , ట్రాఫిక్ నిర్వహణ , వాహనాల తనిఖీలు , ప్రజల భద్రతకు సంబంధించిన అన్ని చర్యలను కట్టుదిట్టంగా అమలు చేశారు.పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా ముందస్తు చర్యలు చేపట్టి , ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించారు. పోలీసు శాఖతో పాటు సంబంధిత శాఖల సమన్వయంతో కేంద్ర మంత్రి పర్యటన ప్రశాంతంగా..విజయ వంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ తెలిపారు.

# మల్కాపూర్‌లో ప్రమాద ఘంటికలు మోగిస్తున్న విద్యుత్ స్తంభాలు

- గ్రామస్తుల ఆగ్రహం
- 30 ఏళ్ల నాటి స్తంభాలు పగుళ్లతో ఊగిసలాడుతుండగా.. 3 ఫేజ్ లైన్ లేక ప్రజల అవస్థలు.

**కొండాపూర్, జూలై 09 (ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని 4, 12 వార్డుల పరిధిలో బస్ స్టాప్ మెయిన్ రోడ్డు నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు ఉన్న విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన సిమెంట్ విద్యుత్ స్తంభాలు ప్రస్తుతం పగుళ్లతో బలహీనపడి, వర్షాకాలంలో వీచే గాలులకు ఊగిసలాడుతున్నాయని వారు తెలిపారు. ఎప్పుడు కూలిపోతాయోననే భయంతో స్థానికులు నిత్యం భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .అదేవిధంగా, గ్రామంలోని 4, 12 వార్డులకు ఇప్పటికీ 3 ఫేజ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయకపోవడంతో గృహ వినియోగదారులు, రైతులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. గ్రామానికి గతంలో కొత్త విద్యుత్ స్తంభాలు మంజూరైనప్పటికీ వాటిని ఇతర ప్రాంతాలకు తరలించారని, దీంతో తమ సమస్య అలాగే మిగిలిపోయిందని గ్రామస్తులు వాపోయారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోననే భయం నెలకొన్నదన్నారు .ప్రమాదకరంగా కిందికి వంగిపోయిన విద్యుత్ తీగలు గ్రామంలోకి వచ్చే ఆర్టీసీ బస్సులకు కూడా అడ్డంకిగా మారుతున్నాయని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను బస్సుల పైభాగంలో ఉంచి మార్కెట్‌కు తరలించే సమయంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉండటంతో డ్రైవర్లు, ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు



గురవుతున్నారని పేర్కొన్నారు.గ్రామ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేకపోయిందని గ్రామస్తులు ఆరోపించారు. సమస్య గురించి అడిగితే సంబంధిత ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్) "మీకు నచ్చినట్టు చేసుకోండి" అనే విధంగా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని, "పైసలు ఇస్తేనే పని జరుగుతుంది" అనే భావన కలిగేలా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ ఆరోపణలపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించాల్సి ఉంది.ఇప్పటికైనా



ఉన్నతాధికారులు వెంటనే స్పందించి శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని, 3 ఫేజ్ విద్యుత్ లైన్‌ను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తు చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అవినీతి సొమ్మును అమరవీరుల కుటుంబాలకు పంచాలి

- సింగరేణిలో మెడికల్ బోర్డును నిర్వహించాలి
- కంపెనీ పరిరక్షణ కోసం ఉద్యమిస్తాం
- తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు
- కల్వకుంట్ల కవిత

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మన ప్రజావాణి న్యూస్):** బీఆర్ఎస్ ఖాతాలో ఉన్న రూ.1,400 కోట్ల అవినీతి సొమ్మును అమరవీరుల కుటుంబాలకు పంచాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను పార్టీ పెట్టిన తర్వాత బీఆర్ఎస్ పార్టీకి వణుకు పుడుతుందన్నారు. తమ పార్టీతో భయం లేదంటూనే ఈసీకి వెయ్యికి పైగా కంప్లైంట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. టీఆర్ఎస్ అనే పేరు తనకు రాకుండా ఉండాలని కుట్రలు చేస్తున్నారని తెలిపారు. నా ప్రజా పోరాటాలను ప్రజల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్, బీజేపీలతో చేతులు కలుపుతున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీకి ఒక నీతి, నియమం అంటూ ఏమీ లేవా అంటూ ప్రశ్నించారు.తల్లి చెల్లె అనే సభ్యత మరిచి బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ఇష్టానుసారం కామెంట్లు చేస్తున్నారని మండిపడ్డారు. సభ్యత మరిచి తిడితే ఊరుకునేందుకు ఇది ఆంధ్రా కాదని కాళ్లు విరగొట్టి చేతుల్లో పెడతాం అంటూ హెచ్చరించారు. కాళేశ్వరం అవినీతిలో అనకొండ అయిన హరీశ్ రావు నే బీఆర్ఎస్ ఇంకా ముందు



పెడుతుందన్నారు.ఇక ఆ పార్టీ జీవితంలో బాగుపడదని స్పష్టమైందన్నారు. సింగరేణి రక్షణ కోసం పోరాడుతా...సింగరేణి పరిరక్షణ కొరకు తాను శక్తి మేరకు పోరాడుతానని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఇవ్వాళ సింగరేణి ఇబ్బందుల్లో ఉండటానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమన్నారు. సంస్థకు ఇవ్వాల్సిన 54 వేల కోట్లు ఇవ్వకపోవటంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మికులు పనిముట్లు అడిగితే పైసలు లేవంటున్నారని ఇది మహా దారుణమన్నారు. కార్మికుల భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారు..?సింగరేణి కార్మికుల భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారని కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. సింగరేణిలో వన్ విజన్, వన్ ఫ్యామిలీ అంటారు కానీ ఆఫీసర్లకు ఒక రూల్, కార్మికులకు ఒక రూల్ నడుస్తుందన్నారు. కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డనే అయితే సింగరేణికి టెండర్లు లేకుండా గనులు ఇవ్వాలని తాను నిర్వహించిన మొదటి దఫా బాయి బాటలో డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఒక మైనింగ్ ఇచ్చి ఏదో గొప్పగా చెప్పుకుంటున్నారు కానీ మిగతా 16 గనులను కూడా సింగరేణికి ఇవ్వాలని కోరారు. బీజేపీ నిర్లక్ష్యం కారణంగా సింగరేణి కార్మికులకు చాలా అన్యాయం జరుగుతోందన్నారు. సింగరేణికి ఇచ్చిన తాడిచర్ల-2 సింగరేణియే ఆపరేట్ చేసేలా ఇవ్వాలని అప్పుడు మాత్రమే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తాడిచర్ల-1 మైనింగ్ ను దొడ్డిదారిన ప్రైవేట్ వాళ్లకు ఇవ్వటంతో కార్మికులకు చాలా అన్యాయం జరిగిందన్నారు. సింగరేణిలో 62 వేల మంది కార్మికులు, ఆఫీసర్లు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 38 వేలకు పడిపోయిందన్నారు.

సింగరేణిలో డింపెడెంట్ ఉద్యోగాలు వచ్చేలా బీఆర్ఎస్ గవర్నమెంట్ లో నేను ఎంతో కృషి కృషి చేశానని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు దాన్ని నాశనం చేశారని డబ్బు ఇచ్చిన వాళ్లకే ఆన్ ఫిట్ చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పుడు కచ్చితంగా నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టి పెండింగ్ లో ఉన్న డింపెండెంట్ ఉద్యోగాలు క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత నెలకు ఒకసారి మెడికల్ బోర్డు పెట్టాలని కోరారు.మెడికల్ బోర్డు పెట్టకపోతే నిరాహార దీక్ష చేస్తా అని హెచ్చరించటంతో మెడికల్ బోర్డు పెడతామంటూ ప్రకటనలు ఇస్తున్నారని కానీ ప్రభుత్వం తరఫున స్పష్టమైన ప్రకటన చేయాలని లేదంటే ప్రజాస్వామ్యయుతంగా నిరాహార దీక్ష చేస్తానని స్పష్టం చేశారు.

సింగరేణి కార్మికుల కోసం ప్రాణాలకు తెగించి మేము పోరాటం చేసి చూపిస్తామని కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి:

- మహనీయుల ఆశయ సాధన వ్యవస్థాపకుడు బొంకురి కైలాసం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 09** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మహనీయుల ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొంకూరి కైలాసం కోరారు.ఈ సందర్భంగా బొంకూరి కైలాసం, కాశిపాక వాసు మాట్లాడుతూ, ప్రధాన రహదారులపై లారీలు, టిప్పర్లు వంటి భారీ వాహనాలు విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుని అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పట్టణంలోని మంథని ఫ్లైఓవర్ నుంచి చీకురాయి రోడ్డు వరకు అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను



మరింత కట్టుదిట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల అయ్యప్ప ఆలయం సమీపంలో టిప్పర్ ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందగా, నిన్న కమాన్ కూడలి వద్ద టిప్పర్ స్కూటీని ఢీకొనడంతో రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న పెద్దపల్లి పట్టణానికి చెందిన ఓ మహిళ మృతి చెందిన ఘటన ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.

ఇలాంటి విషాద సంఘటనలు పునరావృతం కాకుండా ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే పెద్దపల్లి బైపాస్ రహదారి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి భారీ వాహనాలను పట్టణం వెలుపలికి మళ్లించేలా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మహనీయుల ఆశయ సాధన సంఘం సభ్యులు, ఉద్యమకారులు కాశీపాక వాసు కొంకటి లింగమూర్తి పాల్గొన్నారు.

## ఉపాధి సాధనకు నిరుద్యోగులు సంఘటితం కావాలి: తొగరు చెన్నారెడ్డి

**చెన్నారావుపేట జూలై 09 ప్రజావాణి** చెన్నారావుపేట మండల నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికి, ఉపాధి సాధనకు ఒక ప్రత్యేక వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి తెలిపారు. స్థానిక టెక్స్‌టైల్ పార్క్‌లో ఉద్యోగాల కోసం మండల కేంద్రంలో ప్రభుత్వ నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల వివరాలతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్‌కు నివేదిక ఇస్తామన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను 9642734300 నంబరుకు వాట్సాప్ చేయాలని, త్వరలో జరగబోయే సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.




# న్యూ ప్రశాంత్ నగర్ ధర్మపురి కాలనీలో సీసీ రోడ్డు పనులు

- పర్యవేక్షించిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 9 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** నిర్ణీత సమయంలో రోడ్డు పనులు పూర్తి చేయాలి బన్నాల రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు బన్నాల బీరప్ప గడ్డ డివిజన్లోని న్యూ ప్రశాంత్ నగర్ ధర్మపురి కాలనీలో మొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు.అనంతరం బన్నాల ప్రవీణ్ కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ సమయంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టు మొద్దులను పూర్తిగా తొలగించాలని సిసి రోడ్డు పనులు నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బస్తి వాసులకు కాలనీ వాసులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. కార్యక్రమంలో ధర్మపురి కాలనీ అధ్యక్షులు మాణిక్ ప్రభు అసోసియేషన్ సభ్యులు సురేందర్ గౌడ్, పరవేష్ సింగ్, ప్రకాష్, రమేష్, న్యూ ప్రశాంత్ నగర్ అధ్యక్షులు బింగి శ్రీనివాస్ అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ, నిదానకవి రవి, ప్రసాద్, నాయకులు బంటి గౌడ్, లు పాల్గొన్నారు.

## కళ్లేపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం.

- ప్రజలకు ఆరోగ్య సేవలు అందించిన సన్‌రైజ్ హాస్పిటల్ వైద్య బృందం

**బెజ్జంకి, జూలై 9(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని కళ్లేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బిగుల్లా మోహన్ ఆధ్వర్యంలో బాలవికాస్ సంస్థ సహకారంతో సన్‌రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిగుల్లా మోహన్, ఉపసర్పంచ్ శేషి వినీత్, వైద్యులు డాక్టర్ రమణి, డాక్టర్ వినయ్, వార్డు సభ్యులు మంకాళి మోహన్, బుర్ర పద్మ, ఒగ్గు కానుకయ్య, సన్‌రైజ్ హాస్పిటల్ క్యాంపు మేనేజర్ కొత్తూరి రాజేందర్, బాలవికాస్ ప్రతినిధులు అన్నమేరి, సుజాతతో పాటు సన్‌రైజ్ హాస్పిటల్ బృందం పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారనీ సర్పంచ్ బిగుల్ల మోహన్ తెలిపారు.



## సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి: ఎస్పీ నితికా పంత్



**ప్రజావాణి, జులై 09,** కొమురంభీమ్: సోషల్ మీడియా వేదికలను ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వినియోగించాలని కొమురం భీమ్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ సూచించారు. ఎవరినైనా కించపరిచే పోస్టులు, అసత్య ప్రచారం, అవమానకర వ్యాఖ్యలు, సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టే కంటెంట్‌ను ప్రచారం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. తప్పుడు ప్రచారం, అసభ్యకర వ్యాఖ్యలు, నకిలీ ఖాతాల ద్వారా వేధింపులకు పాల్పడే వారిపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా అత్యవసర సేవల నంబర్లు 100, 112కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## చిలుకూరు మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన బండి మోహన్ బాబు

**చిలుకూరు జూలై 09(ప్రజావాణి):** చిలుకూరు మండల నూతన ఎస్ఐగా బండి మోహన్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది, పలువురు మోహన్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తానని, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాల అరికడతామని, దానితో పాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఇవ్ టీజింగ్, పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ తెలిపారు.



## అంకిరెడ్డిపల్లెలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం



**తంగళ్లపల్లి ప్రజావాణి జూలై 09** గ్రామంలో పలుచోట్ల సీసీ రోడ్ల అవసరం ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద మంజూరు చేసిన రూ.20 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను అంకిరెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ రాగుల రాజిరెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సర్పంచ్ అధికారులను, కాంట్రాక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతల రవి, సుంకపాక శరత్, గ్రామ పెద్దలు పోచంపల్లి పోచయ్య, మహంకాళి అంజి, పాకాల లింగం, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, చింతల పుల్లయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్సార్ సిపి ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరావు



**పెనుగంచిప్రోలు జులై 10 మన ప్రజావాణి** వసంత విహార్ గార్డెన్స్ నందు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన ముంగి గోపాలకృష్ణ (లేటు)–లక్ష్మీ కుమార్తె సన్ని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన పేట నియోజకవర్గ వైయస్సార్ సీపీ ఇన్–ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు వూట్ల నాగమణి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్, కెరాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షులు బొడ్డు రవి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మన్నే అప్పారావు, తమ్మిశెట్టి సోమయ్య, బొజ్జ సాయి, ధార గౌతమ్, చేని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ అంశంపై జూమ్ సమావేశం పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే...

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 09:**గురువారం రోజు ఎస్ఐఆర్ అంశం పై నిర్వహించిన జూమ్ సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ హాజరై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , పార్లమెంట్ కోఆర్డినేటర్లు , అసెంబ్లీ కోఆర్డినేటర్లు , అసెంబ్లీ ఈఆర్ఓ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. సర్ అంశంపై పార్టీ చేపట్టాల్సిన కార్యా చరణ , సమన్వయం , ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు , భవిష్యత్ కార్యాచరణ పై విస్తృతంగా చర్చించి పలు కీలక సూచనలు చేశారు.

## మడిపల్లి గ్రామంలోమహిళా సంఘ భవనానికి భూమి పూజ

- గ్రామ సర్పంచ్ పసుల తిరుమల వెంకటేష్ భూమి పూజ వార్డు సభ్యులుచేశారు





**జమ్మికుంట జూలై 9 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లాజమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో గురువారం 10 లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో మంజూరైన మహిళా సంఘం భవనానికి గ్రామ సర్పంచ్ పసుల తిరుమల భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం మహిళా సంఘ భవన నిర్మాణం చేయడం జరుగుతుందని ఇది పూర్తయితే మహిళలు తమ సంఘాలకు సంబంధించిన కార్యక్రమాలను ఈ భవనంలో నిర్వహించు కోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి ఉప సర్పంచ్ శ్రీనాథ్ వార్డు సభ్యులు సాయిరాం రాణి సీఏలు పరమేశ్వరిస్వప్న ల తో పాటు మహిళా సంఘం సభ్యులుగ్రామస్తులు పాల్గొన్నారు

## సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం.. విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ




**సిరిసిల్ల జిల్లా //వేములవాడ// జులై - 9 (ప్రజావాణి)** ఆర్.సి.ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం వేములవాడ పట్టణంలోని బాలనగర్ ప్రాథమిక పాఠశాల మరియు మహాలక్ష్మి వీధి నాలుగో వార్డ్ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రం విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్సిల్లు, పెన్నులు, స్కూల్ బ్యాగులు అందజేసి వారి విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేములవాడ పట్టణ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, కౌన్సిలర్ తోటరాజు, కౌన్సిలర్ కొండ శేఖర్, కోయిల్‌కారి మస్తాన్, గంప మహేష్ హాజరై ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏద్దండి రాజు, దూలం భూమేష్ గౌడ్, మల్కాపురం ప్రశాంత్, హరి ప్రసాద్, గొట్టే నవీన్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు ఆనందంగా విద్యా సామగ్రిని స్వీకరించగా, ట్రస్ట్ సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది మరియు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు కొనియాడారు.

## సాయి ప్రియ కాలనీలో చెట్టు నరికివేత

- అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల వినతి



**మేడిపల్లి జూలై 09( మన ప్రజావాణి)** రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి విస్తృతంగా మొక్కలు నాటుతుండగా,మరోవైపు కొందరు నిర్దాక్షిణ్యంగా చెట్లను నరికి వేస్తున్నారు. అటవీ శాఖ అనుమతులు తీసుకోకుండా తమ ఇష్టారాజ్యంగా విలువైన చెట్లను తొలగించడం ఆందోళనకరమైన విషయం. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్–10, మేడిపల్లి డివిజన్ పరిధిలోని సాయి ప్రియ కాలనీ రోడ్ నెంబర్ 6 లో ఓ ప్లాట్ యజమాని అటవీ శాఖ అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా భారీ వృక్షాన్ని జెసిబి సహాయంతో తొలగించారు.ఇటువంటి చర్యల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలగడమే కాకుండా జీవవైవిధ్యానికి కూడా ముప్పుగా మారుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే వర్షాలు లేక జనం అవస్థలు పడుతున్నట్లు వారు గుర్తు చేస్తున్నారు.ఈ చెట్టు నరికివేతపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఖమ్మంలో కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడిని అరికట్టాలి

- ఖమ్మంలో మరో ఠాగూర్ సినిమా స్టైల్ లో వైద్యం వెంటనే ఖమ్మం జిల్లా కలెక్టర్ డీఎంహెచ్వో స్పందించాలి...
- ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) డిమాండ్




**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి జులై 9** ఖమ్మం జిల్లా లో కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడి తీవ్రంగా ఉంది. పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ దీనిపై వెంటనే ఖమ్మం జిల్లా కలెక్టర్ డిఎంహెచ్వో తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ (చంద్రన్న పి వై ఎల్)గ డిమాండ్ చేస్తున్నాం. ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో మరో ఠాగూర్ సినిమాని తలపించే విధంగా చేస్తున్న పరిస్థితి జిల్లా ప్రజల మొత్తం చూస్తా ఉన్నారు దీనిపై వెంటనే ఖమ్మం జిల్లా కలెక్టర్ డిఎంహెచ్ఓ వెంటనే విచారణకు ఆదేశించాలని మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ చేస్తున్న డాక్టర్లు సొంత ప్రైవేటు హాస్పిటల్స్ ఏర్పాటు చేసుకొని వైద్యం చేస్తున్నటువంటి పరిస్థితి ఖమ్మం జిల్లాలో ఉంది. గవర్నమెంట్ హాస్పిటల్స్ కి వచ్చినటువంటి పేషెంట్లను వారి సొంత ఆస్పత్రికి తరలించి వారి హాస్పిటల్స్ లో వైద్యం చేస్తున్న పరిస్థితి ఉంది దీనిపై డిఎంహెచ్వో కఠినంగా వ్యవహరించాలని మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. ప్రభుత్వ డ్యూటీ లో ఉండి సొంత హాస్పిటల్స్ ను ఏర్పాటు చేసుకున్నటువంటి డాక్టర్లను వెంటనే తొలగించి వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) మహిళా సంఘం పిఓడబ్ల్యూ విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మం డిఎంహెచ్వో కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని తెలియజేస్తున్నాం.....

## పలాస ఉద్దానం లో మద్యము అమల్లో నిబంధనలకు నీళ్లు ?

- భారిగా గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు
- ఎనీ టైమ్ మద్యం అమ్మకాకులు జరుగుతున్న ఎక్సైజ్ శాఖ మౌనం ఎందకో?







**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస ఉద్దానము లో నిబంధనలకు బిన్నంగా మద్యము అమ్మకాలు జరుగుతున్నాయి.ఎనిటైమ్ ఇక్కడ మద్యము అమ్మకాలు పై నోరు మెదపనీ ఎక్సైజ్ శాఖ అని పలువురు పేర్కొంటున్నారు.ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలపై పెద్ద చర్చి జరుగుతున్న అటు ప్రజా ప్రతినిధులు ఇటు ఎక్సైజ్ శాఖ అధికారులు మౌనము ఎందుకు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.అసలు ఎమ్మార్పీ ధర కంటే ఎందుకు ఎక్కువ ధర తీసుకుంటున్నారని ఇక్కడ ప్రజలు చర్చ జరుగుతుంది..ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట రిటైల్ ధర ఎమ్మార్పీ ధర కంటే అదనంగా ?10 లేదా అంతకంటే ఎక్కువ వసూలు చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని ఎక్సైజ్ శాఖ నిబంధనలు ఉన్నాయి.. ఇలాంటి అక్రమ వసూళ్లపై మరియు బెల్ట్ షాపుల నిర్వహణపై కూటమి ప్రభుత్వం అత్యంత కఠినమైన నిబంధనలను అమలు చేయాల్సి ఉన్న పలాస ఉద్దానము లో చర్యలు లేవు.మద్యం దుకాణదారులు ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా ప్రభుత్వం క్రింది చర్యలు తీసుకోవాలి..అందుకు విరుద్ధంగా ఇక్కడ పలాస జంట పట్టణాల ఉద్దానం లో మద్యము అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయి.

ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తూ మొదటిసారి దొరికితే సదరు షాపు యజమానికి ?5 లక్షల భారీ జరిమానా విధిస్తారు. రెండో తప్పుగా అదే షాపు మళ్లీ నిబంధనలు ఉల్లంఘిస్తే, ఏకంగా వారి లైసెన్స్ రద్దు చేయబడుతుంది.బెల్ట్ షాపులకు విక్రయిస్తే: గుర్తింపు లేని బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసినా మొదటిసారి ?5 లక్షల జరిమానా, రెండోసారి లైసెన్స్ రద్దు వర్తిస్తుంది. ప్రభుత్వం అధికారికంగా బార్లలో, రిటైల్ షాపుల్లో ధరల వ్యత్యాసాలను తగ్గించేందుకు కొన్ని బ్రాండ్లపై ?10 పెంచిన ప్పటికీ, సీసాపై ముద్రించిన కొత్త ఎమ్మార్పీ రేటు కంటే అదనంగా ఒక్క రూపాయి కూడా ఎక్కువ తీసుకోకూడదు అన్నా నిబంధనలు ఇక్కడ అమలు జరగడం లేదు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం



చేసుకొని పలాస జంట పట్టణాల్లో మద్యము అక్రమ అమ్మకాలు పై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

## జాతీయ భావాలతో దేశభక్తులను తీర్చిదిద్దే సంస్థ

- ఏబీవీపీ: అలివేలి రాజు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 09**జాతీయ విద్యార్థి దినోత్సవం మరియు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏ బి వి పి 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, భారీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలి రాజు మాట్లాడుతూ, 1949 జూలై 9న స్థాపించబడిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ, జాతీయ చైతన్యం, విద్యా సంస్కరణలు, సమాజ సేవలో నిరంతరం కృషి చేస్తోందన్నారు.1975లో విధించిన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఏబీవీపీ కార్యకర్తలు ధైర్యంగా పోరాడారని, వేలాది మంది విద్యార్థులు అరెస్టులు, నిర్బంధాలను ఎదుర్కొన్నప్పటికీ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో వెనుకడుగు వేయలేదని పేర్కొన్నారు.దేశ సమగ్రతకు సంబంధించిన కీలక అంశాలపై కూడా ఏబీవీపీ ఎప్పటికప్పుడు తన పాత్రను పోషిస్తోందని తెలిపారు. ఈశాన్య భారతదేశాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించే వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన




"చికెన్ నెక్" ప్రాంత భద్రత, జాతీయ ఐక్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందని చెప్పారు. అలాగే జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు దేశ సమగ్రతను బలోపేతం చేసిన చారిత్రక నిర్ణయమని పేర్కొంటూ, ఆ అంశంపై విద్యార్థుల్లో జాతీయ చైతన్యాన్ని పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. విద్యారంగం లో ఫీజుల నియంత్రణ, నాణ్యమైన విద్య, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ సౌకర్యాలు, ఉపాధి అవకాశాల కల్పన వంటి విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. అలాగే రక్తదాన శిబిరాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవలందిస్తోందని చెప్పారు.దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని, విద్యార్థులు వ్యక్తిత్వ వికాసంతో పాటు జాతీయ భావన, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని అలివేలి రాజు పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందించి, దేశం కోసం పాటుపడే దేశభక్తులను తీర్చిదిద్దే లి"మ్యాన్ మేకింగ్ మిషన్"లిగా ఏబీవీపీ పనిచేస్తోందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ అజయ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నాయకులు అరవింద్, దినేష్, గణేష్, అజయ్, జశ్వంత్, కార్తీక్, రిషిక్, ఆదిత్య, రమ్యశ్రీ, పల్లవి, ప్రవళిక, పూర్వ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రారంభం

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం
- హుజురాబాద్ ఏసీపీ మాధవి సీఐ రామకృష్ణ గౌడ్
- మండల విద్యాధికారిణి మంథని హేమలత గ్రామ సర్పంచ్ మధుసూదన్ ఉపసర్పంచ్ రాజు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ స్రవంతి

**జమ్మికుంట జూలై 9 ( ప్రజావాణి)**జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో 2026--2027 విద్యా సంవత్సరంనుంచి తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ప్రీ-ప్రైమరీ పాఠశాల నేడు ఘనంగా ప్రారంభమైందిఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హాజరైనారుఅతిథులుగా హుజురాబాద్ ఏసీపీ మాధవి సీఐ రామకృష్ణ గౌడ్ మండల విద్యాధికారిణి మంథని హేమలత గ్రామ సర్పంచ్ మధుసూదన్ ఉపసర్పంచ్ రాజు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ స్రవంతి పాల్గొన్నారుఅతిథులు ప్రీ-ప్రైమరీ తరగతి గదిని రిబ్బన్ కటింగ్ ద్వారా ప్రారంభించి చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం కరీంనగర్ సీపీ గౌష్ ఆలంని ఏసీపీ శ్రీమతి మాధవి ని మండల విద్యాధికారిణి మంథని హేమలత ని శాలువాలు కప్పి, జ్ఞాపికగా





మొక్కలను అందజేసి ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా మండల విద్యాధికారిణి మంథని హేమలత ప్రీ-ప్రైమరీ విద్యార్థులందరికి అక్షరాభ్యాసం చేయించి చిన్నారుల విద్యకు బలమైన పునాది ప్రీ-ప్రైమరీ విద్యేనని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దబ్బెట రవీందర్ సీనియర్ ఉపాధ్యాయులు గుడిమిల్ల బలరాం సంగసాని కుమారి ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయురాలు షైనీ శైలజ వి.వి. రేఖ వార్డు సభ్యులువిద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం...

- పాల్గొన్న కేంద్ర మంత్రి జెపి నడ్డా.. భువనగిరి ఎంపీ చామల

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 09** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) అభివృద్ధి మరియు వివిధ పనుల పురోగతి పై గురువారం రోజు కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ , రసాయనాలు , ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ముఖ్య అతిథ్యత్వం లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం , పనుల పరిశీలన జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని స్థానిక అంశాలపై చర్చించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి , ఎయిమ్స్



కమిటీ సభ్యులు , రాజ్య సభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ , డి.కె. అరుణ , ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ అమిత అగర్వాల్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి ఎయిమ్స్ లోని వివిధ విభాగాలు , అందుతున్న వైద్య సేవలు , నిర్మాణంలో ఉన్న భవనాల పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఎంపీ చామల మాట్లాడుతూ , తెలంగాణ ప్రజలకు అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను త్వరితగతిన పూర్తి స్థాయిలో అందు బాటులోకి తీసుకు రావడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో మౌలిక సదు పాయాల కల్పన , అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటు , వైద్య సిబ్బంది , విద్యార్థులకు అవసరమైన వసతులపై అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం , స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో బీబీనగర్ ఎయిమ్స్‌ను దేశంలోనే ఒక ఆదర్శ వంతమైన వైద్య సంస్థగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ , ఎయిమ్స్ ఉన్నతా ధికారులు ,వైద్యులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల బొగ్గు బ్లాక్ కేటాయింపు అభినందనీయం

- మరిన్ని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలి.
- కేంద్ర బొగ్గు శాఖ మంత్రికి ఐఎన్టియుసి యూనియన్ వినతి.

**గోదావరిఖని, మన సమగ్ర ప్రజావాణి జూలై 9**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సింగరేణి సంస్థకు తాడిచెర్ల టు బొగ్గు బ్లాక్ కేటాయించినందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.యూనియన్ ప్రధాన కార్యదర్శి డా.బి. జనక్ ప్రసాద్ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రికి లేఖ రాసి,సింగరేణి భవిష్యత్ అభివృద్ధి,బొగ్గు ఉత్పత్తి పెంపు,సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక ఉపాధి భద్రత దృష్ట్యా మరిన్ని బొగ్గు బ్లాక్‌లను కూడా సింగరేణికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మణుగూరు డిప్ సైడ్ పీకేఓసీ,కొత్తగూడెం బ్లాక్ త్రి సత్తుపల్లి బ్లాక్ టు,చెన్నూర్ సౌత్,వెంకటాపూర్ టు, చిటగూడ,వెంకటాపూర్, శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని కోరారు.అలాగే గతంలో ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన కొత్తగూడెం బ్లాక్ త్రి,సత్తుపల్లి బ్లాక్ త్రి లలో ఇప్పటివరకు గనుల తవ్వకాలు ప్రారంభం కాలేదని లేఖలో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో గనులు మరియు ఖనిజాల అభివృద్ధి, నియంత్రణ చట్టం1957లోని నిబంధనల ప్రకారం ఆ బ్లాక్‌లను సింగరేణికి



కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ బొగ్గు బ్లాక్‌లు సింగరేణికి కేటాయిస్తే బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పెరగడంతో పాటు,వేలాది మంది కార్మికుల ఉపాధికి భరోసా కలుగుతుందని, తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధికి ఊతమివ్వడంతో పాటు దేశ ఇంధన భద్రత మరింత బలోపేతం అవుతుందని డా.బి.జనక్ ప్రసాద్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి కోరింది.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ధర్మపురి,త్యాగరాజన్, కాంపెల్లి సమయ్య,జెట్టి శంకర్ రావు,జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, ఏనుగు రవీందర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ దాస్,నాయకులు ల్యాగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



SINGARENI COAL MINES LABOUR UNION (INTUC)
Regd. No. 2064
Affiliated to INTUC & INMF

Dr. D. SANJEEVA REDDY - Ex MP (RS)
President, All India INTUC

B. JANAK PRASAD
Secretary General

Dt: 09-07-2026

To,
The Hon'ble Union Minister of Coal and Mines,
Government of India,
New Delhi.

Respected Sir,

**Subject: Expression of Gratitude for the Allotment of Tadicherla-II Coal Block to SCCL and Request for Allocation of Additional Coal Blocks: Reg.**

We sincerely thank the Ministry of Coal, Government of India, for allotting the Tadicherla-II Coal Block to The Singareni Collieries Company Limited (SCCL). This is a significant step towards strengthening the future growth of SCCL, enhancing coal production, and ensuring long-term employment security for Singareni workers.

In order to meet SCCL's immediate coal requirements and ensure its long-term sustainability, we respectfully request the Government of India to consider allocating the following coal blocks to SCCL:

**1.Manuguru Dip Side PKOC, 2.Koyagudem Block-III, 3.Sathupalli Block-III, 4.Chennur South , 5.Venkatapur-II, 6.Chitaguda ,7.Venkatapur, 8.Sravanpalli**

We further submit that Koyagudem Block-III and Sathupalli Block-III were allotted to private firms through auction; however, mining operations have not commenced in either of these blocks.

It is understood that the Coal Block Development and Production Agreement (CBDPA) entered into with M/s Auro Coal Pvt. Ltd., the successful bidder for Koyagudem Block-III, was terminated by the Nominated Authority under the Ministry of Coal, Government of India. Further, M/s Avantika Contractors, the successful bidder for Sathupalli Block-III, has reportedly not entered into the required agreement so far.

In view of the above circumstances, we respectfully request the Ministry of Coal to consider allocating Koyagudem Block-III and Sathupalli Block-III to SCCL under the provisions of Sections 11A and 17A(2) of the Mines and Minerals (Development and Regulation) Act, 1957.

The allocation of these coal blocks to SCCL would substantially strengthen its coal production capacity, safeguard employment opportunities for thousands of workers, contribute to the industrial development of Telangana, and support the nation's energy security.

We request your kind consideration and necessary action in this matter.

Thanking you.

Yours faithfully,
(Dr. B. Janak Prasad)

No. 64, Surya Nagar, Post Office Lane, Godavari Khani, Peddapalli Dist. Cell : 9849032888, Email : janakprasad@rediffmail.com

# వేములవాడలో సీజనల్ వ్యాధుల నివారణకే స్పెషల్ డ్రైవ్...!

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.
- కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి బస్టాండ్ వరకు ముమ్మరంగా డ్రైనేజీ పూడికతీత.

**సిరిసిల్ల జిల్లా //వేములవాడ// జులై - 9 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణ మున్సిపల్ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి బస్టాండ్ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మోరిల పూడికతీత పనులను ముమ్మరంగా చేపట్టారు. గురువారం స్థానికంగా జరుగుతున్న ఈ పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ క్షేత్రస్థాయిలో



పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వర్షాల కారణంగా ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయి దోమలు వృద్ధి చెందకుండా, తద్వారా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తుగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలో డ్రైనేజీలు, మోరిలలో నీరు సాఫీగా సాగిపోయేలా పూడికను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని, ప్రజారోగ్య పరిరక్షణకు మున్సిపాలిటీ తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిరుపయోగంగా ఉన్న పాత్రలు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. ?ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జులై 10న జరిగే ఎస్ ఫ్ ఐ మరియు వామపక్ష విద్యార్థి సంఘాల బందును జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా జూలై09:**వికారాబాద్ జిల్లా కేంద్రంలోని (ఎస్ ఏ పి)కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 27 వేల పాఠశాలలను నాలుగువేల కుదించాలని ఆలోచనను ఈ రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని కనీసం ప్రభుత్వ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకుండా ఈ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని గాలికి వదిలేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు ప్రారంభాలకు వెళుతున్నాడని వారు ప్రభుత్వం పై మండిపడ్డారు అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో కనీసం విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్ ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో తెలంగాణ రాష్ట్రం నెలకొందని వారు విమర్శించారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యారంగా



న్ని వ్యాపారాన్ని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని వారన్నారు ఈ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ డీఈవో లెక్చలర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు ఈ రాష్ట్రంలో దాదాపు పదివేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్మెంటు తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన విధంగా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలన్నారు అద్దె భవనంలో కొనసాగుతున్న పాఠశాలలు హాస్టల్స్ గురుకులాల కు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేసి ఆధునిక భవనాలు నిర్మించాలన్నారు పేద విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి ప్రతి గ్రామానికి బస్సులు నడిపి ఉచిత బస్సు పాస్ ఇవ్వాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచి పెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే రిలీస్ చేయాలన్నారు కాంగ్రెస్ విద్యా రంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేసి ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఉచిత ల్యాప్‌టాప్‌లు అందించాలన్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా యూని పామ్స్ నోట్ బుక్స్ అమ్ముతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్ఇ పి 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు లేని ఎడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ప్రత్యక్ష ఉద్యమాల్లో భాగస్వామ్యం చేసి ఈ ప్రభుత్వానికి పెద్ద దింపుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ ఇస్మాయిల్ శివ,అమెర్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎస్ రద్దుకు కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

- 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు పాత పెన్షన్ అమలుకు కృషి
- దుగ్గొండి సోషల్ వెల్ఫేర్ గురుకులంలో ఎమ్మెల్సీ అకస్మిక తనిఖీ



**చెన్నారావుపేట జూలై 9 ప్రజా వాణి** చెన్నారావుపేట మండలంలోని



సోషల్ వెల్ఫేర్ గురుకులాన్ని సందర్శించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల అంకితభావాన్ని కొనియాడారు. 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్, సిపిఎస్ రద్దు, త్వరలోనే పిఆర్‌సి ప్రకటన, హెల్త్ కార్డుల మంజూరుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల భవన సమస్యను



శాశ్వతంగా పరిష్కరిస్తామని చెప్తూ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు-టీఎస్ నేతలు రవీందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, మహేందర్, వెంకన్న, సురేందర్, రవి, రఘు, యాకూబ్ రెడ్డి,ఇన్చార్జి ప్రిన్సిపాల్ గ్లోరీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఎంఓల సమ్మెతో కోట్ల నష్టం

- రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి.
- బీజేపీ నేత మొలుమూరి శ్రీనివాస్.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జులై 09** సింగరేణి సీఎంఓ అధికారుల సమ్మె కారణంగా సంస్థకు ప్రతిరోజు కోట్ల రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లడం అత్యంత ఆందోళనకరమని బీజేపీ ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ పేర్కొన్నారు.గత పది రోజులుగా సింగరేణిలోని అన్ని డివిజన్లలో సీఎంఓ అధికారులు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు.అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సమస్య పరిష్కారానికి చొరవ చూపకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సీఎంఓ అధికారులతో చర్చలు జరిపి వారి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆలస్యం కొనసాగితే సింగరేణికి కలిగే నష్టానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని హెచ్చరించారు.సింగరేణి పరిరక్షణ విషయంలో భారతీయ జనతా పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తోందని, తాడిచర్ల బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి అభివృద్ధి,సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని మొలుమూరి శ్రీనివాస్ స్పష్టం చేశారు.సెంటనరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ దంతుల సురేష్ పాల్గొన్నారు.

# అబాది జమ్మికుంట లో మొక్కలు నాటే కార్యక్రమం

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట జూలై 9 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ఆబాదిలో ప్రతి ఇంటికి చుట్టుపక్కల చాలా కాలి ప్రదేశాలు ఉంటాయి కనుక ప్రతిఒక్కరు భాగస్వాములై వారి వారి ఇంటి



ఆవరణంలో మొక్కలు నాటి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని మన ఇంటి చుట్టూ మొక్కలు నాటడం ద్వారా మన కుటుంబసభ్యులు ఆరోగ్యంగా ఉంటారని అలాగే చుట్టుపక్కల వారికి కూడా ఉపయోగపడేలా కూడా ఉంటుందని వర్షాలు సకాలంలో కురవాలన్న చెట్లు అవసరం అని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి కౌన్సిలర్స్ ఎగిత సుజాత అశోక్ మైస శిరీష రవి,గణేష్,బిక్షపతి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

- రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బద్రి దేవేందర్ పటేల్.





**గోదావరిఖని, మన సమగ్ర ప్రజావాణి జూలై 9.**సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను వెంటనే యాజమాన్యం పరిష్కరించాలని బిజెపి తెలంగాణ కార్మిక సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బద్రి దేవేందర్ పటేల్ డిమాండ్ చేశారు.ఈ మేరకు సింగరేణి సంస్థ రామగుండం అర్జీ టు లో గత పదకొండు రోజులుగా సింగరేణి అధికారులు చేస్తున్న సమ్మెకు దేవేందర్ పటేల్ సంఘీభావం తెలిపారు.ఇందులో వి తిరుపతి,ఎం శ్రీనివాస్,కే లక్ష్మణరావు,పి.రామ్ కిషోర్, పి.సాయి కృష్ణ,జి.ప్రదీప్ లు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. సందర్భంగా దేవేందర్ పటేల్ మాట్లాడుతూ.. సింగరేణి అధికారులు సమ్మె చేస్తున్న యాజమాన్యం ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారి సమస్యలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రతి కార్మికునికి అండగా ఉండడమే తమ ధ్యేయమని అన్నారు.కార్మికులపై యజమాన్యాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చేపూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ క్షత్రియ సమాజ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించిన

- అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్

**ఆర్మూర్ టౌన్, జూలై 09(మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ క్షత్రియ సమాజ్ లో ఇటీవల నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు ఘటడి ఆనంద్, డీకే రాజేష్ లకు మున్సిపల్ మాజీ చైర్మన్, అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ శాలువలతో ఘనంగా



సన్మానించారు. పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిరంలో గురువారం సన్మానించారు. నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులను అయ్యప్ప శ్రీనివాస్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ చేపూర్ గణేష్, సభ్యులు షేర్ ఒడ్డెన్న, చేపూర్ ధనుంజయ్, అలిశెట్టి నరేష్, వజ్ర వడ్డెన్న, గంగా సింగ్, సన్నీ, క్షత్రియ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ సమాచారంపై పౌరసరఫరాల అధికారిపై కార్యకర్త అసంతృప్తి


GOVERNMENT OF TELANGANA
CIVIL SUPPLY DEPARTMENT
Lr. No.CS3/119/2026
Office Of the Collector(cs) Peddapalli
Accordingly, the information is furnished.
District Civil Supplies Officer Peddapalli

**మంథని నియోజక వర్గం ప్రతినిధి, జూలై 9, ప్రజావాణి:** పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన ఆర్టీఐ చట్టం కార్యకర్త, సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తాను సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ) కింద కోరిన సమాచారాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్ ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 2(జె)(2) ప్రకారం ధ్రువీకరణ లేకుండా పంపించారని ఆరోపించారు. సమాచారంపై అధికారి సంతకం మాత్రమే ఉండి, కార్యాలయ ముద్ర (స్టాంప్) లేకపోవడంతో ఆ సమాచార ప్రామాణికతపై సందేహాలు వ్యక్తం చేశారు. ఒక ప్రభుత్వ అధికారి ఆర్టీఐ చట్టం కింద ఇచ్చే సమాచారంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని, జిల్లా పౌరసరఫరాల అధికారికి ఆర్టీఐ చట్టంపై సరైన అవగాహన ఉందా అని ప్రశ్నిస్తూ బొబ్బిలి సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. బొబ్బిలి సత్యనారాయణ చేసిన ఆరోపణల పై జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్ ను ఫోన్లో సంప్రదించగా తాము నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని ఫైల్లో వచ్చినవన్నీ సంతకాలు చేసి పంపిస్తామని క్రింది సెక్షన్లో పొరపాటు జరిగి ఉంటుందని వారు కార్యాలయానికి వచ్చి స్టాంపు వేయించుకోవచ్చునని తెలిపారు.

# జమ్మికుంట పట్టణంలో సినీ నటుడు సుమంత్ ప్రభాస్ కి ఘన స్వాగతం

- పలికిన పట్టణ అధ్యక్షురాలుపూదరి రేణుక శివకుమార్ గౌడ్



**జమ్మికుంట జులై 9 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలో జరిగిన వివాహ వేడుకలకు విచ్చేసిన గోదావరి సినిమా హీరో సుమంత్ ప్రభాస్ ని పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఆత్మీయంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ స్వాగతం పలికారుసినీ రంగంలో మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు మరియు శు భాకాంక్షలు తెలియజేశారుఈ ఆత్మీయ కలయిక వివాహ వేడుకకు మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సినీ నటుడు సుమంత్ ప్రభాస్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు

# గృహప్రవేశ మహోత్సవానికి హాజరైన సర్పంచ్ యాట సుధాకర్



**చెన్నారావుపేట జూలై 09 ప్రజావాణి** మండలంలోని జల్లి గ్రామంలో జరుపుల స్వామి–అనిత దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ మెరుగు బాబు, బిఆర్ఎస్ యువ నాయకుడు కొర్ర మోహన్ తదితరులు విచ్చేసి గృహస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబానికి ఆయురారోగ్యాలు కలగాలని దీవించారు.

# బార్ అసోసియేషన్‌కు రూ.5 లక్షల ప్రొసీడింగ్స్ అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...!

- త్వరలో మరో రూ.5 లక్షలు మంజూరు చేస్తానని హామీ.
- ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞతలు తెలిపిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యవర్గం, న్యాయవాదులు.

**//వేములవాడ// జులై - 9 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహ స్వామి.** వేములవాడ బార్ అసోసియేషన్ బార్ హాల్ నిర్మాణం కోసం మంజూరైన రూ.5 లక్షల ప్రొసీడింగ్స్ కాపీని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ పిట్టల మనోహర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా బార్ హాల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయడానికి అదనంగా మరో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అవసరమని బార్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వ విప్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆది శ్రీనివాస్, త్వరలోనే మరో రూ.5 లక్షలు కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ విప్ అందించిన సహకారానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదనంగా మరో రూ.5 లక్షలు మంజూరైతే బార్ హాల్ నిర్మాణ పనులు మరింత వేగవంతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైవే బ్రిడ్జి నిర్మించాలని రాస్తారోకో ధర్నా




**సంగారెడ్డి ప్రతినిధి ప్రజావాణి జులై 09** సదాశివపేట నుండి నిజంపూర్ వెళ్లే మార్గంలో హైవే బైపాస్ వద్ద బ్రిడ్జ్ నిర్మంచాలని కోరుతూ రాస్తారోకో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం పోలీస్ అధికారులు సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పడం తో ధర్నాను విరమించారు.ఆదివారం నాడు సాయంత్రం బైపాస్ హైవే పక్కన తన వాహనాన్ని నిలబెట్టుకొని ఉన్న మండలంలోని ముబారక్ పూర్ కు చెందిన రంజాన్ రమేష్ ను ఆ కారణంగా ట్రక్కు బుద్ధితే అక్కడికక్కడే మరణించినాడు గతంలో కూడా ఈ హైవే దాటుతున్న సందర్భంగా కొంతమంది మృత్యువాత పడ్డారు పాలకులు ఇక్కడి ప్రజలను ఓటర్లుగానే చూస్తున్నారు తప్ప ఇక్కడి ప్రజల సమస్యలు పాలకులకు పట్టడం లేదు ప్రజల రక్తం ఏరులై పారుతున్న పాలకులకు కనికరం లేదు ఈ రహదారి దాటుతూ వెళుతున్న గ్రామాలు ముబారక్ పూర్,వెల్టూర్,నిజాంపూర్, కొల్కూర్,పొట్టి పల్లి, మాచిరెడ్డిపల్లి ప్రజలు రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకోవాల్సి వస్తుంది . ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని భయాందోళనలో ప్రజలు ఉంటున్నారు ఇప్పటికైనా ప్రజల బాధలు రోదనలను అర్థం చేసుకొని సదాశివ పేట్ నుండి నిజాంపూర్ వెళ్లే రహదారిలో హైవే బ్రిడ్జ్ ను ఏర్పాటు చేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు

# ఘనంగా చెంగిచెర్లలో విలేజ్ టీ స్టాల్ ప్రారంభోత్సవం

- పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్
- షాపు నిర్వాహకులకు శుభాకాంక్షలు






**మేడిపల్లి జులై 09( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్లలో విలేజ్ టీ స్టాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ పాల్గొని టీ స్టాల్ యాజమానులు బానోతు నరేందర్ నాయక్, ఏ.శ్రీకాంత్ కు వారి కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.వినియోగదారులకు రుచికరమైన టీ ని అందించి వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందాలని,వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రాజు నాయక్,రావిఫడ్ తండా సర్పంచ్ శంకర్ నాయక్,అనిల్ నాయక్, సిద్దు,నాయకులు,బంధు మిత్రులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# షాబాద్ మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య
- గ్రంథాల సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి
- గ్రామ సర్పంచ్ సుధాకర్ రెడ్డి



**షాబాద్.// జూలై 09 ( ప్రజావాణి)**షాబాద్ మండల పరిధిలోని లింరెడ్డి గూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామ పంచాయతీ నూతన కార్యాలయ భవనాన్ని గురువారం జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రజలకు అంకితం చేశారు.అనంతరంసాయిరెడ్డి గూడ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు యాదిరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఈగ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి,ఉప సర్పంచ్ సక్కుబాయి, వార్డు సభ్యులు,పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచుకోవాలి
- గ్రామ పంచాయతీ - సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో మూడేళ్ల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి. జూలై. 9.**గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.గ్రామ పంచాయతీ--సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో మెదక్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శు లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.గ్రామ వనరులను వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలి ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలో ఉన్న సహజ వనరులు, స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

పారిశుద్యానికి అధిక ప్రాధాన్యత

గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చిన ప్రధాన సమస్యలను ప్రతి గ్రామ పంచాయతీ గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి గ్రామ పంచాయతీ రాబోయే మూడు సంవత్సరాల కాలానికి గ్రామ పంచాయతీ--సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (ముసాయిదా) ను రూపొందించుకోవాలని సూచించారు. ప్రణాళిక తయారీలో ప్రధానంగా ఏడు అంశాలపై వివిధ శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించుకోవాలని తెలిపారు.

ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. ఇంటి వద్దనే చెత్తను వేరు చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త సేకరణ సమయంలో తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, తదితరాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో పారవేయాలని తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు.

జీ రామ్ జీ పథకం ద్వారా ఉపాధి కల్పన

జీ రామ్ జీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల పని దినాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అలాగే గ్రామాల్లో మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీఓ భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కేవలం పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విద్యారావ్ జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ,డీపీఓ యాదయ్య,, మిషన్ భగీరథ ఈ.ఈ సంపత్ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్




**చిలుకూరు జూలై 09(ప్రజావాణి):**చిలుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ పద్మావతి భూ దాహానికి అంతులేదు - కోదాడ కాంగ్రెస్ నాయకుల అవినీతికి అంతంలేదు అని అంటూ కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువలు, కొండలు అక్రమ ఆక్రమణలకు గురవుతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.కోదాడ పట్టణంలోని ఎర్రగుంట కాలువలోనూ మట్టి పోసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చెరువుల ఎఫ్‌టీఎల్ (ఎఫ్టిఎల్), శిఖం భూములు, కాలువలు, బండ్లు మట్టిమాఫియా చేతుల్లో పడుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కోదాడ--సూర్యాపేట ప్రధాన రహదారిపై పెట్రోల్ బంకు సమీపంలోని దాదాపు 2,000 గజాల ప్రభుత్వ చెరువు స్థలం, సుమారు రూ.20 కోట్ల విలువైన భూమి, బహిరంగంగా ఆక్రమణకు గురవుతోందని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ, మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం అధికార వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.కోదాడ మున్సిపాలిటీ 32వ వార్డు యాదవ్ నగర్‌లో మున్సిపల్ ప్రభుత్వ స్థలంలో ఒక్క రాత్రిలో డబ్బా కొట్టు వెలిసిందని, స్థానికుల ఆరోపణల ప్రకారం అధికార పార్టీ నాయకుల అండతోనే ఈ ఆక్రమణ జరిగిందని తెలిపారు. ప్రభుత్వ భూముల రికార్డులు ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు..అలాగే రహదారి పనుల పేరుతో కొండలను అక్రమంగా తవ్వి సహజ వనరులను దోచుకుంటున్నారని, ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ, సీనరేజ్ ఆదాయాన్ని తప్పుడు పత్రాలతో మళ్లిస్తున్నారని ఆరోపించారు. మైనింగ్ మాఫియా బహిరంగంగా దోపిడీ చేస్తున్నా సంబంధిత శాఖలు స్పందించడం లేదని అన్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పద్మావతి చేస్తున అవినీతిని నేను ప్రశ్నిస్తున్నందుకు నాపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని పేర్కొంటూ, ప్రజల ఆస్తులను కాపాడేందుకు చివరి వరకు పోరాడతానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలతో తాగునీరు, మురుగునీటి వ్యవస్థ, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అభివృద్ధి కంటే భూకబ్జాలు, మట్టిమాఫియా కార్యకలాపాలే పెరిగాయని ఆరోపించారు. ఎమ్మెల్యే పద్మావతి అండతో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయనే తీవ్రమైన ఆరోపణలు ప్రజల నుంచి, పత్రికల నుంచి వినిపిస్తున్నాయని పేర్కొన్నారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావం పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో వరి సాగు చేయ వద్దు
- తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను విస్తృతంగా ప్రోత్సహించాలి

**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జులై 9.**జూలై 15 తర్వాత జలాశయాల నీటి నిల్వల ఆధారంగా పంటలపై రైతులకు మార్గదర్శకాలు మహారాష్ట్ర, కర్ణాటక వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలి సూపర్ ఎల్‌నినోను పంటల వైవిధ్యీకరణకు అవకాశంగా మలుచుకోవాలి వ్యవసాయం, సాగునీరు, వర్షపాతం పరిస్థితులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్ సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో నీటి నిల్వలు, ఖరీఫ్ పంటల ప్రణాళికపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ , ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మిషన్ భగీరథ లిఇంట్రా నాగభూషణం ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జూలై 9 నాటికి రాష్ట్రంలో 15 శాతం వర్షపాతం లోటు నమోదైందన్నారు. 14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 19 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు.కృష్ణా బేసిన్‌లో గతేడాదితో పోలిస్తే నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, ఇప్పటివరకు ఎగువ రాష్ట్రాల నుంచి ఎలాంటి ప్రవాహం రాలేదన్నారు.ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో తాగునీటికి మాత్రమే సరిపడా నీరు అందుబాటులో ఉందన్నారు. గోదావరి బేసిన్‌లోని ఎస్సారెస్పీ, నిజాంసాగర్,సింగూరు,కడెం,ఎల్లంపల్లి ప్రాజెక్టులకు ఇప్పటివరకు వరద రాలేదని,వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాల అవకాశాలు లేవని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు. నిపుణుల అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో ఆగస్టులో మాత్రమే సాధారణానికి సమీపంలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జూలైలో 25 శాతం, ఆగస్టులో 9 శాతం, సెప్టెంబరులో 42 శాతం, అక్టోబరులో 55 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వచ్చే వరదలపైనే కృష్ణా, గోదావరి ప్రాజెక్టులు నిండే పరిస్థితి ఆధారపడిఉందని, ఆ అవకాశాలు కూడా పరిమితంగానే ఉన్నాయని తెలిపారు.గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో సాగునీటి విడుదలకు ప్రణాళికలు లేవని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని మంత్రి ఆదేశించారు.దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల పరిధిలో సాధ్యమైన మేరకు నీటిని తరలించి చెరువులు, కుంటలు నింపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేయవద్దని స్పష్టమైన సందేశం ఇవ్వాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. రైతు వేదికలు, ప్యాక్స్‌ల ద్వారా రైతులకు నీటి లభ్యత, వర్షపాతం అంచనాలపై విస్తృత అవగాహన కల్పించాలని,ప్రతి రైతు వాస్తవ పరిస్థితులను తెలుసుకుని పంటలు సాగు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం, జలాశయాల్లో నీటి కొరతపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, వాతావరణం, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజాప్రతినిధులు, రైతులకు సమాచారం అందించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వరద పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద వస్తే వెంటనే నీటిని ఎత్తిపోసేలా పంపింగ్ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని, అప్పటివరకు అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో పరిస్థితి వాస్తవమని, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలని అన్నారు. రాష్ట్రంలో 132 లక్షల ఎకరాల సాగు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 55 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందన్నారు. జిల్లాలోని నీటి వనరుల పరిస్థితిని పరిశీలించి పంటల వైవిధ్యీకరణను విస్తృతంగా ప్రోత్సహించాలని, ఆయిల్‌పామ్, ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమకు అనుకూల పంటలు, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో.. జిల్లాలోని నీటి లభ్యత, పంటల సాగు పరిస్థితులను సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అనుపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం...!

- కూలీల ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.
- గాయపడిన వారిని వేములవాడ ప్రభుత్వ అసుపత్రికి తరలింపు.
- క్షతగాత్రులను పరమర్శించిన ఎమ్మెల్యే అది శ్రీనివాస్.
- పూర్తి వివరాలు తెలియాల్సింది.





**//వేములవాడ// జులై - 9 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ అర్బన్ మండలం అనుపురం సమీపంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిరిసిల్ల నుండి కరీంనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు కూలీలతో వెళ్తున్న ఆటోను వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొట్టినట్లు ప్రాథమిక సమాచారం. ఈ ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి చెందినట్లు సమాచారం. మృతులు బీహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలుగా తెలిసింది.ప్రమాదంలో పలువురు గాయపడగా, వారిని వెంటనే వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పరామర్శించిన ఎమ్మెల్యే అదిశ్రీనివాస్

అనుపురం వద్ద జరిగిన ప్రమాదం సమాచారం అందుకున్న వేములవాడ ఎమ్మెల్యే అదిశ్రీనివాస్ హుటాహుటిన అసువత్రికి చేరుకొని క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఘటనకు సంబదించిన వివరాలు ఇంకా వెల్లడి కాలేదు.ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూసుకోవాలి

- షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి



**షాబాద్, జూలై 09( ప్రజావాణి):** షాబాద్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఎలతో ఆయన గురువారం సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్ఐఆర్ లో ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉంటే, ఎక్కడ ఉంచాలో, ఎక్కడ తీసివేయాలో వాళ్ల నిర్ణయం ప్రకారం చేయాలన్నారు. చనిపోయిన వారి ఓట్లు ఉంటే వారి పేర్లను జాబితాలో నుంచి తీసివేయించాలని చెప్పారు. బీఎల్ఎలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఫారాలు అందించేలా చూడాలన్నారు. అన్ని గ్రామాల్లో బీఎల్ఎలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని, ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ కార్యక్రమ ఇంచార్జి రాంబాబు యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగరావు, మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, పార్టీ నాయకులు రాజేందర్ రెడ్డి, పాండు, భూపాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ సైబర్ గేమింగ్ అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలి

- శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలనిఘా అత్యంత కీలకం కరీంనగర్ సీపీ గౌష్ ఆలం
- హుజురాబాద్ డివిజన్ ప రిధిలో 21 నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్
- కమిషనరేట్ వ్యాప్తంగా మరో 700 కెమెరాల ఏర్పాటు లక్ష్యం
- రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే రహవీర్ పథకం ద్వారా రూ.25 వేల బహుమతి





**జమ్మికుంట జూలై 9 (ప్రజావాణి)**శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ఆలంఐపీఎస్.పేర్కొన్నారుహుజురాబాద్ డివిజన్ పరిధిలోని సైదాబాద్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను, కొరపల్లి గ్రామంలోని 05 సీసీ కెమెరాలను ఆయన గురువారంప్రారంభించారుఅనంతరం జమ్మికుంట పట్టణ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు సీపీ జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా జమ్మికుంటలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ప్రజలతో ఏర్పాటు చేసిన విస్తృత అవగాహన సదస్సులో సీపీ పాల్గొని ప్రసంగించారుఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడినముఖ్యాంశాలుసీసీటీవీల విస్తరణ ప్రతి గ్రామం, పట్టణం మరియు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి మూలను సీసీటీవీ నిఘా నీడలోకి తీసుకురావడమే పోలీసుల ముఖ్య ఉద్దేశం. రాబోయే రోజుల్లో కమిషనరేట్ పరిధిలో మరో 700 కొత్త కెమెరాలను అమర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నాంసైబర్ నేరాలు ఆన్‌లైన్ గేమింగ్ ముప్పు ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా చిన్న పిల్లలు యువత ఆన్‌లైన్ గేమింగ్ బారిన పడి డబ్బులు నష్టపోవడమే కాకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కరీంనగర్ జిల్లాలోనూ ఇలాంటి ఘటనలు వెలుగుచూస్తున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలిమత్తు పదార్థాల నిర్మూలనయువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో వీటి సరఫరా లేదా వాడకంపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 'డయల్ 100' కు సమాచారం అందించాలి. యువత మత్తుకు బానిస కాకుండా క్రీడలపై దృష్టి సారించాలిరోడ్డు భద్రత రహవీర్ పథకంవాహనదారులు ప్రయాణికులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి వారి ప్రాణాలు కాపాడే వారికి ప్రభుత్వంరహవీర్ పథకంకింద రూ. 25,000 నగదు పురస్కారం అందిస్తుంది. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలిసీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన సైదాబాద్ సర్పంచ్ రాజారామ్, కొరపల్లి సర్పంచ్ మధుసూదన్ స్థానిక ప్రజాప్రతినిధులకు గ్రామ ప్రజలకు సీపీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ వెంకట్, ఎస్సైలు ఆవుల తిరుపతి, స్వాతి, క్రాంతిలతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంబంధాల అధికారి (PRO),
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్.

# మతం మార్చుకోవాలని ఒత్తిడి.. రూ. 20 లక్షల మోసం

- ఘట్‌కేసర్ దంపతుల ఆత్మహత్య కేసులో విస్తుపోయే నిజాలు!

**చెన్నారావుపేట జూలై 09 ప్రజావాణి :**చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన దంపతులు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న కేసులో పక్కింటి వారే కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.రవికుమార్, శిరీషలను మతం మారాలంటూ పక్కింటి వెంకట్, ప్రమీల దంపతులు తీవ్రంగా వేధించినట్లు పోలీసుల విచారణలో తేలింది. నగలు తాకట్టు పెట్టించి.. మతం మారకపోవడంతో రెడీమిక్స్ వ్యాపారం పేరుతో శిరీష నగలను తాకట్టు పెట్టించి రూ. 20 లక్షలు వసూలు చేసి మోసం చేశారు. మృతుల కుమారులు సుశాంత్, విద్వాన్స్‌లను పోలీసులు విచారించగా, ఇంట్లో జరిగిన గొడవలు, ఆర్థిక వేధింపుల వివరాలు వెల్లడయ్యాయి.తీవ్ర మనస్తాపంతో జూలై 2న దంపతులు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోగా, నిందితులు వెంకట్, ప్రమీల ఇళ్లకు తాళాలు వేసి పరారయ్యారు.

# పలాస కేంద్రంగా పేదల బియ్యం అక్రమ అమ్మకాలు ?

- రెవిన్యూ అధికారుల అండతో సర్కార్ బియ్యము అక్రం అమ్మకాలు ..
- సూరీడు అండతోనే పేదల బియ్యం అమ్మకాలు జరుగుతున్నాయి.
- మధ్య వర్తకులు పేదల బియ్యం అక్రమ అమ్మకాలు
- పట్టించుకొని జిల్లా అధికారులు.
- మిల్లులపై కానరాని పర్యవేక్షణ అధికారులు
- కోట్ల రూపాయల అక్రమ రేషన్ బియ్యం బిజినెస్ సాగుతుంది.










**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వము పేద బడుగు వర్గాలకు చెందిన వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న రేషన్ బియ్యము పేద మధ్యతరగతి వర్గాలకు మేలు కోసము ఇస్తున్న బియ్యము పక్క దారి లోకి పోతున్నాయి..ఇక్కడ రెవెన్యూ అధికారులు అండతో ఇక్కడ ఓ మిల్లర్ అయినా మరో సూర్యుడి చేతుల్లో. పేదల బియ్యము పక్క దారి లోకి పోతున్నాయి అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఉద్దానం లో నీ రేషన్ బియ్యం అక్రమ అమ్మకాలు జరుగుట న్నాయిడీలర్లు వద్ద పేదల బియ్యం అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని ఇక్కడ చర్చ జరుగుతుంది. పలాసలోని కొందరు మిల్లులు.యజమానులు సిండికేట్ గా ఏర్పడి పేదలు బియ్యము అక్రమంగా దారి మళ్ళాయి అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. దళారులు సహకారము తో పేదల బియ్యం అక్రమంగా కొని మరో కొత్త అర్థిక కొనుగోలకు పాల్పడుతున్నాడని ఇక్కడ చర్చ జరుగుతుంది.. ఇక్కడ అక్రమంగా జరుగుతున్న రేషన్ బియ్యము దందా సాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి..

# పాలేరు నుండి 'రైతు ఆశీర్వాద సభ'కు భారీగా తరలిరావాలి...!

- తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** చింతకాని మండలం జగన్నాథపురం వద్ద శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న 'రైతు ఆశీర్వాద సభ'ను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్ర రైతాంగానికి రూ. 9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ చారిత్రాత్మక సభకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు.కావున మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పాలేరు పరిధిలోని ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలు, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్థాయిలో సమన్వయం చేసుకొని ప్రజలను, రైతులను భారీ సంఖ్యలో సభా వేదికకు తరలించి సభను జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గరుడ పురాణాన్ని ఇంట్లో ఉంచుకోవచ్చా? మరణానంతరం మాత్రమే చదవాలా? నిజమెంత?

అష్టాదశ పురాణాల్లో గరుడ పురాణానికి ఎంతో ప్రత్యేకత ఉంది. శ్రీమహావిష్ణువు తన వాహనమైన గరుత్మంతునికి బోధించిన వైష్ణవ పురాణమే గరుడ పురాణం. ఇందులో మొత్తం 18,000 శ్లోకాలు ఉన్నాయి. మనిషి పుట్టినప్పటి నుంచి మరణించే వరకు చేయాల్సిన కర్మలు, ఆచారాల గురించి ఇందులో వివరించబడింది. గరుడ పురాణం ఎక్కువగా మరణానంతర విషయాలకు సంబంధించిన సమాచారాన్ని కలిగి ఉండడం చేత మిగిలిన పురాణాల మాదిరిగా ఈ పురాణాన్ని ఇంట్లో ఉంచుకోవచ్చా అనే సందేహం చాలా మందికి ఉంటుంది. ఈ అంశంపై మరింత సమగ్రంగా తెలుసుకోవాలంటే ఈ కథనాన్ని పూర్తిగా చదవాల్సిందే!



గరుడ పురాణం విశిష్టత

వ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాల్లో గరుడ పురాణం కూడా ఒకటి. ఈ గరుడ పురాణంలో ఒక వ్యక్తి చనిపోయినప్పుడు, తాము చేసిన పనులను బట్టి ఎలాంటి శిక్షలు అనుభవిస్తారో వివరించబడింది. అంతేకాదు మనం పుట్టినప్పటి నుంచి మరణించే వరకు ఏమేమి జరుగుతాయనే పూర్తి వివరాలు గరుడ పురాణంలో ఉన్నాయని పండితులు చెబుతారు. మనం మరణించిన తర్వాత మన ఆత్మ ఎక్కడికి వెళ్తుందనే వివరాలను కూడా పొందుపరిచారు. అసలు గరుడ పురాణం మామూలు వ్యక్తులు చదవచ్చా? చదవాలంటే ఎలాంటి నియమాలు లి? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

గరుత్మంతునికి శ్రీ మహావిష్ణువు బోధించిన గరుడ పురాణం పేరుకు పురాణం అయినప్పటికీ మిగతా పురాణాలు చదివినంత తేలికగా, ఆసక్తిగా గరుడ పురాణం చదవడానికి చాలా మంది ఇష్టపడరు. అందుకు కారణం గరుడ పురాణం పట్ల ప్రచారంలో ఉన్న అపోహాలే అని చెప్పవచ్చు. ఈ పురాణం లోని సందేహాలను తీర్చడానికి శ్రీమహావిష్ణువు చెప్పే సమాధా నాలుగా కనిపిస్తాయి.

మరణానంతరం మాత్రమే చదవాలా?

పురాణాల ప్రకారం, గరుడ పురాణాన్ని కుటుంబ సభ్యుల మరణం తర్వాత మాత్రమే పారాయణ చేస్తారు. చనిపోయిన వారి ఆత్మ 13 రోజుల పాటు ఇంట్లో ఉంటుందని నమ్ముతారు. అందుకే ఈ సమయంలో గరుడ పురాణం చదవం వల్ల చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని, మోక్షం లభిస్తుందని పండితులు చెబుతారు.

గరుడ పురాణంలోని ముఖ్యాంశాలు

గరుడ పురాణంలో మరణించిన వ్యక్తి దేహాన్ని వదిలిన తరువాత ఆత్మ ప్రయాణం ఎలా సాగుతుంది? ఆ సమయంలో జీవికి ఎదురయ్యే పరిస్థితులు ఈ పురాణంలో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. ఈ కారణంగా కొన్ని ప్రాంతాల్లో, కొన్ని కుటుంబాల్లో శ్రాద్ధ సమయాల్లో గరుడ పురాణం చదవడం ఆనవాయతీగా వస్తోంది.

మరణించిన వారికి ఉత్తమ గతులు

ఇంట్లో ఎవరైనా మరణించిన సందర్భాల్లో గరుడ పురాణం చదవడం వల్ల చనిపోయిన తమ కుటుంబ సభ్యులకు ఉత్తమగతులు కల్పించడానికి ఎలాంటి ఆచార వ్యవహారాలు పాటించాలి? ఎలాంటి విధులు నిర్వహించాలి అనే విషయాల గురించి తెలుసుకునే అవకాశం కలుగుతుంది. నిజానికి ఈ విషయాలన్నీ ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసినవే!

మరుగున పడుతున్న నిజాలు

ప్రస్తుత కాలంలో ఎవరైనా చనిపోయినప్పుడు గరుడపురాణం చదవాలనే విషయం మరుగున పడిపోయింది. ఎందుకు వచ్చిందో, ఎలా వచ్చిందో తెలియదు కానీ, గరుడ పురాణం చదవడం వలన ఎవరైనా మరణిస్తారేమో అనే సందేహం ప్రచారంలోకి వచ్చింది. ఈ కారణంగానే గరుడ పురాణం ఇంట్లో ఉంచుకోవడం అశుభం అనే భావన ప్రతి ఒక్కరిలో పెరిగి పోయింది. అందుకే ఎంతో గొప్పదైన గరుడ పురాణం ఎవరి ఇంట్లో కనిపించకుండా పోయింది. ఎవరి నోటా వినిపించకుండా పోయింది.

పండితులు ఏమి చెబుతున్నారు?

పరలోకంలో ఆత్మగా జీవుడు కొనసాగించే యాత్ర గురించి అందరికీ తెలియాలనే ఉద్దేశంతోనే వ్యాసభగవానుడు రచించిన పురాణం కాబట్టి నిస్సందేహంగా ఈ పురాణాన్ని అందరూ ఇంట్లో ఉంచుకుని చదువుకోవచ్చని పండితులు చెబుతున్నారు.

గరుడ పురాణం నిషేధించిన కర్మలు

కొన్ని విషయాలను పాపాలని గరుడ పురాణం చెబుతోంది. అవి బ్రహ్మహత్య, శిశుహత్య, గో హత్య, స్త్రీ హత్యల వంటివి. అలాగే రహస్యంగా పాపపు పని చేసేవారు, గురువులు, పండితులు, దేవతలు, స్త్రీ, శిశు ధనం హరించేవారు కూడా నరకంలో శిక్షలను అనుభవించక తప్పదంటుంది. అలాగే పుణ్యతీర్థాలను, సజ్జనులను, సత్కర్ములను, గురువులను, దేవతలను నిందించేవారు యమలోకంలో దక్షిణపు మార్గాన నడవాల్సి ఉంటుందట.

భయంకర పాపాలు ఇవే!

పురాణాలను, వేదాలను, మీమాంస, న్యాయశాస్త్రాలను, వేదాంత శాస్త్రాలను దూషించేవారు, ఇతరులు సంతోషంగా ఉంటే దుఃఖించేవారు, ఎదుటివారు దుఃఖిస్తుంటే ఆనందించేవారు, చెడుమాటలు పలికేవారు కూడా దుర్గతుల పాలు కాక తప్పదు. పెద్దల

# ఎప్పుడూ ఉరుకులు, పరుగులేనా? - తల్లిదండ్రులకూ "వ్యక్తిగత సమయం" ముఖ్యమే!



ఇంట్లో అవసరాల కోసం పరుగులు, ఉద్యోగం కోసం ఉరుకులు, పిల్లల భవిష్యత్తు కోసం వ్యూహాలు.. తల్లిదండ్రులైన వారంతా రోజంతా ఇలాగే గడుపుతున్నారు. మరి, మీ ఆరోగ్యం, ఆనందం గురించి కాసేపైనా ఆలోచిస్తున్నారా? ఈ క్రమంలో రోజులో మీ కోసం అంటూ కొంత సమయం కేటాయించుకోవాలంటున్నారు నిపుణులు. ఇలా వ్యక్తిగత సమయం ఎందుకు అవసరమో ఇప్పుడు తెలుసుకుందాం!

కుటుంబ అవసరాలతో రోజంతా సతమతమయ్యే తల్లిదండ్రులు తమకంటూ కాస్త వ్యక్తిగత సమయాన్ని కేటాయించుకోవడమే మర్చిపోతున్నారు. అయితే, వారి వ్యక్తిగత సమయం తల్లిదండ్రులకు ఒత్తిడి నుంచి కోలుకోవడానికి సహాయపడుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. తమ కోసం కొంత సమయాన్ని కేటాయించుకునే తల్లిదండ్రులు అదే రోజున మంచి అనుభూతిని పొందుతారని, ఒత్తిడికి దూరంగా, ఆరోగ్యంగా కనిపిస్తారని వాఅఎశీఅ ఖీత్తుంవతీ ఖఅఱఙవతీంఱఎలో సామాజిక సంబంధాల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ థెరస్సా పౌలీ చెబుతున్నారు.వ్యక్తిగత సమయం ఎందుకు ముఖ్యం : పిల్లల పెంపకం తరచూ తల్లిదండ్రుల వ్యక్తిగత అవసరాల్ని చివరి స్థానంలో ఉంచుతుందని అమెరికాలో జరిపిన ఓ అధ్యయనంలో తేలింది. ఇందులో 40 ఏళ్ల వయసున్న దాదాపు 318 మంది పాల్గొన్నారు. తమ కోసం తాము సమయాన్ని కేటాయించుకున్నారా? లేదా? అనే దానితో పాటు, తమ భావోద్వేగాలను ప్రతిరోజూ సాయంత్రం తెలియజేసేవారు. వాటిలో సంతోషం, ప్రశాంతత, సంతృప్తి వంటి సానుకూల భావాలతో పాటు కోపం, నిరాశ, విచారం, ఆందోళన వంటి ప్రతికూల భావాలూ ఉన్నాయట. ఈ అధ్యయనం ఒత్తిడికి సంబంధించిన జీవ సంబంధ సూచికను కూడా కొలిచింది. శరీర ఒత్తిడి ప్రతిస్పందనలో పాలుపంచుకునే కార్టిసాల్ హార్మోన్?ను పరిశోధకులు గమనించారు.మాములుగా కార్టిసాల్ స్థాయిలు ఉదయంపూట ఎక్కువగా ఉండి, రోజంతా క్రమంగా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ తగ్గుదల వేగంగా ఉంటే ఒత్తిడి నుంచి ఆరోగ్యంగా కోలుకోవచ్చని అంటున్నారు. తగ్గుదల నెమ్మదిగా ఉంటే.. అది దీర్ఘకాలిక ఒత్తిడి, అనేక రకాల ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటుందని పేర్కొంటున్నారు. పేరెంట్స్ తమ కోసం సమయాన్ని కేటాయించుకున్నామని చెప్పినప్పుడు ఎక్కువ సానుకూల భావోద్వేగాలను, ఆరోగ్యకరమైన కార్టిసాల్ నమూనాల్నీ కలిగి

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!



నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

### గురువారం పరిహారం!

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

### దక్షిణామూర్తి ఆరాధన

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

### కొబ్బరి చిప్పలో దీపారాధన

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

### గోపూజ

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుయివారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

### దత్త పారాయణ

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

### గురు క్షేత్రాల దర్శనం

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాధుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

### పిల్లలు మాట వినడం లేదా!

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరపున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరపున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శు భాలు పొందవచ్చు.

### ఓం శ్రీ గురుభ్యోనమః!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# వేంకటేశుని నామస్మరణతో 32 వేల సంకీర్తనల- భక్తి సాగరంలో అమృతధారగా అన్నమయ్య జీవితం

బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే!' అంట ఈ చరాచర సృష్టి మొత్తం వ్యాపించి ఉన్నది శ్రీనివాసుడే అని భావించి తన కీర్తనలతో కొండలలో నెలకొన్న కోనేటిరాయుని స్వరాభిషేకం చేసిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుని జయంతి సందర్భంగా ఆ మహనీయుని జీవిత విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.జననంఎందరో మహనీయులు జన్మించిన వైశాఖమాసంలోనే శ్రీ అన్నమాచార్యులు కూడా జన్మించాడు. అన్నమయ్య మే 9, 1408 వ సంవత్సరంలో కడప జిల్లా మండలంలోని తాళ్లపాకలో జన్మించారు.



### అదృశ్య తేజస్సు ప్రసాదించిన దివ్య ఖడ్గం

శ్రీనివాసుని భక్తులైన నారాయణసూరి, లక్కమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో తీవ్ర వ్యధకు గురయ్యారు. ఈ పుణ్య దంపతులు సంతానం కోసం చేయని వ్రతం లేదు. తమకు సంతానం ప్రసాదించమని ఆ దంపతులు వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమల చేరుకొని స్వామి మందిరంలోకి ప్రవేశించారు. గరుడ స్థంభం వద్ద సాష్టాంగపడి మ్రొక్కారు. ఆ సమయంలో వాళ్లకు ఏదో మైకం కమ్మినట్లైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే ఒక తేజస్సు కనిపించి ధగధగ మెరిసే ఖడ్గాన్ని వాళ్ల చేతుల్లో పెట్టి అదృశ్యమైంది. ఆ విధంగా వేంకటేశ్వరస్వామి తన నిజ ఖడ్గమైన నందకాన్ని ఆ పుణ్య దంపతులకు ప్రసాదించాడు. వాళ్లు పరమానందంతో వేంకటపతిని దర్శించి, సంతోషంతో తాళ్లపాకకు తిరిగి వచ్చారు.

### అన్నమయ్య జననం

కొంతకాలానికి లక్కమాంబ గర్భవతి అయింది. వైశాఖ మాసం పౌర్ణమి రోజు విశాఖ నక్షత్రంలో ఆ పుణ్య దంపతులకు అన్నమయ్య జన్మించాడు. ఆ దంపతుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. బాల్యంలో అన్నమయ్య మాటిమాటికీ వెంకన్న పేరు చెబితేనే ఉగ్గుపాలు త్రాగేవాడు. వేంకటపతికి మొక్కమని చెబితేనే మొక్కేవాడు. వేంకటపతి మీద జోల పాడితే నిద్ర పోయేవాడు.

### తిరుమల పయనం

ఊరికే పాటలు పాడుతూ ఉంటే జీవనం ఎలా సాగుతుందని పెద్దలు మందలించిన మీదట పశువుల కోసం గడ్డి కోయడానికి అడవికి వెళ్లిన అన్నమయ్య జీవితం ఆ రోజు నుంచి గొప్ప మలుపు తిరిగింది. వేంకటనాథుని దర్శనం కోసం తిరుమల వెళ్తున్న యాత్రికుల గుంపుతో కలిసి తిరుమల చేరుకున్నాడు.

### శ్రీవారి దివ్య దర్శనం

బంగారు వాకిలి చెంతకు చేరి, దివ్య పాదాలతో, కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

**వివాహం**కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

అన్నమయ్య తిరుమలలో ఉన్నాడని తెలిసి అతని తల్లిదండ్రులు ఇంటికి రమ్మని బ్రతిమాలి తిరిగి తీసుకు వెళ్లారు. తిమ్మక్క, అక్కమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహం చేసుకున్నాడు. తిరిగి తన భార్యలతో కలిసి శ్రీనివాసుని దర్శించినప్పుడు శ్రీవారికి రోజుకొక సంకీర్తన వినిపించాలని నిర్ణయిం చుకుంటాడు. అప్పటి నుంచి అన్నమయ్య శ్రీవారి మీద పుంఖానుపుంఖాలుగా కీర్తనలు రచించగా, అతని శిష్యులు వాటిని గానం చేస్తూ తాళపత్రాలకు ఎక్కించసాగారు.

### రాజాశ్రయం

కొంతకాలం అన్నమయ్య సాళ్వ నరసింగరాయలు ఆస్థానంలో రాజును ఆశ్రయించి ఉన్నాడు. కానీ రాజాశ్రయం తనకు సరైనది కాదని తలచిన అన్నమయ్య తిరుమల చేరాడు. తన శేషజీవితాన్ని స్వామి సన్నిధిలో నిత్యారాధనలో, సంకీర్తనా దీక్షలో గడిపాడు. ఈ దశలో బహుశా ఆధ్యాత్మిక సంకీర్తనలు అధికంగా రచించాడు.

### వేంకటేశ్వరునితో ఐక్యం

95 సంవత్సరాలు జీవించి, వేంకటేశుని సేవలో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న అన్నమయ్య ఫాల్గుణ బహుళ ద్వాదశి నాడు 1503 ఫిబ్రవరి 23 రోజున శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో స్వామిలో ఐక్యమయ్యాడు. ఆ కాలంలో రాగిరేకుల మీద రాసిన తిథుల కారణంగా అన్నమయ్య జనన, మరణ విశేషాలు లోకానికి తెలుస్తున్నాయి. నేటికీ ఏడుకొండలవాడు అన్నమయ్య వంశస్థులు పాడే సుప్రభాతంతో మేల్కొంటాడు. లాలిపాట తో నిద్రపోతాడు. భక్తి మార్గంలో పయనిస్తూ దాదాపు 32 వేల సంకీర్తనలతో శ్రీనివాసునికి స్వరాభిషేకం చేసిన అన్నమయ్య జయంతి ఉత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తారు. ఆ మహనీయుని జన్మదినం రోజు అన్నమయ్య చూపిన భక్తి మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి. ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# సౌరభ్ గంగూలీకి అరుదైన గౌరవం



భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీకి అరుదైన గౌరవం దక్కింది. అతడికి ప్రతిష్ఠాత్మక ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కింది. బుధవారం గంగూలీ తన 54వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేకమైన రోజునే ఆయనకు ఈ గౌరవం దక్కడం విశేషం. కాగా, స్కాట్లాండ్ వేదికగా జులై 8 నుంచి 11 దాకా ఐసీసీ బోర్డు మీటింగ్ జరగనుంది. ఈ సమావేశం ముగిసిన తర్వాత గంగూలీ పేరును అధికారికంగా హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చనున్నారు. ఈ గౌరవం దక్కడంపై గంగూలీ స్పందించాడు. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు కల్పించడం తనకు దక్కిన గొప్ప గౌరవం అని గంగూలీ అన్నాడు. ఇందుకుగానూ ఐసీసీ బోర్డు, ఐసీసీ ఛైర్మన్ జై షాకు థాంక్స్ చెబుతూ ఎక్స్‌లో ఓ పోస్టు చేశాడు. 'నన్ను హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చినందుకు ఐసీసీ, బోర్డు ఛైర్మన్ జై షాకు ధన్యవాదాలు. ఇది నాకు దక్కిన గొప్ప గౌరవం. ఇప్పటివరకు హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కించుకున్న భారతీయులలో నేనూ ఒకడిని కావడం, అలాగే గొప్ప వ్యక్తుల పేర్లతో పాటు నా పేరు కూడా చేరడం ఆనందంగా ఉంది' అని గంగూలీ ఎక్స్ పోస్టులో రాసుకొచ్చాడు.

కాగా, ఈ ఘనత దక్కించుకున్న 12వ భారత క్రికెటర్ గంగూలీ. భారత క్రికెట్‌కు గంగూలీ 2000 నుంచి 2005 మధ్య కెప్టెన్సీగా సేవలు అందించారు. ముఖ్యంగా మ్యాచ్-ఫిక్సింగ్ సంక్షోభం తర్వాత జట్టును పునర్నిర్మించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. గంగూలీ 113 టెస్టుల్లో 7,212 పరుగులు, అలాగే 311 వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లలో 11,363 పరుగులు సాధించాడు. ఇదిలా ఉండగా, సౌరభ్ గంగూలీ పుట్టినరోజు సందర్భంగా 'దాదా: ది సౌరభ్ గంగూలీ స్టోరీ' బయోపిక్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది ఆ సినీ బృందం. బాలీవుడ్ కథా నాయకుడు రాజ్‌కుమార్ రావ్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం వచ్చే ఏడాది మే 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విక్రమాదిత్య దర్శకత్వం వహిస్తుండగా, లవ్ రంజన్, అంకుర్ గార్గ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా చిత్రబృందం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా రిలీజ్ చేసింది. గంగూలీ 'జెర్సీ' మూమెంట్‌ను గుర్తుచేస్తున్నట్లున్న ఈ ఫస్ట్‌లుక్‌కు నెటిజన్లు, గంగూలీ అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. నాట్‌వెస్ట్ ట్రోఫీలో భాగంగా 2002లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ జట్టుపై భారత్ గెలిచినప్పుడు స్టేడియం బాల్కనీలో ఉన్న గంగూలీ తన జెర్సీని విప్పి చేత్తో తిప్పుతూ సంబరాలు చేసుకున్న దృశ్యాన్ని క్రికెట్ అభిమానులు ఇప్పటికీ మరచిపోలేరు. తాజాగా విడుదలైన ఫస్ట్‌లుక్‌లో రాజ్‌కుమార్ రావ్ ఆ ఐకానిక్ మూమెంట్‌ను రీక్రియేట్ చేశారు. భారత క్రికెట్ చరిత్రలో అత్యంత చిరస్మరణీయమైన జ్ఞాపకంగా క్రీడాభిమానుల మదిలో నిలిచిపోయిన ఈ దృశ్యాన్ని గంగూలీ ఇన్‌స్టాలో పంచుకున్నారు. 'అత్యుత్తమ బహుమతి! మీరు నా కవర్ డ్రైవ్ ఆడడం చూడడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను రాజ్‌కుమార్' అనే క్యాప్షన్ పెట్టారు. యువ క్రికెటర్ నుంచి ఇండియాలో అత్యంత ప్రభావవంతమైన కెప్టెన్‌లో ఒకరిగా ఎదిగిన గంగూలీ ప్రయాణాన్ని ఈ సినిమాలో చూపిస్తున్నట్టు చిత్రవర్గాలు తెలిపాయి.

# వైభవ్ సూర్యవంశీపై భారీ అంచనాలు

## నాలుగో టీ20పై టీమిండియా కసరత్తు



భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న టీ20 సిరీస్ ప్రస్తుతం అత్యంత ఉత్కంఠభరితమైన దశకు చేరుకుంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో ఇప్పటికే టీమిండియా 3 మ్యాచ్‌లలో రెండు ఓడిపోగా, ఒక మ్యాచ్ వర్షం వల్ల రద్దయింది. దీనితో సిరీస్‌లో వెనుకబడిన భారత్, తన సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే బ్రిస్టల్‌లో జరగబోయే నాలుగో టీ20 మ్యాచ్‌లో ఖచ్చితంగా గెలిచి తీరాల్సిందే. ఈ చావో రేవో పోరు జట్టుకే కాకుండా, టీమిండియా యువ ఓపెనర్, యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి కూడా అత్యంత కీలకంగా మారింది. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఆశించిన స్థాయిలో ఆరంభం లభించని వైభవ్, తన మూడో మ్యాచ్‌లోనైనా పాత ఐపీఎల్ హిస్టరీని రిపీట్ చేస్తాడా అనే ఆశతో క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తున్నారు. భారత జట్టు మేనేజ్‌మెంట్ ఈ ఇంగ్లాండ్ టూర్‌లో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. ఐర్లాండ్ సిరీస్‌తో పాటు ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టీ20 మ్యాచ్‌లోనూ వరసగా విఫలమైన సీనియర్ ఓపెనర్ సంజూ శాంసన్‌పై వేటు పడింది. యువ హిట్టర్ వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్స్ రావడంతో, రెండో టీ20 మ్యాచ్ ద్వారా అతను అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. అయితే, ఆడిన మొదటి రెండు ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో వైభవ్ వరుసగా 14 పరుగులు, 13 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ అతని బ్యాటింగ్‌లో అగ్రెసివ్ షాట్లు, సిక్సర్లు బాదగల విస్ఫోటక శైలి కనిపించినప్పటికీ, ఆ హిట్టింగ్‌ను పెద్ద ఇన్నింగ్స్‌గా మార్చడంలో అతను విఫలమయ్యాడు. వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన మొదటి రెండు మ్యాచ్‌లలో ఫెయిల్ అయినప్పటికీ, క్రికెట్ పండితులు అతనిపై గట్టి నమ్మకంతో ఉన్నారు. దీనికి కారణం అతని ఐపీఎల్ కెరీర్ లోని ఒక అద్భుతమైన సెంటిమెంట్. వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2025 సీజన్ ద్వారా లీగ్‌లోకి అరంగేట్రం చేశాడు. తన మొదటి ఐపీఎల్ మ్యాచ్‌లోనే 20 బంతుల్లో 34 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. అయితే, రెండో మ్యాచ్‌లో కేవలం 16 పరుగులకే అవుటయ్యాడు. కానీ, తన కెరీర్‌లోని మూడో ఐపీఎల్ మ్యాచ్‌లో వైభవ్ ఏకంగా విశ్వరూపం చూపించాడు. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇంటర్నేషనల్ బౌలర్లను ఉతికేస్తూ, కేవలం 34 బంతుల్లోనే శతకం బాదాడు. మొత్తం 38 బంతుల్లో 11 సిక్సర్ల సాయంతో 101 పరుగులు చేసి ప్రపంచ క్రికెట్‌ను ఒక్కసారిగా తనవైపు తిప్పుకున్నాడు. ఐపీఎల్‌లో జరిగినట్లే ఇప్పుడు ఇంటర్నేషనల్ క్రికెట్‌లో కూడా తన మూడో మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ అదే మ్యాజిక్‌ను రిపీట్ చేస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. వైభవ్‌కు ఒక అద్భుతమైన రికార్డ్ ఉంది; తన చిన్న కెరీర్‌లోనే జట్టుకు అత్యంత అవసరమైన, ప్రెజర్ ఎక్కువగా ఉండే డూ ఆర్ డై మ్యాచ్‌ల్లోనే అతను ఎప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చాడు. ఐపీఎల్ అయినా, అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్ అయినా, లేదా ఇటీవలే జరిగిన ఇండియా-ఎ, శ్రీలంక-ఎ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ అయినా.. వైభవ్ ఎల్లప్పుడూ ఒత్తిడిని జయించి గేమ్ ఛేంజర్ ఇన్నింగ్స్‌లు ఆడాడు.

# టాప్ ఆర్డర్‌లోనే సంజూకు అవకాశాలు ఇవ్వాలి

## మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా టీమ్ సూచన

ఇంగ్లాండ్‌తో బ్రిస్టల్ వేదికగా జరగబోయే నాలుగో టీ20 మ్యాచ్‌కు ముందు భారత జట్టు సెలెక్షన్, బ్యాటింగ్ ఆర్డర్‌పై మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటర్ ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పష్టమైన అభిప్రాయాలను పంచుకున్నారు. స్టార్ ప్లేయర్ సంజూ శాంసన్ పట్ల టీమ్ మేనేజ్‌మెంట్ ప్రవర్తిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. జట్టులో మార్పులు చేయాల్సి వస్తే మొదట సంజూ శాంసన్‌నే పక్కన పెట్టడం లేదా బ్యాటింగ్ ఆర్డర్‌లో కిందకు నెట్టడం ఒక అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేఎల్ రాహుల్ విషయంలో కూడా ఇలాగే చేశారని, ఇప్పుడు సంజూను కూడా అదే విధంగా ట్రీట్ చేయడం ఏమాత్రం కరెక్ట్ కాదని గంభీర్, శ్రేయస్ అయ్యర్ లూప్‌కు ఆకాశ్ చోప్రా సూచించారు. మొదటి టీ20 తర్వాత గత రెండు మ్యాచ్‌లుగా సంజూ శాంసన్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కలేదు. ఓపెనర్లుగా వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మలు బరిలోకి దిగుతుండటంతో సంజూ బెంచ్‌కే పరిమితమయ్యాడు. దీనిపై ఆకాశ్ చోప్రా మాట్లాడుతూ.. "ఒకవేళ మీరు నాలుగో మ్యాచ్‌లో సంజూను జట్టులోకి తెచ్చినా, ప్రస్తుత బ్యాటింగ్ ఆర్డర్ ప్రకారం అతనిని ఎక్కడ ఆడిస్తారు వైభవ్, అభిషేక్ ఓపెనింగ్ చేసి, ఈషాన్ కిషన్ నెంబర్ 3లో, శ్రేయస్ అయ్యర్ నెంబర్ 4లో వస్తే.. కేవలం కుడిచేతి వాటం బ్యాటర్ కావాలనే కారణంతో సంజూ శాంసన్‌ను నెంబర్ 5 పొజిషన్‌లో ఆడించడం సరైన నిర్ణయం కాదు. అసలు ఇందులో సంజూ చేసిన తప్పేంటి జట్టులో ఎవరినైనా తీసేయాలంటే మొదట గుర్తొచ్చేది అతనే, అలాగే బ్యాటింగ్ ఆర్డర్ మార్చాలన్నా బలయ్యేది అతనే. నేను ఎప్పుడు సంజూను ఆడించినా మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా ఆడించను, అతని కోసం ఓపెనింగ్ స్థానాన్ని ఖాళీ చేస్తాను. ఎందుకంటే అతను అక్కడే బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వగలడు" అని స్పష్టం చేశారు. గణాంకాల పరంగా చూసినా సంజూ శాంసన్‌ను టాప్ ఆర్డర్‌లోనే ఆడించాలని ఆకాశ్ చోప్రా గుర్తు చేశారు. సంజూ శాంసన్ తన కెరీర్‌లో ఆడిన 57 టీ20 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌లలో కేవలం 10 సార్లు మాత్రమే నెంబర్ 5 లేదా అంతకంటే తక్కువ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆ మ్యాచ్‌లలో అతని యావరేజ్ కేవలం 21.13 గా మాత్రమే ఉంది. మొత్తం మీద ఆ పొజిషన్‌లో అతను చేసిన పరుగులు 169 మాత్రమే. దీనిని బట్టి చూస్తే లోయర్ మిడిల్ ఆర్డర్ అనేది సంజూ శాంసన్ శైలికి సరిపోదని, అతనికి ఓపెనింగ్‌లోనే ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని ఆకాశ్ చోప్రా డిమాండ్ చేశారు. ఇదే సమయంలో జట్టు వైస్ కెప్టెన్ తిలక్ వర్మ ఫామ్‌పై వస్తున్న విమర్శలను ఆకాశ్ చోప్రా కొట్టిపారేశారు. సంజూ శాంసన్ కోసం తిలక్ వర్మను పక్కన పెట్టాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. "తిలక్ వర్మ మన జట్టుకు వైస్ కెప్టెన్. ఈ సిరీస్‌లో అతని ప్రదర్శన అంత ఘోరంగా ఏమీ లేదు. గత నాలుగు మ్యాచ్‌లను గమనిస్తే అతనికి వచ్చిన అవకాశాలు చాలా తక్కువ. ప్రస్తుతం అతను బ్యాటింగ్ చేస్తున్న పొజిషన్ చాలా కఠినమైనది. అలాంటి స్థానంలో ప్రతి మ్యాచ్‌లోనూ స్థిరంగా రాణించడం ఎవరికైనా కష్టమే. అతని విషయంలో మేనేజ్‌మెంట్ కాస్త ఓపికగా వ్యవహరించాలి. సంజూ శాంసన్‌కు చోటు కల్పించడం కోసం తిలక్ వర్మ స్థానాన్ని మార్చాల్సిన అవసరం లేదు" అని ఆకాశ్ చోప్రా భారత జట్టుకు సలహా ఇచ్చారు.



# స్టోక్స్ రిటైర్మెంట్ వీడియోపై ఐసీసీ సీరియస్



మ్యాచ్ జరుగుతుండగా, డ్రెస్సింగ్ రూమ్‌లో రికార్డు చేసిన వీడియోను రిలీజ్ చేయడం పట్ల ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై వెంటనే వివరణ ఇవ్వాలని ఇంగ్లాండ్, వెల్స్ క్రికెట్ బోర్డును కోరింది. న్యూజిలాండ్‌తో మూడో టెస్టు జరుగుతుండగా ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఈసీబీ విడుదల చేయడంపై వివాదం చెలరేగింది. అంతర్జాతీయ క్రికెట్‌కు హఠాత్తుగా వీడ్కోలు పలికి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశాడు బెన్ స్టోక్స్ . ట్రెంట్ బ్రిడ్జ్‌లో ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మధ్య మూడో టెస్టు 4వ రోజు బెన్ స్టోక్స్ వీడ్కోలు వార్త బయటకొచ్చింది. ఆ రోజు ఆట మొదలవ్వడానికి ముందే డ్రెస్సింగ్ రూమ్‌లో స్టోక్స్ తనకు కెప్టెన్‌గా, ఆటగాడిగా ఇదే చివరి మ్యాచ్ అని సహచరులకు చెప్పాడు. అతడు తన వీడ్కోలు గురించి వెల్లడిస్తుండగా ఇంగ్లాండ్, వేల్స్ క్రికెట్ బోర్డు మీడియా బృందం ఆ దృశ్యాలను రికార్డు చేసింది. అదేరోజు టీ బ్రేక్ సమయంలో సోషల్ మీడియాలో, టీవీ ఛానెళ్లలో స్టోక్స్ రిటైర్మెంట్ వార్త వెలుగులోకి వచ్చింది. ఇక మ్యాచ్ జరుగుతుండగానే స్టోక్స్ వీడ్కోలు వీడియో బయటకు రావడంపై ఐసీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆటగాడు, మ్యాచ్ అధికారులకు సంబంధించిన (పీఎంఓఏ) నిబంధలన ప్రకారం బెన్ స్టోక్స్ ఉల్లంఘనకు పాల్పడ్డాడని, ఈసీబీ కూడా ఇందులో హద్దు మీరిందని ఐసీసీ పేర్కొంది. పీఎంఓఏ నిబంధల ప్రకారం, మ్యాచ్ సమయంలో.. డ్రెస్సింగ్ రూమ్‌లో ఇలాంటివి రికార్డు చేయకూడదు. దీన్ని అతిక్రమణగా తేల్చిన ఐసీసీ.. దీనిపై వివరణ ఇవ్వాలని ఈసీబీకి నోటీసులు పంపింది. మరోవైపు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్.. ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుకు నోటీసులు పంపడంపై బెన్ స్టోక్స్ సెటైర్ వేశాడు. దీనిపై సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. 'అతడిపై వేటు వేయండి' అని ట్వీట్ చేశాడు. ఇక ఈ వివాదంపై ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ఇప్పటివరకు స్పందించకపోవడం గమనార్హం.

# మేజర్ లీగ్ క్రికెట్ 2026 సీజన్‌లో సరికొత్త రికార్డు



మేజర్ లీగ్ క్రికెట్ 2026 సీజన్‌లో సరికొత్త రికార్డు నమోదైంది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆటగాడైన సౌతాఫ్రికా యువ సెన్సేషన్ లూవాన్-డ్రే ప్రిటోరియస్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ తరఫున బరిలోకి దిగిన ఈ 20 ఏళ్ల బ్యాటర్, ఎంఐ న్యూయార్క్‌పై విశ్వరూపం ప్రదర్శించాడు. కేవలం 52 బంతుల్లోనే 10 ఫోర్లు, 5 సిక్సర్లతో అజేయంగా 102 పరుగులు చేసి.. మేజర్ లీగ్ క్రికెట్ చరిత్రలోనే శతకం సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ 9 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఎంఐ న్యూయార్క్ భీకర బౌలింగ్ ధాటికి పరుగుల వరద పారించలేకపోయింది. నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి కేవలం 143 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం క్రీజులోకి వచ్చిన ప్రిటోరియస్ తొలి ఓవర్ నుంచే పరుగుల దాడి చేయడంతో మరో 26 బంతులు మిగిలి ఉండగానే శాన్ ఫ్రాన్సిస్కో అలవోకగా విజయం సాధించింది. భారీ హిట్టింగ్‌తో స్టేడియాన్ని హోరెత్తించిన ఈ మెరుపు ఇన్నింగ్స్ వెనుక ఓ ఇంట్రెస్టింగ్ స్టోరీ ఉంది. ప్రిటోరియస్ ఈ రికార్డు ఇన్నింగ్స్ ఆడింది తన సొంత బ్యాట్‌తో కాదు. తన ఓపెనింగ్ భాగస్వామి ఫిన్ అలెన్ బ్యాట్‌ను అడిగి మరి తీసుకున్నాడు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్న తర్వాత ప్రిటోరియస్ నవ్వుతూ.. "నేను ఫిన్ అలెన్ బ్యాట్‌తో ఆడాను. నా బ్యాట్‌తో ఆడితే బహుశా ఇన్ని భారీ సిక్సర్లు కొట్టలేకపోయేవాడిని. ఇప్పుడు ఎలాగైనా ఈ బ్యాట్‌ను నా బ్యాగ్‌లో శాశ్వతంగా పెట్టేసుకోవాలి" అని పేర్కొన్నాడు. ఈ అద్భుత విజయంతో శాన్ ఫ్రాన్సిస్కో జట్టు ప్లేఆఫ్స్ అవకాశాలను పెంచుకుంది. ప్రస్తుత టోర్నమెంట్‌లో ప్రిటోరియస్ వరుస హాఫ్ సెంచరీలతో భీభత్సం సృష్టిస్తున్నాడు. ఇప్పటివరకు 69.16 అద్భుతమైన సగటుతో, 182.01 వేగవంతమైన స్ట్రైక్ రేట్‌తో టోర్నీలోనే అత్యధికంగా 415 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. గతంలో వాషింగ్టన్ ఫ్రీడమ్ ఆటగాడు మిచేల్ ఓవెన్ నెలకొల్పిన అత్యంత పిన్న వయస్కుడి సెంచరీ రికార్డును ప్రిటోరియస్ ఈ మ్యాచ్‌తో బ్రేక్ చేశాడు. అంతకుముందు ఎంఐ న్యూయార్క్ జట్టులో ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ 35 పరుగులు చేయగా.. కెప్టెన్ నికోలస్ పూరన్ 19 పరుగులకే పరిమితమయ్యాడు. శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ తరఫున కెప్టెన్ మాథ్యూ షార్ట్ బాల్‌తో అద్భుతంగా రాణించి మూడు వికెట్లు పడగొట్టాడు. పేసర్లు హరీస్ రవూఫ్, ఆరోన్ హార్డీ చెరో రెండు వికెట్లతో ప్రత్యర్థి బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీశారు.

# రంగారెడ్డి రైజర్స్‌పై కరీంనగర్ డైమండ్స్ ఘన విజయం

టీజీ 20 లీగ్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో రంగారెడ్డి రైజర్స్‌పై కరీంనగర్ డైమండ్స్ ఘన విజయం సాధించి క్వాలిఫయర్ 2కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన మ్యాచ్‌లో రంగారెడ్డిపై కరీంనగర్ 75 పరుగుల తేడాతో నెగ్గింది. 239 పరుగుల భారీ ఛేదనలో రంగారెడ్డి జట్టు 16.3 ఓవర్లలో 163 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ తనయ్ త్యాగరాజన్ (63 పరుగులు) హాఫ్ సెంచరీ చేశాడు. చివర్లో నితిన్ సాయి యాదవ్ (50 పరుగులు) పోరాడి ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించగలిగాడు. కరీంనగర్ బౌలర్లలో ఆశిశ్ శ్రీవాత్సవ్ 5 వికెట్లతో చెలరేగగా, శుభమ్ శర్మ 2, దినేశ్, నారాయణ్ తేజ, సతీశ్ కుమార్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ ఛేదనలో రంగారెడ్డి తొలి నుంచే వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ అరోన్ జార్జ్ (12 పరుగులు), అలంక్రిత్ రాపోల్ (2), ఆదిత్య జివ్వాలి (17 పరుగులు), జ్ఞాన రెడ్డి (1), వెంకట్ కార్తిక్ (1) స్వల్ప స్కోర్లకే పెవిలియన్‌కు చేరారు. అయితే మరోవైపు, ఇంకో ఓపెనర్ తనయ్ త్యాగరాజన్ (63 పరుగులు, 33 బంతుల్లో) మెరుపులు మెరిపించడంతో రంగారెడ్డి పోటీలోనే ఉంది. 7.2 ఓవర్లకు 75-5తో పీకల్లోతు కష్టాల్లో మునిగిపోయింది. దీంతో రంగారెడ్డి ఓటమి చాలాసేపు ముందే ఖరారైంది. అయితే తనయ్, నితిన్ పోరాటంతో ఎక్కడో ఆశలు చిగురించాయి. కానీ 11.2 ఓవర్ వద్ద తనయ్‌ను శుభమ్ ఔట్ చేశారు. తనయ్, నితిన్ కాసేపు వికెట్ల పతనాన్ని ఆపారు. 24 బంతుల్లో 48 పరుగులు జోడించారు. కానీ తనయ్ ఔటైన తర్వాత రంగారెడ్డి వికెట్ల పతనం మళ్లీ షురూ అయ్యింది. ఓవైపు నితిన్ పోరాడినా అది ఓటమి అంతరాన్ని తగ్గించిందేగానీ మ్యాచ్ ఫలితంపై ప్రభావం చూపించలేదు. శ్రీవాత్సవ్ 5 వికెట్లతో సత్తా చాటాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కరీంనగర్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. తన్మయ్ అగర్వాల్ (137 పరుగులు, 61 బంతుల్లో, 11 ఫోర్లు, 10 సిక్స్‌లు) భారీ సెంచరీతో చెలరేగాడు. హెచ్ కే సింబ (50 పరుగులు, 28 బంతుల్లో) హాఫ్ సెంచరీతో రాణించాడు. దీంతో డైమండ్స్ జట్టుకు భారీ స్కోర్ దక్కింది. రంగారెడ్డి బౌలర్లలో కరియప్ప 2, అరుణ్ కుమార్, తనయ్ త్యాగరాజన్, బింద్రాక్య, నితిన్ యాదవ్ తలో 1 వికెట్ పడగొట్టారు. తాజా విజయంతో కరీంనగర్ జట్టు క్వాలిఫయర్ 2కు దూసుకెళ్లింది. ఓడిన రంగారెడ్డి రైజర్స్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక ఇవాళ హైదరాబాద్-ఖమ్మం జట్ల మధ్య జరగనున్న తొలి క్వాలిఫయర్‌లో ఓడిన జట్టుతో కరీంనగర్ పోటీ పడాల్సి ఉంటుంది. ఈ రెండో క్వాలిఫయర్ శుక్రవారం ఉప్పల్ వేదికగానే జరగనుంది.



# హాలీవుడ్ విజువల్ వండర్
## 'డ్యూన్: పార్ట్ త్రీ' ట్రైలర్ విడుదల




ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'డ్యూన్: పార్ట్ త్రీ' కి సంబంధించిన అఫీషియల్ ట్రైలర్ ఎట్టకేలకు విడుదలైంది. దర్శకుడు డెనిస్ విల్లెనూవ్ తెరకెక్కించిన ఈ విజువల్ వండర్, 'డ్యూన్ మెస్సయ్య' నవల ఆధారంగా రూపొందింది.
ఈ ట్రైలర్ చూస్తుంటే.. పార్ట్-2 ముగిసిన 20 ఏళ్ల తర్వాత జరిగే కథతో ఈ చిత్రం రాబోతోంది. చక్రవర్తి అయిన పాల్ అట్రీడీస్ (తిమోతీ చాలమే) ఎదుర్కొనే యుద్ధాలు, కుట్రలు, అలాగే పాల్-చానీ (జెండాయా) మధ్య వచ్చే విభేదాలను ట్రైలర్‌లో అద్భుతంగా చూపించారు. ఈ భాగంలో రాబర్ట్ ప్యాటిన్సన్ 'స్కైటేల్' అనే సరికొత్త విలన్ పాత్రలో నటిస్తుండగా, మరణించిన డంకన్ (జేసన్ మోమోవా) 'హైట్' అనే క్లోన్ రూపంలో రీ-ఎంట్రీ ఇవ్వడం విశేషం. హాన్స్ జిమ్మెర్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, భారీ విజువల్స్‌తో ఉన్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు వార్నర్ బ్రదర్స్ సన్నాహాలు చేస్తోంది.

# సెన్సార్ పూర్తి చేసుకున్న అఖిల్
## 'లెనిన్' రన్ టైం ఎంతంటే

అక్కినేని యంగ్ హీరో అఖిల్ నటిస్తోన్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'లెనిన్'. ఏజెంట్ వంటి డిజాస్టర్ తర్వాత దాదాపు మూడేళ్ల విరామం తీసుకుని అఖిల్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రం రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఇక ఈ సినిమా విజయంపై అటు అఖిల్, ఇటు చిత్ర యూనిట్ ఎంతో ధీమాగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ చిత్రం సెన్సార్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసుకుని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ నుండి సర్టిఫికెట్‌ను సొం తం చేసుకుంది. ఈ సినిమా మొత్తం రన్‌టైమ్ 158 నిమిషాలు (2 గంటల 38 నిమిషాలు)గా లాక్ చేశారు. అయితే, సెన్సార్ సర్టిఫికేట్ ప్రకారం.. 'లెనిన్' కేవలం ఒక సాధారణ ప్రేమకథ మాత్రమే కాదని, ఇదొక హై-




వోల్టేజ్, వయొలెంట్ యాక్షన్ డ్రామా అని స్పష్టమవుతోంది.సినిమాకు రేటింగ్ సాధించడం కోసం సెన్సార్ బోర్డ్ సూచనల మేరకు మేకర్స్ కొన్ని మార్పులు చేశారు. సినిమాలో తలలు నరకడం, విపరీతమైన రక్తపాతం వంటి సుమారు 32 సెకన్ల హింసాత్మక దృశ్యాలను కత్తిరించినట్లు తెలుస్తుంది. అలాగే మరికొన్ని యాక్షన్ సీన్స్ తీవ్రతను తగ్గించేందుకు విజువల్స్‌ను కాస్త చికటిగా చేసినట్లు తెలుస్తుంది. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా.. భాగ్యశ్రీ ప్రమోద్, శివాజీ, బ్రహ్మాజీ, సునీల్, ఈశ్వరి రావు కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి స్టార్ కంపోజర్ థమన్ సంగీతం అందించారు.

# 'వదల' ట్రైలర్‌లో సైకలాజికల్ థ్రిల్ జగపతిబాబు
## ఫ్యామిలీ లైఫ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మిస్టరీ యువతి

సీనియర్ నటుడు జగపతిబాబు ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న సైకలాజికల్ థ్రిల్లర్ 'వదల' విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం ఈ నెల 17వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుండగా, ప్రస్తుతం చిత్ర బృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. ఈ చిత్రంలో లయ కథానాయికగా నటించగా, హృతిక శ్రీనివాస్ అత్యంత కీలక పాత్రలో కనిపించనున్నారు. కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ట్రైలర్‌ను గమనిస్తే, మొదట ఒక సాధారణ కుటుంబ కథలా సినిమా ప్రారంభమవుతుంది. ఇరవై ఏళ్లుగా సంతోషకరమైన దాంపత్య జీవితాన్ని గడుపుతున్న దంపతులుగా జగపతిబాబు, లయ కనిపిస్తారు. ఒకరిపై ఒకరికి అపారమైన ప్రేమ, ఆప్యాయతతో జీవిస్తున్న వారి జీవితంలోకి అనూహ్యంగా ఓ యువతి




ప్రవేశించడం కథను పూర్తిగా మలుపు తిప్పుతుంది. పక్కింటికి వచ్చిన ఆ యువతి జగపతిబాబు పాత్రపై ప్రమాదకరమైన స్థాయిలో మోజు పెంచుకోవడం, క్రమంగా అది వ్యామోహంగా మారడం ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. అదే సమయంలో లయ పాత్రకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులు రావడం, కుటుంబంపై ముప్పు పెరగడం కథలోని సస్పెన్స్‌ను మరింత పెంచుతోంది.ఈ చిత్రంలో కుటుంబాన్ని కాపాడుకోవడానికి పోరాడే వ్యక్తిగా జగపతిబాబు కనిపిస్తున్నారు. కుటుంబ బాధ్యతలు, అనుకోని ప్రమాదం మధ్య చిక్కుకున్న వ్యక్తి పాత్రలో ఆయన నటన ట్రైలర్‌లోనే ఆకట్టుకుంటోంది.లయ కూడా సహజమైన నటనతో కుటుంబ భావోద్వేగాలను బలంగా ఆవిష్కరించినట్లు కనిపిస్తోంది. మరోవైపు హృతిక శ్రీనివాస్ పోషించిన పాత్ర ట్రైలర్‌కే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆమె హావభావాలు, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ మరోసారి థ్రిల్లర్ జానర్‌పై తన పట్టు చూపించినట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. కథలో ఎక్కడా సస్పెన్స్ తగ్గకుండా, అదే సమయంలో కుటుంబ భావోద్వేగాలను కూడా సమతుల్యంగా చూపించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది.ముఖ్యంగా ఆ యువతి అసలు ఉద్దేశం ఏమిటి ఆమె జగపతిబాబు జీవితంలోకి ఎందుకు వచ్చింది ఈ సంఘటనల వెనుక అసలు నిజం ఏమిటి అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలనే ఆసక్తిని ట్రైలర్ చివరి వరకు కొనసాగిస్తుంది. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ చోటా కె. నాయుడు అందించిన విజువల్స్ థ్రిల్లర్ మూడ్‌ను మరింత బలపరిచాయి. డార్క్ టోన్స్, విజువల్ ఫ్రేమింగ్ కథలోని ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి.

# మిస్టికల్ థ్రిల్లర్ 'అగాధ' రిలీజ్ డేట్ ఖరారు
## ఆగస్ట్ 14న థియేటర్లలోకి




టాలీవుడ్ ప్రముఖ సీనియర్ దర్శకుడు, నిర్మాత ఎం.ఎస్. రాజు సరికొత్త జోనర్‌లో తెరకెక్కిస్తున్న మిస్టికల్ థ్రిల్లర్ మూవీ 'అగాధ'. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ చిత్రం, ఎం.ఎస్. రాజు కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలుస్తోంది. ఇందులో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, జోవిక విజయ్‌కుమార్, ఉల్కా గుప్తా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి నుంచి చిత్ర బృందం 'అగాధ' విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తూ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేసింది.ఈ సినిమాను ఇండిపెండెన్స్ డే కానుకగా ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. ఎం.ఎస్. రాజు స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ ఆది వరాహ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై పాన్-ఇండియా స్థాయిలో భారీగా నిర్మిస్తున్నారు.
ప్రస్తుతానికి ఈ సినిమా కథను సస్పెన్స్‌గా ఉంచినప్పటికీ, టీజర్ ద్వారా ఒక సరి కొత్త మిస్టరీ ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఫాంటసీ అంశాలతో కూడిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, రాబోయే రోజుల్లో చిత్ర ప్రచార కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# సార్ గన్ ఎలా పట్టుకోవాలో నేర్పించండి
## పోలీస్ ఈవెంట్‌లో నవీన్ పోలిశెట్టి కామెడీ



టాలీవుడ్ యువ హీరో నవీన్ పోలిశెట్టి ఎక్కడ ఉన్నా తన హాస్యంతో అందరినీ ఆకట్టుకుంటారు. తెరపై తన అద్భుతమైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తే నవీన్, నిజ జీవితంలో కూడా అంతే సరదాగా ఉంటూ అందరినీ అలరిస్తుంటారు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన ఓ పోలీస్ కార్యక్రమంలో ఆయన చేసిన సరదా వ్యాఖ్యలు అక్కడున్న వారందరినీ నవ్వుల్లో ముంచె త్తాయి. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ప్రారం భోత్సవానికి నవీన్ పోలిశెట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం హాస్యంతో పాటు పోలీస్ శాఖపై ఉన్న గౌరవాన్ని కూడా ప్రతిబి ంబించింది.ఇటీవల మహిళల భద్రత కోసం మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి నిర్వహించిన అండర్‌కవర్ ఆపరేషన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావించిన నవీన్, ఆమె పనితీరును ప్రశంసిస్తూ సర దాగా స్పందించారు. సుమతి మేడమ్ చాలా బాగా నటించారు. నా తదుపరి సినిమాలో ఆమె తప్పకుండా నటించాలి. నేను, సుమతి మేడమ్ కలిసి 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' సీక్వెల్‌లో ఒక కేసును ఛేదించాలని కోరుకుంటున్నాను అని నవ్వుతూ చెప్పారు. ఆయన కామెంట్స్‌కి సభలో చప్పట్లు మార్మో గాయి.అలానే కార్యక్రమంలో మరో సరదా సంఘటన కూడా చోటు చేసుకుంది. అక్కడ ఉన్న పోలీస్ అధికారులను ఉద్దేశించి నవీన్, "సార్... నాకు గన్ ఎలా పట్టుకోవాలో కాస్త నేర్పించండి" అని కోరారు. దీనికి స్పంది ంచిన డీజీపీ సీవీ ఆనంద్ సరదాగా, ట్రైనింగ్ ఇస్తాం కానీ... ఒరిజినల్ బుల్లెట్లతో మాత్రం కాదు అని అనడంతో సభలో నవ్వులు పూశా యి. దానికి వెంటనే నవీన్ పోలిశెట్టి తనదైన శైలిలో,మా సినిమాల్లో అన్నీ ఫేక్ బుల్లెట్లే ఉంటాయి సార్... అయినా నాకు గన్ ఎత్త డం కూడా రాదు అని చెప్పడంతో అక్కడున్న పోలీస్ అధికారులు, అతిథులు అందరూ గట్టిగా నవ్వేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ అభిమానులకు మరో సర్‌ప్రైజ్ కూడా ఇచ్చారు. తన కెరీర్‌లో తొలిసారిగా పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. జీవితంలో ఎలాంటి కష్టం వచ్చినా ముందుగా దేవుడిని గుర్తు చేసుకుంటాం. కానీ ఆ దేవుడు రావడానికి సమయం పడితే, మనకు వెంటనే గుర్తొచ్చేది పోలీస్ శాఖ. ఆపదలో ఉన్న ప్రజలకు పోలీసులు ఎంతో ధైర్యాన్ని ఇస్తారు. అలాంటి నిస్వార్థ సేవ చేస్తున్న పోలీస్ సిబ్బందికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అని నవీన్ అన్నారు.

### 'లెనిన్', 'ధమాల్ 4' రేపు థియేటర్లలో సందడి చేయనున్న చిత్రాలు ఇవే

ఈ నెల రెండో శుక్రవారం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చిత్రాల సందడి నెలకొనబోతోంది. ఈ వారం టాలీవుడ్ నుంచి అఖిల్ అక్కినేని మోస్ట్ అవేటెడ్ యాక్షన్ డ్రామా 'లెనిన్' నేరుగా థియేటర్లలోకి వస్తుండగా, దీనికి పోటీగా భారీ సంఖ్యలో డబ్బింగ్ సినిమాలు కూడా రేసులో నిలిచాయి. ఇక వైవిధ్యమైన కథాంశాలతో, విభిన్న జోనర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన ఆ ఆసక్తికరమైన చిత్రాల పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.అఖిల్ అక్కినేని కెరీర్‌లోనే అత్యంత రగ్గడ్ లుక్‌లో కనిపించనున్న యాక్షన్ డ్రామా 'లెనిన్'. మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో రాయలసీమ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఒక అందమైన ప్రేమకథ హింసాత్మక మలుపులు తిరిగితే ఎలా ఉంటుందనే కథాంశంతో వస్తున్న ఈ సినిమాను నాగార్జున అక్కినేని, సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు.

# బాక్సాఫీస్ వసూళ్లు ఫేక్ 'క' సినిమా
## కలెక్షన్లపై నిర్మాత షాకింగ్ కామెంట్స్



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే భారీ విజయాన్ని అందుకున్న పీరియాడిక్ సస్పెన్స్ థ్రిల్లర్ 'క' బాక్సాఫీస్ వసూళ్లపై ఇప్పుడు సరికొత్త వివాదం చేలరేగింది. ఈ సినిమా సాధించినట్లు చెబు తున్న వసూళ్లు 99 శాతం అవాస్తవమంటూ సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం జరు గుతున్న తరుణంలో.. చిత్ర నిర్మాత స్వయ ంగా చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత నెయ్యి పోశాయి.ఇటీవల హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటించిన 'రావు బహదూర్' చిత్ర సక్సెస్ మీట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన 'క' చిత్ర నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డి మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే 'క' సినిమా కలెక్షన్ల ప్రస్తావన రాగా ఆయన స్పందిస్తూ.. ఈ చిత్రానికి బాక్సాఫీస్ పరంగా పెద్దగా వసూళ్లేమీ రాలేదన్నట్లుగా మాట్లాడారు. "ఆ సినిమా వల్ల చివరకు మిగిలింది ఏంటంటే.. కేవలం ఆ చిత్రంలో నటించిన ఆర్టిస్టుల భవిష్యత్తు మాత్రమే" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.నిర్మాత నోటి నుంచే ఈ మాటలు రావడంతో నెటిజన్లు సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు. 'క' సినిమాకు థియేట్రికల్‌గా అసలు లాభాలే రాలేదని, నిర్మాతలకు బాక్సాఫీస్ వద్ద రూపాయి కూడా మిగలలేదని ట్రోల్ చేస్తున్నారు. ఇప్పటివరకు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించిన వసూళ్ల పోస్టర్లు అన్నీ కేవలం ప్రమోషన్ల కోసం, హైప్ క్రియేట్ చేయడం కోసం వేసిన నంబర్లేనని నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. కిరణ్ అబ్బవరం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి చేసిన ఈ చిత్రంపై ఇలాంటి కలెక్షన్ల దుమారం రేగడం చర్చనీయాంశమైంది. మరి సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ నెగిటివ్ ప్రచా రంపై మరియు నిర్మాత వ్యాఖ్యలపై హీరో కిరణ్ అబ్బవరం కానీ, చిత్ర బృందం కానీ ఎలాంటి క్లారిటీ ఇస్తారో చూడాలి.

# మూడేళ్లుగా సినిమాలకు దూరం వైష్ణవ్ తేజ్ సైలెన్స్ వెనుక అసలు కారణం ఇదేనా



మెగా కుటుంబం నుంచి హీరోగా పరిచయమైన వైష్ణవ్ తేజ్, తొలి చిత్రం ఉప్పెనతో టాలీవుడ్‌లో సంచలన విజయాన్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. మొదటి సినిమాతోనే వంద కోట్లకు చేరువైన వసూళ్లు సాధించి, స్టార్ హీరోలకు సైతం పోటీగా నిలిచిన ఆయనకు అద్భుతమైన ఆరంభం లభించింది. అయితే ఆ తర్వాత వచ్చిన సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేక పోవడంతో ఆయన కెరీర్ కాస్త నెమ్మదించింది. ఇదిలా ఉంటే, వైష్ణవ్ తేజ్ వెండితెరకు దూరమై దాదాపు మూడేళ్లు కావడంతో అభిమానుల్లో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొత్త సినిమా ఎందుకు ప్రకటించడం లేదు ఇండస్ట్రీకి దూరంగా ఉండటానికి కారణమేంటి అనే చర్చ సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది.టసినీ వర్గాల సమాచారం ప్రకారం, వైష్ణవ్ తేజ్ ఈ విరామాన్ని ఉద్దేశపూర్వకంగానే తీసుకున్నట్లు తెలుస్తోంది. వరుసగా వచ్చిన కథలు తన ఇమేజ్‌కు, తన కెరీర్‌కు సరిపోవని భావించిన ఆయన తొందరపడి సినిమాలు చేయకూడదని నిర్ణయించుకున్నారట. ప్రస్తుతం ఆయన దృష్టి పూర్తిగా బలమైన కథలు, కంటెంట్ ఉన్న సిని మాల పైనే ఉందని సమాచారం. కేవలం కమర్షియల్ ఫార్ములాల కోసం కాకుండా, నటుడిగా తనను మరో స్థాయికి తీసుకెళ్లే కథలకే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని వైష్ణవ్ నిర్ణయించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.తాజా సమాచారం ప్రకారం, వైష్ణవ్ తేజ్ తన తదుపరి ప్రాజెక్ట్‌ను 2027లో ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని కథలు విన్న ఆయన, ఒక ప్రాజెక్ట్‌ను దాదాపు ఫైనల్ చేసే దశలో ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మెగా అభిమానులు మాత్రం వైష్ణవ్ కమ్‌బ్యాక్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూడేళ్ల గ్యాప్ తర్వాత ఆయన చేసే సినిమా కెరీర్‌కు కీలక మలుపు అవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ విరామ సమయంలో వైష్ణవ్ తేజ్ పూర్తిగా తనపై దృష్టి పెట్టినట్లు సమాచారం. నటనలో మరింత మెరుగుపడేందుకు శిక్షణ తీసుకోవడం, కొత్త బాడీ లాంగ్వేజ్‌పై పని చేయడం, పాత్రలకు తగ్గట్లుగా తనను తాను సిద్ధం చేసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.కేవలం సినిమా కోసం ఎదురుచూడకుండా, తనలోని నటుడిని మరింత మెరుగుపరుచుకునే ప్రయత్నంలో ఆయన ఈ సమయాన్ని వినియోగిస్తున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నట్లు సమాచారం. కథ ఎంపిక నుంచి దర్శకుడి ఎంపిక వరకు ప్రతి విషయంలోనూ వైష్ణవ్ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. గతంలో ఎదురైన ఫలితాల నుంచి పాఠాలు నేర్చుకుని, ఈసారి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ముందుకు సాగాలని భావిస్తున్నారట.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com